పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 106 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 18-7-2026 పేజీలు 12 వేల 5/-

# ధరణి అక్రమాలపై సమగ్ర విచారణ

## ప్రత్యేక బృందం ఏర్పాటు.. బాధ్యులు ఎంతటివారైనా కఠిన చర్యలు.. క్యాబినెట్ నిర్ణయం



**హైదరాబాద్, జూలై 17 మీడియా టుడే**
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక విచారణ బృందాన్ని (ఎస్ఈటీ) ఏర్పాటు చేయనుంది. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇక ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న దుర్భర పరిస్థితులపై కేంద్రానికి లేఖ రాసి, ఇక్కడి పరిస్థితుల అధ్యయనానికి కేంద్ర బృందాన్ని పంపాల్సిందిగా కోరాలని నిర్ణయించారు. దీంతోపాటు రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, అనుసరించాల్సిన ప్రణాళిక, ఏకీకృత టెండర్లు, పురపాలికల్లో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం, పంచాయతీల నిధులను బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకునే అవకాశం వంటి పలు ప్రధాన అంశాలపై మంత్రివర్గం చర్చించి.. నిర్ణయాలు తీసుకుంది. సమావేశం ముగిసిన అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావుతో కలిసి మీడియాకు వివరించారు. 2020 అక్టోబరు 29న ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్లు, రికార్డుల మార్పులు, వ్యవసాయ భూములు, అసైన్డ్, ప్రభుత్వ భూముల బదలాయింపులు సహా అనుమానాస్పద లావాదేవీలన్నింటినీ లోతుగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. ఇప్పటికే చేపట్టిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో 10 వేలకు పైగా అనుమానాస్పద లావాదేవీలున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. అందుకే భూముల లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ రికార్డులు, లాగిన్ వివరాలు, రికార్డుల్లో చేసిన మార్పులు, అధికారుల అనుమతులు, భూముల వర్గీకరణ మార్పులు, లబ్ధిదారుల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించిందని పేర్కొన్నారు. ధరణి నుంచి ప్రస్తుత భూభారతి వరకు ఈ సమగ్ర విచారణ జరుగుతుందని అన్నారు. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్(ఐఎల్ అండ్ ఎఫ్ఎస్)' పాత్రతో పాటు పోర్టల్ నిర్వహణ సంస్థ ఎంపిక, టెండర్ ప్రక్రియ, వెండర్‌కు కాంట్రాక్టు కేటాయింపు, పోర్టల్ రూపకల్పన, సిస్టమ్ ఆర్కిటెక్చర్, డేటా భద్రతలో ఉన్న లోపాలపై విచారణ జరపాలని క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. ధరణిలో పోర్టల్ తర్వాత కొన్ని మాడ్యూల్స్‌ను మార్చి రైతులకు ఉపయోగంగా ఉండేలా తమ ప్రభుత్వం భూభారతిని అమల్లోకి తెచ్చిందన్నారు. అయితే ఆనాటి సాఫ్ట్‌వేర్ రూపకల్పన చేసిన పోర్టల్‌లోని లోపాలతో ఇప్పటికీ అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. అందుకే ధరణి వ్యవహారంలో బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు.

### సమయమిచ్చినా మీనాక్షి నటరాజన్

# సద్వినియోగం చేసుకోలేదు



**ఢిల్లీ, జులై 17: మీడియా టుడే**
తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ ఉదంతం జాతీయ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న వేళ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (జజుజ) జ్ఞానేష్ కుమార్ ఈ వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల నిబంధనల అమలు, అఫిడవిట్ల దాఖలు విషయంలో కమిషన్ ఎంత కఠినంగా ఉంటుందో ఆయన స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులతో జరిగిన ఒక ప్రత్యేక చిట్-చాట్‌లో ఆయన ఈ వ్యవహారంపై తెరవెనుక ఉన్న అసలు వాస్తవాలను వెల్లడించారు. నామినేషన్ పత్రాలను నింపే విషయంలో అభ్యర్థులు కచ్చితంగా పూర్తి నిబంధనలు పాటించాల్సిందేనని సీఈసీ తేల్చి చెప్పారు. 'నామినేషన్ ఫామ్‌లో అడిగిన ప్రతీ ఒక్క కాలమ్‌ను (జశీశ్రీబఎఅ) అభ్యర్థులు తప్పనిసరిగా భర్తీ చేయాలి. చట్టసభలకు పోటీ చేసేటప్పుడు ఏ చిన్న సమాచారాన్ని దాచినా అది నామినేషన్ చెల్లుబాటునే ప్రమాదంలో పడేస్తుంది' అని జ్ఞానేష్ కుమార్ చెప్పారు. కొన్ని సందర్భాల్లో ఎన్నికల అధికారులు మానవీయ కోణంలోనో లేదా పొరపాటునో చూసీచూడనట్లు వదిలేసినా... రాజకీయ ప్రత్యర్థులు మాత్రం దాన్ని అస్సలు వదిలిపెట్టరని ఆయన గుర్తుచేశారు. ఈ కేసులో కూడా రాజకీయ ప్రత్యర్థులు సదరు తప్పును పట్టుకుని, అధికారికంగా ఫిర్యాదు చేయడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, ఒకవేళ ప్రత్యర్థులు ఫిర్యాదు చేయకపోతే ఈ నామినేషన్ స్క్రూటినీ ప్రక్రియ మరోలా ఉండేదేమోనని ఆయన అభిప్రాయపడ్డారు.

**సమయమిచ్చినా సద్వినియోగం చేసుకోలేదు!**
మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు ప్రధాన కారణమైన 'తెలంగాణ కోర్టు కేసు వివరాల' సమర్పణపై సీఈసీ స్పష్టత ఇచ్చారు. అఫిడవిట్‌లో ఆ కోర్టు కేసు వివరాలను భర్తీ చేయడానికి రిటర్నింగ్ అధికారి ఆమెకు తగిన సమయం ఇచ్చారని, అయితే ఆ అవకాశాన్ని ఆమె సద్వినియోగం చేసుకోలేకపోయారని తెలిపారు. ఒకసారి అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత రిటర్నింగ్ అధికారి స్వతంత్రంగా ఒక నిర్ణయం తీసుకుంటారని, ఆ నిర్ణయం తీసుకున్న తర్వాత అది కేంద్ర ఎన్నికల కమిషనర్ పరిధిలోకి కూడా రాదని, తాము అందులో జోక్యం చేసుకోలేమని సీఈసీ కి ఉన్న చట్టబద్ధమైన పరిమితులను ఆయన వివరించారు. ఎన్నికల కమిషన్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ.. న్యాయ స్థానం సైతం రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయాన్ని, అందులోని న్యాయబద్ధతను సమర్థించిందని సీఈసీ గుర్తుచేశారు.

# మరోసారి మహిళా బిల్లు!

**వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం కసరత్తు**

**నియోజకవర్గాల పునర్విభజన బిల్లు కూడా..**


**రాజ్‌నాథ్‌సింగ్ నివాసంలో కీలక మంత్రుల భేటీ**

**న్యూఢిల్లీ, జూలై 17 మీడియా టుడే**
పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్‌కు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. కాగా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రు ల మీద నేరారోపణలపై చర్యలకు సంబం?ధించి 130వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రస్తుత సమావేశాల్లో ప్రవేశపెట్టకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు, వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఆలపించటాన్ని తప్పనిసరి చేసే బిల్లును తొలుత రాజ్యసభలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోవాలని కేంద్రం భావిస్తోంది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నివాసంలో శుక్రవారం ఎన్డీఏ కీలక మంత్రుల సమావేశం జరిగింది. దీంట్లో కేంద్రమంత్రులు అమిత్‌షా, అన్నపూర్ణాదేవి, రామ్మోహన్ నాయుడు, లల్లన్‌సింగ్, జయంత్ చౌదరి పాల్గొన్నారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం గురించి ఈ భేటీలో చర్చించారు.

# పరుగులు తీసింది హైడ్రోజన్ రైలు!

- పట్టాలపై దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి హైడ్రోజన్ రైలు - జెండా ఊపి ప్రారంభించిన మోదీ
- హరియాణాలోని జింద్-సోనీపత్ మధ్య తిరగనున్న రైలు - 10 కోచ్‌లు.. పొడవైన రైలు మనదే
- రైలు అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన హైదరాబాద్ సంస్థ

**జింద్, జూలై 17: మీడియా టుడే**
దేశ రైల్వే చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తొలి హైడ్రోజన్ రైలును.. శుక్రవారం ఇక్కడ హరియాణాలోని జింద్ రైల్వేస్టేషన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. గడిచిన పన్నెండేళ్లలో భారతీయరైల్వే గణనీయంగా అభివృద్ధి చెందిందని ఈ రైలును ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. తాము చేపట్టిన 'భారత్‌లోనే తయారీ (మేకిన్ ఇండియా)' కార్యక్రమం విజయవంతమైందనడానికి ఈ రైలే ఒక నిదర్శనం అని.. ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన హైడ్రోజన్ ట్రైన్ అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పశ్చిమాసియాలో నెలకొన్న అస్థిర పరిస్థితులు, యుద్ధం గురించి కూడా ప్రస్తావించారు. హోర్ముజ్ జలసంధి గుండా భారత్‌కు పెద్ద ఎత్తున ముడిచమురు, గ్యాస్, ఎరువులు సరఫరా అవుతాయని.. కానీ 3-4 నెలలుగా ఆ మార్గం యుద్ధక్షేత్రంగా మారిందని.. దానివల్ల చమురు సంక్షోభం ఏర్పడినప్పటికీ భారత రైల్వేగానీ, దేశ అభివృద్ధి వాహనంగానీ ఆగలేదని వ్యాఖ్యానించారు. "2014కు ముందు ఇవే పరిస్థితులు ఏర్పడి ఉంటే భారతీయ రైల్వే కార్యకలాపాలు పూర్తిగా స్తంభించి పోయేవి. ఎందుకంటే అప్పట్లో దేశంలోని రైళ్లలో అత్యధికం



డీజిల్‌తోనే నడిచేవి. అలాంటి డీజి ల్ సరఫరా నిలిచిపోతే.. ఆ రైళ్లు ఎలా నడుస్తాయి? దీనివల్ల దేశం చాలా పెద్ద సంక్షోభంలో చిక్కుకునేది. కానీ.. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. ఇక్కడున్నది మోదీ. చాలా ముందుగానే ఆలోచించి సమస్యలకు పరిష్కారమార్గాలను ముందే గుర్తిస్తాడు" అన్నారు. హైడ్రోజన్ రైలును ప్రారంభించిన అనంతరం ఆయన రూ.14,700 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఇక.. దేశీయంగానే ఈ రైలును అభివృద్ధి చేయాలని దేశ నాయకత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయం కారణంగానే ఇంతటి భారీ సాంకేతిక మైలురాయిని అందుకోవడం సాధ్యమైందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.

# వలస డ్రైవర్లను మాజీ సైనికులతో భర్తీ చేస్తాం

**వాషింగ్టన్, జులై 17 మీడియా టుడే**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. దేశంలోకి అక్రమంగా వలస వచ్చి ట్రక్ డ్రైవర్లుగా మారిన వారిని తప్పించి ఆ బాధ్యతలను మాజీ సైనికులకు అప్పగించే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. దేశంలోకి వలస వచ్చిన అనేక మంది డ్రైవర్లు మద్యం, డ్రగ్స్ మత్తులో తూగుతూ అనేక మంది మరణాలకు కారణమవుతున్నారని ఆరోపించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే అమెరికాలోని వేల మంది వలసదార్లు చిక్కుల్లో పడే ప్రమాదం ఉందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. 'త్వరలో మా ప్రభుత్వం ఓ చరిత్రాత్మక నిర్ణయం తీసుకోబోతోంది. దేశంలో అక్రమంగా ఉంటూ అనేక మంది ట్రక్ డ్రైవర్లపై చర్యలు తీసుకోబోతున్నాం. వీళ్లల్లో చాలా మంది మద్యం, డ్రగ్స్ మత్తులో తూగుతుంటారు. రోడ్డుపై ఉన్న ట్రాఫిక్ బోర్డులను కూడా వీరు చదవలేరు. వీళ్లు మనకు అవసరం లేదన్నారు.

### వాంగ్‌చుక్ ఆరోగ్యంపై

# ఆందోళన..

**ప్రభుత్వాలకు హైకోర్టు ఆదేశాలు**

**ప్రతి ప్రాణం విలువైందే**



**న్యూఢిల్లీ, జూలై 17 మీడియా టుడే**
పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష 19వ రోజుకు చేరిన నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాంగ్‌చుక్ ఆరోగ్యాన్ని ప్రతిరోజూ ప్రభుత్వ వైద్యులు పర్యవేక్షించాలని, అవసరమైతే వెంటనే వైద్య చికిత్స అందించాలని కేంద్ర, ఢిల్లీ ప్రభుత్వాలను ఆదేశించింది. "ప్రతి పౌరుడి ప్రాణం విలువైనదే" అని న్యాయస్థానం స్పష్టం చేసింది. జూన్ 28 నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. నీట్ పరీక్షలో జరిగినట్లు ఆరోపణలు వచ్చిన అక్రమాలపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ దీక్షకు పలువురు విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రముఖులు మద్దతు ప్రకటించారు. దీర్ఘకాలంగా ఆహారం తీసుకోక పోవడంతో వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఇప్పటికే ఆయన బరువు గణనీయంగా తగ్గిందని, శరీర అవయవాల పనితీరుపై ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పరిస్థితి మరింత విషమించకుండా వెంటనే వైద్య పర్యవేక్షణ అవసరమని నిపుణులు అభిప్రాయపడుతు న్నారు. వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని విచారించిన ఢిల్లీ హైకోర్టు, కేంద్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ నుంచి వివరాలు తెలుసుకుంది. రోజువారీగా ప్రభుత్వ వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అవసరమైన వైద్య జోక్యం కూడా చేపడతామని ప్రభుత్వం కోర్టుకు హామీ ఇచ్చింది. వాంగ్‌చుక్ దీక్షను విరమించాలని పలువురు ప్రతిపక్ష నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ, ఆయన తన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. విద్యార్థుల ప్రయోజనాల కోసం, పరీక్షల పారదర్శకత కోసం పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఒకవైపు న్యాయస్థానం ప్రభుత్వాలను అప్రమత్తం చేస్తుండగా, మరోవైపు ఆయన చేపట్టిన నిరాహార దీక్షపై రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. ఆరోగ్య రక్షణతో పాటు సమస్య పరిష్కారానికి చర్చల ద్వారా మార్గం కనుగొనాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### దేవాదాయ శాఖలో

# చారిత్రక నియామకాలు

**రవీంద్రభారతిలో నియామక పత్రాల పంపిణీ**

**191 మందికి ఉద్యోగాల కల్పన**

**మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఉత్తర్వులు**



**హైదరాబాద్, జూలై 17 మీడియా టుడే**
తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో తొలిసారిగా భారీ స్థాయిలో 191 మంది మతపరమైన ఉద్యోగులకు నియామక ఉత్తర్వులను రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. పురోహితులు, పరిచారకులు, వేదపండితులు, వాహన పూజ పురోహితులు, సహాయ వంట సిబ్బంది, డోలు, సన్నాయి, మృదంగం, శృతి, తాళం తదితర విభాగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రత్యేక తెలంగాణ చరిత్రలో దేవాదాయ శాఖలో ఇంత పెద్దఎత్తున మతపరమైన ఉద్యోగాల భర్తీ జరగడం ఇదే తొలిసారని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దేవాలయ సేవను కేవలం ఉద్యోగంగా కాకుండా భగవంతుని సేవ చేసే పవిత్ర బాధ్యతగా భావించాలని నూతన ఉద్యోగులకు సూచించారు. భక్తసేవే భగవత్సేవ అనే భావనతో ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేసి భక్తులకు మరింత నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాయిద్య కళాకారులు, వంట సిబ్బంది సేవలే దేవాలయాల ఆధ్యాత్మిక వైభవానికి మూలస్తంభాలని ఆమె పేర్కొన్నారు. దేవాదాయ శాఖను బలోపేతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిం చిందని మంత్రి తెలిపారు. ఖాళీగా ఉన్న మతపరమైన పోస్టులను భర్తీ చేయడం వల్ల నిత్యకైంకర్యాలు, వేదపా రాయణాలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక సందర్భాల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాలు నిర్వహించేలా త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని, అలాగే పనితీరు ఆధారంగా దేవాలయాల అన్ని విభాగాల ఉద్యోగులకు అవార్డులు కూడా ప్రదానం చేస్తామని ప్రకటించారు. దేవాదాయ శాఖ అధికారుల సమిష్టి కృషి ఫలితంగానే ఈ నియామకాలు సాధ్యమయ్యాయని మంత్రి కొనియాడారు. నిరంతరం దేవుని సేవలో ఉండే అర్చకులు, ఇతర ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ నిధి ట్రస్ట్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గ్రేడ్-1, గ్రేడ్-2 కార్యనిర్వాహక అధికారుల పదోన్నతులు పూర్తిచేశామని, త్వరలో గ్రేడ్-3 కార్యనిర్వాహక అధికారుల పదోన్నతులు కూడా చేపడతామని వెల్లడించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో వరుణయాగాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధి, ధార్మిక సంప్రదాయాల పరిరక్షణ, భక్తులకు మెరుగైన సేవలందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, శాఖ సంచాలకుడు హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, దేవాలయ పరిపాలన సంస్థ సంచాలకుడు విజయ రాఘవాచార్యులు, ఇతర ఉన్నతాధికారులు, దేవాదాయ ఉద్యోగులు పాల్గొన్నారు. నియామక పత్రాలు అందుకున్న పలువురు అభ్యర్థులు ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత దేవాలయ సేవ చేసే అవకాశం దక్కిందంటూ భావోద్వేగానికి గురయ్యారు.

# నాదర్ గుల్- బడంగ్ పేట రోడ్డు బాగుచేయండి

**ప్రమాదాలతో యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు - KLRÅ£" వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నేతలు**



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 17 న్యూస్,**

నాదర్ గుల్, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో అనేక ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్ కాలేజీలు, టాటా కంపెనీలు ఉండటంతో నిత్యం నాదర్ గుల్ -- బడంగ్ పేట ప్రధాన రహదారి రద్దీగా మారింది. కొద్ది నెలలుగా రోడ్డును సగం సగం వేసి వదిలేయటంతో వాహన ప్రమాదాలు పెరిగి యువకులు ప్రాణాలు కోల్పోవటం... యాక్సిడెంట్స్ అవుతున్నాయని నాదర్ గుల్ కాంగ్రెస్ నేతలు వాపోతున్నారు. ఈ విషయంపై తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వీలైనంత త్వరగా రోడ్డు బాగుచేయాలని కోరారు.వెంటనే స్పందించిన ఖూ=... జోనల్ కమిషనర్ సహా సంబంధిత అధికారులతో మాట్లాడారు. విద్యుత్ స్తంభాలను తొలగించిన వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులను మొదలు పెడతామని తెలిపారు.నిత్యం రద్దీగా మారిన ఆదిభట్ల- నాదర్ గుల్ -- బడంగ్ పేట రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టేందుకు కావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు చెప్పారు.అధికారులు సమన్వయంతో కలిసి పని చేసి త్వరగా రోడ్డు విస్తరణ పూర్తి చేయాలని ఖూ= కోరారు.ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట డివిజన్ నాయకులు సహా స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీరాములు అందెల

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 17 న్యూస్,**

ఆటో భరత్ కు మద్దతుగా పోస్టర్లను విడుదల చేసిన శ్రీరాములు అందెల ఇటీవల వనపర్తి జిల్లాకు చెందిన చంచరి భరత్ కుమార్ ఆటో డ్రైవర్ గా తన జీవనాన్ని కొనసాగిస్తూ తన ఆటో వెనక మతం మారడం అనేది తండ్రిని మార్చుకోవడంతో సమానం....ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరు హిందువులే అని రాయగ ఆ యొక్క ఆటోను అత్తాపూర్ లో అన్యమతస్తుడు అడ్డుకొని పరుష పదజాలంతో దూషించి ఆటో భరత్ పై దాడి చేసిన నేపథ్యంలో ఈరోజు ఆటో భరత్ కు మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు గారు మహేశ్వరం నియోజకవర్గ కాషాయ శ్రేణులతో కలిసి చార్మినార్ లోని శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆటో భరత్ రాసిన వ్యాఖ్యలతో కూడిన వాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హిందువులపై మరియు ఆలయాలపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. హిందూ సమాజం తమ మత విశ్వాసాలను వ్యక్తీకరించే హక్కును కాపాడాలని, ఆటో భరత్‌పై జరిగిన దాడి ఘటనపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ సమాజానికి సంబంధించిన ప్రతి అంశంలో బీజేపీ అండగా ఉంటుందని, భావ ప్రకటన స్వేచ్ఛను ప్రతి ఒక్కరికీ సమానంగా పరిరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన




కార్యదర్శి దేవేందర్ రెడ్డి గారు, చాంద్రాయణగుట్ట కంటెస్టెడ్ ఎమ్మెల్యే మహేందర్, బిజెపి రాష్ట్ర నాయకులు, రంగారెడ్డి, భాగ్యనగర్, గోల్కొండ జిల్లాల బిజెపి నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా మోర్చా నాయకురాలు, మరియు బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్స్ కాలనీలోని సమస్యలు తీరుస్తాం : KLR

**నాగారం భూ సమస్యలపై అధికారులతో చర్చ - సమస్యలు లేని నియోజకవర్గంగా మహేశ్వరం**

**సీసీ రోడ్లు వేయించాలని అల్మాస్ గూడ, మీర్ పేట నాయకుల వినతి**



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 17 న్యూస్,**

+ఎవీజలో విలీనమైన శివారు మున్సిపాలిటీల్లోని కాలనీలు, పల్లెల సమస్యలను తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కార్యాలయంలో ఖూ=తో డాక్టర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి సురేష్ రెడ్డి భేటీ అయ్యారు. సరూర్ నగర్, డాక్టర్ కాలనీ డివిజన్లలో డ్రైనేజీ, సీసీ కెమెరాలు, తాగునీటి సమస్యలు, రోడ్ల మరమ్మత్తులు చేయించాలని కోరారు. భగత్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ సహా పలువురు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చేలా చూడాలని కిచ్చెన్నగారికి విజ్ఞప్తి చేశారు.మీర్ పేట, జిల్లెలగూడ, ప్రశాంతిహిల్స్ కాలనీల్లో సీసీ రోడ్లు లేక కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామిడి గోపాల్ రెడ్డి... ఖూ= దృష్టికి తెచ్చారు.అల్మాస్ గూడ కాలనీల్లో నెలకొన్న సమస్యలపై పలు కాలనీ అధ్యక్షులు, కమిటీ సభ్యులతో కలిసి హస్తం పార్టీ నేత నవారు మల్లారెడ్డి... కిచ్చెన్నగారిని కలిసి వినతి పత్రాలు అందజేశారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్నా... కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలను గత పాలకులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న కాలనీల్లోని సమస్యలు తీర్చేందుకు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటించాలని లక్ష్మారెడ్డి కోరారు. ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి సమస్యలు లేని కాలనీలుగా తీర్చేందుకు కృషి చేస్తానని ఖూ= హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువు లక్ష్యాలకు అనుగుణంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి ' రమేష్ రెడ్డి జూలై 17**

వచ్చే ఏడాది జూలై నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో తరగతులు ప్రారంభించే లక్ష్యంతో పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించి, వివిధ భవనాల నిర్మాణ పురోగతి, మౌలిక వసతుల ఏర్పాటుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జూలై నాటికి విద్యా బోధన ప్రారంభమయ్యేలా అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. ఇందుకోసం పనుల వారీగా వర్క్ షెడ్యూల్ సిద్ధం చేసి సమర్పించాలని, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం పరిశీలన వనపర్తి నియోజకవర్గం లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు విషయమై పెద్దమందడి మండలం వెల్టూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అక్కడ తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో టిపిఎస్ ఏర్పాటుకు కావాల్సిన వ్యయం అంచనాలపై వెరిఫై చేశారు. ఎస్టిమేషన్ వివరాలను సమగ్రంగా రూపొందించి తనకు సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న స్థానికులు పాఠశాలకు సంబంధించిన స్థలం మొత్తాన్ని సర్వే చేసి హద్దులు గుర్తించి ఆ తర్వాతే నిర్మాణ పనులు



ప్రారంభించాలని కలెక్టర్ కు విన్నవించారు. హద్దులు గుర్తించి పాఠశాలను స్థలం వృధా కాకుండా నిర్మిస్తే విద్యార్థులు ఆడుకోవడానికి ఇతర కార్యక్రమాలకు పెద్ద మైదానం ఉపయోగపడుతుందని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. జడ్పీ సీఈఓ యాదయ్య, ఈ డబ్ల్యు ఐ డి సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# లోతుకుంట గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి



**మీడియా టుడే వలిగొండ జూలై : 17**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జి. జలంధర్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి కార్యక్రమాల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించిన ఎంపీడీఓ, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా, మురుగు నీరు నిల్వ ఉండకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, పాత టైర్లు, ఖాళీ కొబ్బరి చిప్పలు, తెరిచి ఉన్న ప్లాస్టిక్ డ్రమ్‌లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, దోమల నివారణ చర్యల్లో భాగస్వాములు కావాలని, వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఎంపీడీఓ పరిశీలించారు. లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి నిర్మాణ పనుల స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకునేలా వేగవంతంగా పనులు కొనసాగించాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించిన సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండు రాములు, గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, ఆశా వర్కర్స్, ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువ సంగ్రామా సధస్సుకు యువత మేలుకో... చలో సరూర్‌నగర్!

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 17 న్యూస్**



తెలంగాణ భవిష్యత్తును నిర్మించే శక్తి యువతదిఆ శక్తిని ఏకం చేసి ప్రజా సమస్యలపై గళమెత్తే సమయం ఆసన్నమైంది. యువత హక్కుల కోసం.. ఉద్యోగాల కోసం... తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ కోసంబీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేద్దాం. తేదీ: 18 జూలై 2026, శనివారం సమయం: ఉదయం 9:00 గంటలకు వేదిక: సరూర్‌నగర్, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి పిలుపుతో, మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారి నాయకత్వంలో, మహేశ్వరం నియోజకవర్గం నుండి యువత భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి. "యువత అడుగు వేస్తే... తెలంగాణ భవిష్యత్తు ముందుకు సాగుతుంది!" సిల్వేరి సాంబశివబీఆర్ఎస్ నాయకుడుబాలాపూర్ 62వ డివిజన్

# శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో టెండర్ ఖరారు

**మీడియా టుడే వలిగొండ జూలై : 17**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానశీ గుట్టపైన 2026 -27 సంవత్సరమునకు గాను (1 సంవత్సర కాలమునకు) వివిధ టెండర్స్ నిర్వహించగా పూలు, పూల దండలు అమ్ముకొను టెండర్స్ రూపాయలు 4,46,009 /- నాయిని దయాకర్ రెడ్డి (గత సంవత్సరం 3,51,688/- ) వాహన పూజా సామాగ్రి అమ్ముకోను హక్కు, వాహనముల టోల్ గేట్ (మేకలబండ వద్ద) వసూలు చేసుకొను హక్కు, కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కు వాయిదా వేయడమైనదని కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలియచేశారు. సహాయ కమీషనర్, దేవాదాయ శాఖ, నల్లగొండ గారిచే డిప్యూట్ చేయబడిన నరేందర్ రెడ్డి కార్యనిర్వహణాధికారి, లింగ బసవేశ్వర స్వామి దేవాలయం పడమటి సోమారం పర్యవేక్షణలో నిర్వహించడమైనది. ఇట్టి టెండర్స్ లో గ్రామపెద్దలు, టెండర్ దారులు పాల్గొన్నారు. వాయిదా వేయబడిన టెండర్స్ నిర్వహణ వివరములను త్వరలో తెలియజేయబడును.

# బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి : ఏశాల అశోక్**



మీడియా టుడే వలిగొండ జూలై : 17 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి సమావేశం చొప్పరి వెంకటేశం అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్ మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర ఉన్నందున వారు దీనిపై తక్షణమే చొరవ చూపి నిధులు విడుదల చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనగణలో భాగంగా కులగనన కూడా చేయాలని డిమాండ్ చేశారు. దీనితో భారతదేశవ్యాప్తంగా ఏ కులం వారు ఎంత జనాభా ఉన్నారో తెలుస్తుందని జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించి బీసీలను అభివృద్ధి పరచడం లో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. మేమెంతో మాకంత వాటా కావాలని ఆయన సమావేశంలో అన్నారు. సమావేశం అనంతరం కన్వినింగ్ కమిటీని ఎన్నిక చేసినారు. కన్వీనర్ గా ఓర్సు స్వామి, కో కన్వీనర్లుగా చొప్పరి వెంకటేశం, భీమ గాని శ్రీను తదితరులను ఎన్నిక చేయడం జరిగినది. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కన్నబోయిన రాములు, మచ్చ లక్ష్మీనారాయణ, బొడిగె సుదర్శన్, కొయ్యగుర రాంమల్లు , కన్నెబోయిన పృథ్వీ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ తప్పనిసరి

**- గడువులోగా పూర్తి చేయాలని ఉప్పల్ సహాయ సరఫరా అధికారి సంధ్య సూచన**

**- ఆలస్యమైతే సభ్యుల పేర్లు రేషన్ కార్డుల నుంచి తొలగించే అవకాశం**

**- మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలు వెంటనే సవరించుకోవాలి**



**ఉప్పల్, జూలై 17 (మీడియా టుడే ప్రతినిధి):** పౌర సరఫరాల శాఖ ఉప్పల్ సర్కిల్ పరిధిలోని అన్ని రేషన్ కార్డుదారులు తమ కుటుంబ సభ్యుల ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఉప్పల్ సహాయ సరఫరా అధికారి సంధ్య సూచించారు. ఇందుకోసం కుటుంబ సభ్యులందరూ ఆధార్‌తో తమ సమీపంలోని చౌక ధరల దుకాణానికి వెళ్లి బయోమెట్రిక్ ధృవీకరణ పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేయని సభ్యుల పేర్లు రేషన్ కార్డుల నుంచి తొలగించే అవకాశం ఉన్నందున ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని కోరారు.

**మార్పులు, సవరణలు తప్పనిసరి**

ఈ సందర్భంగా సహాయ సరఫరా అధికారి సంధ్య మాట్లాడుతూ, రేషన్ కార్డుల్లో మరణించిన వ్యక్తుల పేర్లు కొనసాగుతున్నట్లయితే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి వాటిని తొలగించుకోవాలని సూచించారు. అలాగే ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లి అక్కడే నివసిస్తున్న లేదా రేషన్ కార్డులో ఉండకూడని సభ్యుల పేర్లను కూడా నిబంధనల ప్రకారం తొలగించుకోవాలని తెలిపారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవడం వల్ల అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వ రేషన్‌తో పాటు ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందుతాయని పేర్కొన్నారు.

**ప్రజలు సహకరించాలి**

ఉప్పల్ సర్కిల్ పరిధిలో వంద శాతం ఈ-కేవైసీ పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. రేషన్ కార్డుదారులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సమీపంలోని చౌక ధరల దుకాణం లేదా పౌర సరఫరాల శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించి తమ రేషన్ కార్డు వివరాలను సకాలంలో నవీకరించుకోవాలని సహాయ సరఫరా అధికారి సంధ్య విజ్ఞప్తి చేశారు.

## గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన జడ్పీ సీఈఓ శిరీష

కోదాడ, జూలై 17 (మీడియా టుడే)–:



కోదాడ మండల పరిధిలో ద్వారకుంట గ్రామపంచాయతీలో జడ్పీ సీఈవో శిరీష గ్రామ పంచాయతీ రికార్డులను శుక్రవారం పరిశీలించినారు. గ్రామపంచాయతీ అభివృద్ధిప్రణాళిక కు సంబంధించిన వివిధ శాఖల వివరాలను అడిగి తెలుసుకున్నారు మరియు ఎస్ఐఆర్ పై బి.ఎల్.ఓ లను ఆన్లైన్ వివరాలను సరైన వివరాలతో చేయగలరని సూచించారు.మరియు గ్రామపంచాయతీ నర్సరీ పరిశీలించి వన మహోత్సవంలో ప్లాంటేషన్, చెరువు గట్టుపై చెట్లను నాటాలని చెప్పినారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో.ఇస్సాకు హుస్సేన్,గ్రామ సర్పంచ్ పాలకి సురేష్, ఎం.పి.ఓ రాంబాబు, ఏ.పీ.వో టానియ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు బి .ఎల్. వో లు కృష్ణవేణి ,అరుణ, ఆదిలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, సైదులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## వేగవంతంగా ఫోర్‌లైన్ రోడ్డు

**నిర్మాణ పనులు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 17 :



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఫోర్‌లైన్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి, చిగురుమామిడి మండల కేంద్రం, ముల్కనూరు గ్రామాల్లో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఫోర్‌లైన్ రహదారికి సంబంధించిన భూసర్వే, అలైన్‌మెంట్ పనులను పరిశీలించారు. ఫేజ్–1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్కడైనా నివాస గృహాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందా, ప్రత్యామ్నాయంగా బైపాస్ మార్గాల ఏర్పాటు సాధ్యమా అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే గ్రామసభలు నిర్వహించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి, అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని, భూసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రజల ఇళ్లకు, జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల, తిమ్మాపూర్, చిగురుమామిడి తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, ఆర్ అండ్ బి డీఈ కిరణ్, ఏఈ సురేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

**టీవల వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.**

**లింగాచారి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు**

. వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి
ి రమేష్ రెడ్డి జూలై 17



ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, నూతన బాధ్యతలలో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలీసు,శాఖ ఎక్సైజ్ శాఖల మధ్య సమన్వయం ప్రజా ప్రయోజనాల సాధనలో కీలకమని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం తయారీ మరియు రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడంలో రెండు శాఖలు సమిష్టిగా పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు.ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతలను కాపాడటం ప్రతి ప్రభుత్వ శాఖ యొక్క ఉమ్మడి బాధ్యతని పోలీసు, ఎక్సైజ్ శాఖలు పరస్పర సహకారంతో పనిచేస్తూ అక్రమ మద్యం, మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉండాలని ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందిస్తూ సురక్షిత సమాజ నిర్మాణానికి కలిసి కృషి చేయాలని ఎస్పీ సూచించారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ (స్థానిక సంస్థలు) సంబంధిత అధికారులను ఆదేశించారు**

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి
ి రమేష్ రెడ్డి జూలై 17

శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కమలనగర్ 2వ వార్డును అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సందర్శించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. డ్రై డే కార్యక్రమం అమలు తీరును సమీక్షించి, వర్షాకాలంలో పరిశుభ్రత పాటించడం, దోమల నివారణ చర్యలను మరింత సమర్థవం తంగా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బ్లీచింగ్ నిర్వహణ, వీధి దీపాల పనితీరు, వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గోపాల్ పేటలో డ్రై డే కార్యక్రమం తనిఖీ గోపాల్‌పేట్ గ్రామ పంచాయతీని సందర్శించిన అదనపు కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. గ్రామంలో అమలవుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు, పారిశుద్ధ్య చర్యలు, దోమల నివారణ కార్యక్రమాలను పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల్లో అవగాహన పెంచే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## SVS హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**వైద్యసేవలను పరిశీలించిన :**

**- మాజీ జెడ్పిటిసి సభ్యురాలు పద్మ వేంకటేశ్వర రెడ్డి**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( జూలై 17)

ధరూర్ మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలో ఎస్వీఎస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేశారు..గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుత వాతావరణ మార్పుల్లో భాగంగా అనారోగ్యానికి గురవుతున్న కారణంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు..ఉచిత వైద్య సేవలను ధరూర్ మండలం మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మ వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు..అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అనారోగ్యాల పై అవగాహన కల్పించే విధంగా ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు..ఏదైనా అనారోగ్యంతో బాధపడుతున్న అనారోగ్యం సంబంధించినటువంటి అనుమానాలు ఏర్పడినప్పుడు వైద్యుల యొక్క సలహాలు సూచనలు తీసుకొని ఆస్పత్రిలో వైద్య సేవలు స్వీకరించాలని గ్రామస్తులకు మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేష్ రెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### పిడుగుపాటు ఘటనల్లో మృతి చెందిన 8 కుటుంబాలకు

# రూ.6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా సాయం విడుదల



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు ( జూలై 17)

జోగులాంబ గద్వాల జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లో రూ. 6 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పిడుగుపాటు ఘటనల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని సంబంధిత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఈనెల 13వ తేదీన ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టమ్ ద్వారా వారి ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, బాధితులకు తక్షణ ఆర్థిక ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిబంధనల మేరకు ఎక్స్‌గ్రేషియా సాయాన్ని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మల్దకల్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన బి. నవీన్ కుమార్, రాజోలి మండలం రాజోలి గ్రామానికి చెందిన కుర్వ వెంకటేష్, మల్దకల్ మండలం పవనపల్లి (హెచ్), పాల్వాయికి చెందిన కె. రాఘవేంద్ర, గద్వాల మండలం బాస్లచెరువు గ్రామానికి చెందిన గొల్ల శశిధర్, అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామానికి చెందిన వేముల రాజు, ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామానికి చెందిన పెద్ద నర్సింహులు, మల్దకల్ మండలానికి చెందిన కుమారి వడ్డె ఆదిలక్ష్మి, గద్వాల మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన బి. రాజుకు రూ.6.00 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల మేరకు సత్వర ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ తెలియజేశారు

# విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలి

**-ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య**

**-ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు**



మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై17

విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సుకి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ఏజిపి సుక్క శ్రావణ్ లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు తప్పని సరిగా విద్యాహక్కు చట్టం, బాల కార్మిక చట్టాలు, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, మన చుట్టుపక్కల మన దృష్టికి వచ్చే బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాలు, తదితర విషయాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఎవరు కూడా చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దని సూచించారు. ప్రతి పాఠశాలలో చట్టాలకి సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని అందులో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. విద్యార్థులకి ఎలాంటి అసౌకర్యాలు, సమస్యలు వచ్చిన స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని, మండల న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గానీ తీసుకువచ్చి పరిష్కారం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేందర్ రెడ్డి, లీగల్ సర్వీసెస్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, అధ్యాపకులు శేషా చారి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎండి జరీనా, ఎన్ విజయ, కె.శ్రీలక్ష్మి, బి నాగమణి, ఎండి అజీజ్, ఎండి.రహిమున్నీసా, ఓఎస్ లు ఆర్ రవి, చక్రపాణి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేద్దాం

**చలో సరూర్ నగర్ నిరుద్యోగ సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించిన**

**బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు ( జూలై 17)

హైదరాబాద్ లో శనివారం 18/07/2026 నాడు సరూర్‌నగర్ వేదికగా జరిగే యువ సంగ్రమ సదస్సు పోస్టర్ ను జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిరుద్యోగులతో కలిసి బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య ఆవిష్కరించారు.యువతకు ఆశలు చూపిన కాంగ్రెస్... నేడు ఆ హామీల అమలుపై ఎందుకు మౌనం? ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ యువతకు సమాధానం చెప్పాలి..! అని నిలదీద్దాం జిల్లా నుంచి పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ. 2023 మే 8న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో "యూత్ డిక్లరేషన్" పేరుతో నిర్వహించిన సభలో శ్రీమతి ప్రియాంక గాంధీ తెలంగాణ యువతకు పలు కీలక హామీలు ఇచ్చారు.ఆ సభలో ప్రకటించిన ముఖ్య హామీలు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ. ఉద్యోగం వచ్చే వరకు అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు ?4,000 నిరుద్యోగ భృతి హామీ ప్రతి జిల్లాలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు. ఉన్నత విద్య కోసం వడ్డీ లేని విద్యా రుణాలు.ఉన్నత విద్య అభ్యసిస్తున్న యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేస్తామని హామీ.ఈ హామీల ఎక్కడ అమలయ్యాయి..? తెలంగాణ యువత ఇదే ప్రశ్నిస్తోందనారు సరూర్‌నగర్ వేదికగా యువతకు ఆకాశాన్నంటే హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు అదే యువతకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తోంది? తెలంగాణ యువతను ఆశలతో నింపి, నేడు వారి ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఉండటం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనం అని బీఆర్ఎస్ భావిస్తోంది.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రభుత్వ బాధ్యత. తెలంగాణ యువత ఆశలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఎక్కడ ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. ఇచ్చిన హామీల అమలు స్థితిపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు జూలై 18న, భారత రాష్ట్ర సమితి



కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ కే.టి. రామారావు (కేటీఆర్) ఆధ్వర్యంలో, సరూర్‌నగర్ స్టేడియంలో యువత తరఫున ప్రశ్నించే సభ నిర్వహించ బడుతోందనారుయూత్ డిక్లరేషన్ పేరుతో ప్రకటించిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గొంతును వినిపించాలనీ కోరారు ఈ కార్యక్రమం లో నిరుద్యోగులు స్వామి, అభిషేక్,మహేష్,మాధవ్, నరసింహ,సునీల్,యువరాజు, కృష్ణ మహిళా నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తలమడుగు మండలంలో రూ. 50 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ

**మాజీ ఎంపీతో కలిసి శంకుస్థాపన చేసిన ఏఎంసీ చైర్మన్ బోరాంచు శ్రీకాంత్ రెడ్డి**



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 17

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని పలు ఆదివాసీ గిరిజన గ్రామాల్లో మాజీ ఎంపీ సోయం బాపూరావు మంజూరు చేయించిన రూ. 50 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమిపూజ నిర్వావహించారు . ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయం బాపూరావుతో కలిసి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు గోక గణేష్ రెడ్డి, బొల్లారం బాబన్న భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నిధులతో మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా కొత్త నందిగామకు రూ. 10 లక్షలు, చిన్న మందగూడకు రూ. 10 లక్షలు, ఝరి షేక్ గూడకు రూ. 10 లక్షలు వెచ్చించనున్నారు. అలాగే పూన గూడలో రూ. 5 లక్షలు, కోసాయిలో రూ. 5 లక్షలు, రత్నపూర్ లో రూ. 5 లక్షల నిధులతో చేపట్టే పనులను చేపట్టనున్నారు. ఇదిలా ఉంటె తలమడుగు మండలం టేకుగూడ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతనంగా నిర్మించి ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల ను ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కళ్యాణం రాజేశ్వర్, రాము, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కె. ప్రతాప్, ఇ. ప్రకాష్ రావు, మాజీ ఎంపీటీసీలు పి. మాధవ్, వెంకన్న యాదవ్, సర్పంచులు పెందురు హనుమంతు, సంజీవ్, వినాయక్, నాయకులు ఎల్. ప్రవీణ్ రెడ్డి, జి. సాంబశివ్, పల్లి విట్టల్, నరసయ్య, సల్ల దేవన్న, జ్ఞానేశ్వర్, దేవరావు పటేల్, మాజీ సర్పంచ్ రఘు మోహన్ రెడ్డి, రాజు, మాణిక్, ఎస్. కె అలీమ్ తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులకు ఫీజురియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**-బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్**



మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 17:

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి సమావేశం చొప్పరి వెంకటేశం అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్ మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు ఫీజురియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర ఉన్నందున వారు దీనిపై తక్షణమే చొరవ చూపి నిధులు విడుదల చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం జనగణలో భాగంగా కులగనన కూడా చేయాలని డిమాండ్ చేశారు. దీనితో భారతదేశవ్యాప్తంగా ఏ కులం వారు ఎంత జనాభా ఉన్నారో తెలుస్తుందని జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించి బీసీలను అభివృద్ధి పరచడం లో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.మేమెంతో మాకంత వాటా కావాలని ఆయన సమావేశంలో అన్నారు. సమావేశం అనంతరం కన్వినింగ్ కమిటీని ఎన్నిక చేసినారు,కన్వీనర్ గా ఓర్సు స్వామి,కో కన్వీనర్లుగా చొప్పరి వెంకటేశం,భీమ గాని శ్రీను తదితరులను ఎన్నిక చేయడం జరిగినది.ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కన్నబోయిన రాములు, మచ్చ లక్ష్మీనారాయణ, బొడిగె సుదర్శన్, కొయ్యగుర రాంమల్లు,కన్నెబోయిన పృథ్వి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే మందమర్రి బస్టాండ్. ఒక్క బస్సు రాదు

**మార్కెట్ ఆర్టీసీ బస్టాండుకు అన్ని ఆర్టీసీ బస్సులు రావాలి**

**టీన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు వాజిద్**




**మందమర్రి, జులై 17,(మీడియా టుడే ).** పేరుకే మందమర్రి ఆర్టీసీ ప్రాంగణం. కేవలం గోదావరిఖని బెల్లంపల్లికి వెళ్లే బస్సులు తప్ప వేరే బస్సులు మార్కెట్ కు రావు. ఉచిత ప్రయాణం తో సమయానికి రావలసిన బస్సులు కూడా రావడం లేదు అని పెద్దపల్లి పార్లమెంట్ టి ఎన్ ఎస్ ఎస్ అధ్యక్షుడు ఎండి వాజీద్ అన్నారు.అతను మాట్లాడుతూ మందమరి ప్రాంతం నుండి విద్యార్థులు దూర ప్రాంతానికి వెళ్లాల్సిన సకాలంలో బస్సులు రాక పోవడం వలన మందమరి హైవే పాత బస్టాండ్ చౌరస్తా దగ్గరికి విద్యార్థులు కాలినడకతో వెళ్లి అక్కడి నుండి బస్సు ఎక్కి కళాశాలలకు వెళ్లాలంటే సమయం చాలా ఆలస్యం అవుతున్నది. కావున విద్యార్థుల కోసమైనా మందమరిలో ఉన్న బస్టాండ్ కు ప్రతి ఒక్క ఆర్టీసీ బస్సు రావాలని టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. మందమర్రి పట్టణ నడిబొడ్డునున్న ఉన్న ఆర్టీసీ బస్టాండ్ కు బస్సులు ఎందుకు రావటం లేదని విద్యార్థులు, ప్రయాణికులు వాపోతున్నారువిద్యార్థులు సమయానికి కళాశాలలకు వెళ్లాలంటే ఇబ్బంది అవుతుందని విద్యార్థులు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ మందమరి లోని బస్టాండ్ కు ప్రతి ఒక్క బస్సు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా విద్యార్థులు స్కూళ్లు, కళాశాలలకు వెళ్లే సమయంలో ప్రతి ఒక్క బస్సు రావాలి లేకపోతే మంచిర్యాల డిపో ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇస్తాం.. ఇటు బెల్లంపల్లి నుండి వచ్చే బస్సు బస్టాండ్ లోపటికి వచ్చి విద్యార్థులను ఎక్కించుకొని వెళ్లాలి, అటు మంచిర్యాల నుండి వచ్చే మొత్తం బస్సులు మందమర్రి బస్టాండ్ లోపలికి వచ్చి వెళ్ళాలి . కానీ ఇక్కడ అది జరగడం లేదు.అది జరగకపోవడం వలన విద్యార్థులు సకాలంలో కళాశాలలకుపాఠశాలకు చేరుకోలేకపోతున్నారు,మరి బస్టాండ్ ఎందుకు కట్టినట్టు? మందమర్రి బస్టాండ్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచి, మందమరి ఆర్టీసీ ప్రాంగణానికి ప్రతి ఒక్క బస్సు రావాలి అని టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో రెమ్మ సతీష్ , శివ,నారి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నీళ్లివ్వడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

**- పంటల వేసుకునేందుకు సాగునీరు నీ వెంటనే విడుదల చేయాలి**

**- ర్యాలంపాడు,గుడ్డెందొడ్డి, రిజర్వాయర్ల కాలువలను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 17)** కాలువలో చెట్లు ను తొలగించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని బాసు హనుమంతు నాయుడు అన్నారు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం గుడ్డెందొడ్డి,ర్యాలంపాడు రిజర్వాయర్ ల కింద ఉన్న కాలువలను పార్టీ నాయకులు,రైతులతో కలిసి బాసు హనుమంతు నాయుడు పరిశీలించారు.. అనంతరం, గుడ్డెందొడ్డి,ర్యాలంపాడు రిజర్వాయర్ ని సందర్శించి, ప్రస్తుతం రిజర్వాయర్లో నీటి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. జూరాల రైట్ మెయిన్ కెనాల్ ను సందర్శించిన ఆయన పూర్తిగా డ్యామేజ్ ఆయనది, దానిని తొందరలో మరమ్మత్తులు చేయాలని సూచించారు.మహిళ కూలీలను కలిసినా బాసు హనుమంతు నాయుడు,మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే రావాలని వారు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గుడ్డెందొడ్డి రిజర్వాయర్లో 1 టీఎంసీ సామర్థ్యం నీళ్లు ఉన్న, రైతులు పంట పొలాల వేసుకునేందుకు కాలువలకు నీళ్లు ఇవ్వలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ధ్వజమెత్తారు.కనీసం కాలువల్లో చెట్లను(జమ్ము) ను తొలగించలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వము ఉన్నాదని ఆరోపించారు.నీళ్లు ఇవ్వాలని అడిగితే కేటీఆర్, హరీష్ రావులను కోసి రక్తం పంటలకు చల్లితే పండుతాయని ముఖ్య మంత్రి అనడం ఎంతవరకు సముచితమని ప్రశ్నించారు...?ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు రైతులను ,ప్రజాస్వామ్యాన్ని అవనమా నించేలా ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు రెండు పంటలకు సాగునీటిని అందించిన ఘనత కెసిఆర్ గారిదే అని అన్నారు. 24 గంటల విద్యుత్,పెట్టుబడి సాయం, రైతుబీమా వంటి పథకాలు ఎన్నో అందించారని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క స్కీం కూడా అమలు చేయలేదని విమర్శించారు..పంటలు వేసుకు నేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఎప్పటికప్పుడు నీళ్లిచ్చి,పంటలను కాపాడామని గుర్తు చేశారు. వెంటనే అధికారులు స్పందించి రైతులకు పంటలు వేసుకునేందుకు కాల్వలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, అల్లాపాడు ప్రతాప్, శ్రీనివాస్ గౌడ్,సీ.కే. రంగన్న, చిన్నపాడు ఆంజనేయులు, ధర్మ రావు, బీచుపల్లి, లాలప్ప,మంత్ర నాయక్, మోనేష్ మారోజు,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,కావాలి గోపి, గోవిందు,రాము,రజిని బాబు, నరసింహులు, సుభాష్ రంగారెడ్డి, వెంకటేష్, రమేష్, మాలిక్, ప్రవీణ్, కృష్ణ, మోహన్, భీమేష్, ఆంజనేయులు, నాగేష్, ఈరన్న ,తిమ్మప్ప,రాముడు, మల్లికార్జున్, మహేందర్, నరేష్, హరికృష్ణ, వీరేష్, జయన్న, వెంకటప్ప, శివ,నాగరాజు,కళ్యాణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 17)** జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సదస్సు నిర్వహించరూ ఈ సందర్భంగా ౹ణుఖ రాష్ట్ర నాయకులు మారుతి, జిల్లా అధ్యక్షుడు హరీష్ లు మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే పలు కళాశాలలు సొంత భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నందున రాష్ట్రవ్యాప్తంగా నూతన కళాశాల భవనాలను మంజూరు చేసి మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు విద్యార్థుల ఉన్నత విద్యకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యా రంగ అభివృద్ధి కోసం రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారువిద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ౹ణుఖ నాయకులు హెచ్చరించారు. అనంతరం మల్లకల్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ౹ణుఖ మండల అధ్యక్షులు ప్రభువరుణ్, కార్యదర్శి రాజ్ కుమార్ , పృధ్వి, హర్ష, వివేక్, చంటి, ఆకాష్ , తదితరులు పాల్గొన్నారు

# చిన్నమారూర్ లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్‌లో కాపర్ వైర్ చోరీ

**ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: బీఆర్ఎస్ నేతలు- దొంగలను వెంటనే అరెస్ట్ చేసి ట్రాన్స్ఫార్మర్ను పునరుద్ధరించాలి**

**లేకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరిక**





**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 17** చిన్నంబావి మండల కేంద్రంలో పెద్దమారూర్ గ్రామ సమీపంలో ఉన్న చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్‌కు చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైర్లు చోరీ కావడం పట్ల బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సూచనల మేరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు గజ్జె ఈదన్న మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.7 కోట్ల వ్యయంతో ఆధునిక మోటార్లు ఏర్పాటు చేసి, ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్ధరించామని తెలిపారు. ఈ పథకం ద్వారా దాదాపు 6 వేల ఎకరాలకు సాగునీరు అందించి రైతులకు అండగా నిలిచామని పేర్కొన్నారు. ప్రస్తుతం అదే లిఫ్ట్ వరుస దొంగతనాలకు గురవుతుండటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రైతులకు సాగునీటి సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.మాజీ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో పాత మోటార్ల స్థానంలో అత్యాధునిక మోటార్లు ఏర్పాటు చేశామని, స్క్రాప్ విక్రయాల ద్వారా వచ్చిన నిధులతో సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి ఉంటే ఈ ఘటన జరిగేది కాదన్నారు. వర్షాకాలం ప్రారంభమైనా లిఫ్ట్ భద్రతపై అధికారులు దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు. వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా సిబ్బందిని నియమించాలని కోరారు.మాజీ జెడ్పీటీసీ వెంకటరమణ మాట్లాడుతూ, గతంలో కూడా దొంగతనాలు జరగడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం వాటి నిర్వహణలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. కృష్ణానదిలో నీరు వచ్చినా రైతులకు అందించాల్సిన లిఫ్ట్ నిర్వీర్యమైతే వేలాది ఎకరాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మాట్లాడుతూ, రైతులు ఇప్పటికే వర్షాభావంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో లిఫ్ట్ ట్రాన్స్ఫారం కాపర్ వైర్ దొంగిలించడం దురదృష్టకరమన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే మరమ్మతు చేయడం లేదా కొత్తది ఏర్పాటు చేసి సాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వడ్డేమాన్ రామకృష్ణ మాట్లాడుతూ, మంత్రి సొంత మండలంలోనే వరుస దొంగతనాలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. గతంలో కోల్డ్ స్టోరేజ్‌లో వడ్ల చోరీ కేసు ఇప్పటికీ కొలిక్కి రాకపోవడాన్ని ప్రస్తావిస్తూ, ఈ ఘటనపై సీబీసీఐడీతో విచారణ జరిపించి అసలు నిందితులను గుర్తించాలని డిమాండ్ చేశారు.కొప్పునూరు. దేగ శేఖర్ మాట్లాడుతూ, చిన్నమారూర్ లిఫ్ట్ ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఈ దొంగతనం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మంత్రి సొంత మండలంలోనే ఇలాంటి ఘటనలు జరుగుతుండటం విచారకరమని వ్యాఖ్యానించారు.లిఫ్ట్‌ను వెంటనే పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రభుత్వం విఫలమైతే మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట లో పదివేల మంది మహిళకు ఉచితంగా కుట్టు శిక్షణ

**టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్** సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో మదర్ ఇండియా సేవా సంస్థ ఆధ్వర్యంలో 150 మంది మహిళలకు కుట్టు శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా వారికి సర్టిఫికెట్ల కోసం తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తన సొంత ఖర్చులతో 90,000/- చెక్కును మదర్ ఇండియా నిర్వాహకులు బొజ్జ సంధ్యారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి నివాసం జరిగిన కార్యక్రమంలో 108 మంది మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి స్ప్రెడ్ ఇండియా ద్వారా సూర్యాపేట నియోజకవర్గం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సూర్యాపేట నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో వాటర్ ప్లాంట్ ల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు, టాయిలెట్స్ నిర్మాణం, బెంచీలు కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ ల నిర్మాణం కోసం తమవంతు సహాయం చేస్తున్నామని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటీ లోని వార్డులలో కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి పదివేల మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణను అందించి, స్వయం ఉపాదిని అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్, నామ అరుణ, బైరబోయిన శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, పాలగాని కృష్ణ, కోడి శిరీష, బాలెంల సర్పంచ్ మమత నగేష్ కాంగ్రెస్ నాయకులు వల్దాసు దేవేందర్, ధర్మా నాయక్, తండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# డెంగీ, మలేరియాపై అప్రమత్తత

**వట్టిపల్లిలో డ్రై డే కార్యక్రమం**



**జగదేవ్‌పూర్, జూలై 17,(మీడియా టుడే):** జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల ద్వారా వ్యాపించే డెంగీ, చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులను నివారించడమే లక్ష్యంగా గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టి, ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీవో ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పూల కుండీలు, కూలర్లు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉంటే వెంటనే తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతల విద్యాధర్, పంచాయతీ కార్యదర్శి శైలేష్, ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులను అడ్డుకున్న సండ్రోనిపల్లి గ్రామస్తులు

**మాకు న్యాయం జరిగిన తర్వాతనే సింగరేణి అధికారులు భూములలో పనులు మొదలుపెట్టాలి.**



**మందమర్రి, జులై 17,మీడియా టుడే.** మందమర్రి మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామ సమీపంలో సింగరేణి సంస్థ కేకే -6 భూగర్భ గని కోసం 2018 సంవత్సరంలో భూ నిర్వాసితుల నుండి భూసేకరణ చేసింది. అప్పుడు సింగరేణి అధికారులు ఇక్కడ కేకే -6 భూగర్భ గని మొదలు పెడతామని, ఎవరైతే భూములు కోల్పోయారో వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి మా దగ్గర నుండి భూములు సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకుందామని సండ్రోన్ పల్లి గ్రామస్తులు అన్నారు. 8 ఏళ్ల తర్వాత ఇప్పుడు వచ్చి మాకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సింగరేణి అధికారులు భూములను చదును చేస్తుంటే మేము అడ్డుకున్నామని తెలిపారు. మాకు న్యాయం జరిగే వరకు సింగరేణి అధికారులను ఇక్కడ ఎలాంటి పనులను చెయ్యనీయబోమని కరాకండిగా తెలిపారు. దాంతో సింగరేణి అధికారులు అక్కడ నుండి వెళ్లిపోయారు. గ్రామస్తులు, భూములు కోల్పోయిన వారు సింగరేణి అధికారులను అడ్డుకున్న వారిలో ఉన్నారు .

# పూడూరు మండలానికి మరో విద్యా గర్వకారణం

**టీజీ-సెట్ సర్టిఫికెట్ అందుకున్న మహమ్మద్ షకీల్**



**వికారాబాద్ మీడియా టుడే జూలై 17:-** వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని కంకల్ గ్రామానికి చెందిన మహమ్మద్ షకీల్ టీజీ-సెట్ (TG-SET) సర్టిఫికెట్‌ను సభ్య కార్యదర్శి (వీవఎఎవతీ ావఎతీఘ్మతీఎ) చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన విజయానికి సహకరించిన గురువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.నా ప్రతి అడుగులో నన్ను ప్రోత్సహించి, నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. మీ సహకారం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగాను. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు ఇదే ప్రేరణగా నిలుస్తుంది అని మహమ్మద్ షకీల్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన సన్నిహిత మిత్రుడు, సీనియర్ జర్నలిస్ట్ ఉప్పరి చంద్రశేఖర్ మహమ్మద్ షకీల్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఈ విజయం ఆయన కృషి, పట్టుదల, అంకితభావానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకుని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.మహమ్మద్ షకీల్ ఈ ఘనత సాధించడం పూడూరు మండలానికే గర్వకారణమని స్థానికులు పేర్కొంటూ, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సర్ కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించాలి

**డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి**




**నడిగూడెం, జూలై 17(మీడియా టుడే)** కేంద్ర ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ఓటర్ సవరణ ప్రక్రియ సర్ కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలని నడిగూడెం మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి కోరారు.శుక్రవారం నడిగూడెం మండలంలోని నడిగూడెం, రామాపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని తహసిల్దార్ మంగతో కలసి పరిశీలించారు. నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నందు నిర్వహిస్తున్న ఓటర్ సవరణ సర్ కార్యక్రమంను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఓటర్ సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని,ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా సర్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని అధికారులకు, బిఎల్ఓ లకు సూచించారు. సర్ కార్యక్రమంలో ఎదురవుతున్న సమస్యలను బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు.ఓటర్ సవరణ నమోదు కార్యక్రమంలో ఏమైనా టెక్నికల్ ఇష్యూస్ ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్నా శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, బి ఎల్ వోలు కోటయ్య, కవిత,సవిత, రెవిన్యూ సిబ్బంది సుఖేష్,జి పి సిబ్బంది వంశీ,ఓటర్లు పాల్గొన్నారు

## కేస్లాపూర్ నాగోబా ఆరాధ్య దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర

# ఎస్టీ, ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ప్రత్యేక పూజలు



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 17**

ఆదిలాలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలోని గిరిజనుల ఆరాధ్య దైవం నాగోబా అలయన్ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నాగోబా దేవుని ఆశీస్సులు వారికి అందించారు. ఈ సందర్భంగా మెశ్రం వంశీయులతో ఆత్మీయంగా సమావేశమైన కమిషన్ చైర్మన్ నాగోబా దేవాలయ చరిత్ర, మెశ్రం వంశీయుల సంప్రదాయాలు, నాగోబా జాతర విశిష్టత, గిరిజనుల ఆచార వ్యవహారాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. మెశ్రం పెద్దలు నాగోబా దేవత ఆవిర్భావం, జాతర నిర్వహణ విధానం, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలు, గిరిజనుల సామాజిక, సాంస్కృతిక జీవన విధానంపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, నాగోబా దేవాలయం తెలంగాణ గిరిజనుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందన్నారు. నాగోబా జాతర దేశవ్యాప్తంగా గిరిజన సంస్కృతికి ప్రతిబింబమని, గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే గొప్ప వారసత్వమని పేర్కొన్నారు. గిరిజన సమాజం తమ మూలాలను, సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గిరిజనుల సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలు భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని, నాగోబా ఆలయం ఆధ్యాత్మిక కేంద్రాలు గిరిజనుల ఐక్యతకు, సంస్కృతి పరిరక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని తెలిపారు. గిరిజనుల ఆధ్యాత్మిక విశ్వాసాలను, వారి సాంస్కృతిక వారసత్వాన్ని ప్రభుత్వం పరిరక్షించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అనంతరం కమిషన్ సభ్యులు ఆలయ పరిసరాలను పరిశీలించి, దేవాలయ విశిష్టత, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. నాగోబా దేవాలయం, జాతర నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై స్థానిక పెద్దలతో అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్టీ, ఎస్సీ కమిషన్ సభ్యులు, మెశ్రం వంశీయుల పెద్దలు, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్-రిజిస్టర్ కార్యాలయాల మల్టీస్టారర్ సంబంధాలు

**ట్వంటీ- ట్వంటీ మ్యాచ్ కన్నా వేగంగా ప్రక్రియ పూర్తి - ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్ల కేటాయింపు**

**ట్వంటీ- ట్వంటీ మ్యాచ్ మ్యాచ్ కన్నా వేగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ**

**భూమాఫియాతో అసలైన యజమానులకు ఇబ్బంది - ఎన్నిసార్లు విమర్శలు వచ్చినా తీరుమారని కార్యాలయాలు**

**జగిత్యాల మీడియా టుడే- జూలై 17**

జగిత్యాల పట్టణంలో మున్సిపల్ మరియు రిజిస్టర్ కార్యాలయాల మధ్య మల్టీస్టారర్ సంబంధాలు కొనసాగుతున్నాయని చెప్పవచ్చు.. ఎంత చిన్న బడ్జెట్ నుండి అయినా ఎంత పెద్ద బడ్జెట్ వరకైనా వీరి మధ్య అవినాభావ సంబంధం కొనసాగుతుంది..వివరాల్లోకి వెళితే గత కొన్ని సంవత్సరాలుగా జగిత్యాల మున్సిపల్ కార్యాలయ అధికారులు ఖాళీ స్థలాలకు వి ఎల్ టి నెంబర్ కేటాయించడం దాన్ని ఆధారంగా చేసుకుని ఎలాంటి డాక్యుమెంట్లు పరిశీలించకుండానే సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు రిజిస్ట్రేషన్ చేయడం, వెనువెంటనే మ్యూటేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావడం 20- 20 క్రికెట్ మ్యాచ్ తరహాలో చాలా వేగవంతంగా ఈ ప్రక్రియ కేవలం రెండు మూడు రోజుల వ్యవధిలోనే పూర్తవుతుంది. ఇంత తొందరగా ఎందుకు పూర్తవుతుందో ఆ సంబంధిత రెండు కార్యాలయాల అధికారులకే తెలియాలి, క్షేత్రస్థాయిలో విచారణ చేయకుండా వీఎల్ టి నెంబర్లు ఎలా కేటాయిస్తున్నారు మున్సిపల్ అధికారులకు తెలియాలి సరైన ధ్రువపత్రాలను పరిశీలించకుండా కేవలం డాక్యుమెంట్ రైటర్లు అందజేసిన పత్రాలను ఆధారంగా చేసుకొని ఎలా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరంగా చేస్తున్నారో రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారులకే తెలియాలి.. వీరు చేసే వేగవంతమైన ఈ ప్రక్రియ వలన కష్టపడి స్థలాలను కొనుక్కున్నవారు మరియు పూర్వీకుల నుండి వంశపార్యంపర్యంగా స్థలాలను సంక్రమించిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.. భూమాఫియా వీరిని శాసిస్తుంది అనుకోవచ్చా..? పట్టణంలోని భూమాఫియా దాహానికి ఇప్పటికే ఒక రిపోర్టర్ తో సహా ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కొన్ని స్థలాలు కోర్టు పరిధిలోకి వెళ్లి కేసుల పరిష్కారం కోసం నిజమైన యజమాన్యులు కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ తప్పు లేకుండానే తాము నష్టపోతున్నామని వాపోతున్నారు.. భూములు ఆక్రమించిన వారికి పోయేది ఏముంటుంది.."అయితే స్థలం వస్తుంది.. పోతే ఖర్చులు పోతాయి.."నష్టం వస్తే వేలలో ---కలిసి వస్తే లక్షల విలువ చేసే స్థలాలు.".. నష్టపోయేది మాత్రం సామాన్యులు.. ఇది అధికారుల నిర్లక్ష్యమా..? లేక మామూళ్ల మత్తులో అమాయకులకు జరుగుతున్న అన్యాయమా అని పట్టణ ప్రజలు అవేదన చెందుతున్నారు.ఇప్పటికే మున్సిపల్ కార్యాలయం పై విజిలెన్స్ మరియు ఏసీబీ అధికారులు దాడులు చేసిన సందర్భాలు జగిత్యాల జిల్లా వాసుల మదిలో మెదులుతూనే ఉన్నాయి..ఇక రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంత ముందస్తుగా వేసుకున్న ఒక పద్ధతి అయిన ప్రణాళిక ప్రకారం జరుగుతుంది..మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చిన వి ఎల్ టి నెంబర్ ఆధారంగా చేసుకుని రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారు.. మరి రిజిస్ట్రేషన్ చేస్తున్న సందర్భంలో సంబంధిత నెంబర్ యొక్క ఆధారిత ధ్రువపత్రాలను పరిశీలిస్తారా..? అంటే అదీ లేదు ఒకవేళ లింక్ డాక్యుమెంట్లను పరిశీలించినట్లయితే ఇలా వి ఎల్ టి ల ద్వారా ఎలా రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి..? సామాన్యులు ఎందుకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు..





ఇప్పటికే చాలామంది వి ఎల్ టి నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరగడం వలన అసలైన యజమాన్యులు అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారు తీవ్ర మానసిక క్షోభ ను అనుభవిస్తున్నారు. ఇది ఏంటని మున్సిపల్ కార్యాలయంలో ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు.. స్థలం ఒక ప్రాంతంలో ఉంటే వి ఎల్ టి లో పేర్కొన్న చిరునామా ఇంకో ప్రాంతంలో ఉంటుంది..ఇలాంటి వాటిని ఆధారంగా చేసుకుని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు రిజిస్ట్రేషన్లు చేస్తూ ఉంటారు..అందువల్ల అమాయకులు ఇబ్బందులను ఎదుర్కొంటారు..కావునఇకనైనా మున్సిపల్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తమ ఉన్నది ప్రజాసేవ కోసమని ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని భావిస్తే బాగుంటుందని జగిత్యాల పట్టణ ప్రజలు కోరుతున్నారు..

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మందమర్రి, జులై 17,(మీడియా టుడే ).**

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి, మందమర్రి మున్సిపాలిటీలోని 19వ వార్డులో మండల తహసిల్దార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 3వ వరకు పొడిగించిందని, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఇంటర్మీడియట్ కు ఆధునికరించడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బండారి అనూష సతీష్ ఆధ్వర్యంలో డ్రై డే--ఫ్రైడే



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 17**

అదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు మహాలక్ష్మివాడలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బండారి అనూష సతీష్ ఆధ్వర్యంలో డ్రై డే--ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, హెల్త్ వర్కర్లు, పీహెచ్‌సీ వైద్యులు, ఆశా వర్కర్లు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా కాలనీలో దోమల నివారణ మందు పిచికారీ చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.అనంతరం కాలనీలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ఇంట్లోని చెత్తను తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లో వేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనానికే అందించాలని, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, ప్రతిరోజూ పాఠశాలకు హాజరై మంచి హాజరు శాతం నమోదు చేసుకోవాలని ప్రోత్సహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజు సందర్భంగా ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించాలని, ఈ సందేశాన్ని తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, సంబంధిత వార్డు కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు, వైద్యులు, హెల్త్ వర్కర్లు, ఆశా వర్కర్లు, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


## వర్షాలు కురవాలని గోదావరి గంగాజలాలతో గ్రామ దేవతలకు జలాభిషేకం



**భైంసా జూలై 17: మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని దేగాం గ్రామ ప్రజలు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం గోదావరి నది నుండి పవిత్ర గంగాజలాన్ని తీసుకువచ్చి గ్రామ దేవతలకు ప్రత్యేక జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థనలు చేశారు. మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి. ఉప సర్పంచ్ బలేకర్ శివాజీ మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని, గ్రామంలో పంటలు సమృద్ధిగా పండాలని సంకల్పంతో గోదావరి గంగాజలాన్ని తీసుకువచ్చి గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, యువతతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికార పరిధి దాటి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలపై కఠిన చర్యలు తీసుకోవాలి





**వికారాబాద్ మీడియా టుడే జూలై 17:-**

వికారాబాద్ జిల్లాలో కొంతమంది ఆర్ఎంపీ వైద్యులు తమ అధికార పరిధిని దాటి చికిత్సలు అందిస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. సాధారణ వ్యాధులకు కూడా అవసరం లేకుండా ఇంజెక్షన్లు, ఐవీ సెలైన్‌లు వేయడం, బలమైన యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ వినియోగించడం, గర్భిణీలు, చిన్నారులు మరియు తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న రోగులకు స్వయంగా చికిత్స చేయడం వంటి చర్యలు ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ తాము అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేయగలమని ప్రచారం చేయడం, అవసరమైన సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులు లేదా అర్హత కలిగిన ఎంబీబీఎస్ వైద్యుల వద్దకు రోగులను పంపకుండా ఆలస్యం చేయడం వల్ల రోగుల ఆరోగ్యం మరింత విషమించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) జిల్లాలోని ఆర్ఎంపీ క్లినిక్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమతులకు విరుద్ధంగా వైద్యం చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రజలు అర్హత కలిగిన వైద్యుల వద్దనే చికిత్స పొందేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి.**

**మందమరి మున్సిపల్ కమిషనర్ - టీ.రాజ లింగు.**





**మందమర్రి, జులై 17,మీడియాటుడే.**

మందమర్రి మునిసిపాలిటీ పరిధిలోని 300 చదరపు గజాలు (లేదా అంతకంటే ఎక్కువ) స్థల విస్తీర్ణం కలిగిన గృహ యజమానులు మరియు వాణిజ్య సముదాయాల యజమానులకు తెలియజేయునది ఏమనగా,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "జల్ సంచయ్ -- జల్ భాగీధారి (జఘ్ఎష్ట్ర ష్ట్రవ ఝఅఅ)" కార్యక్రమంలో భాగంగా, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకొని భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించుటకు ప్రతి అర్హత గల భవన ఆవరణలో వర్షపు నీటి సంరక్షణ ఇంకుడు గుంతలు (ఝఅఅ ఔష్వతీ ఝతీజవర్‌అఅస్త్రూఖం) తప్పనిసరిగా నిర్మించవలసి ఉన్నది.అందువల్ల, 300 చదరపు గజాలు లేదా అంతకంటే ఎక్కువ స్థల విస్తీర్ణం కలిగిన గృహాలు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు, సంస్థల యజమానులు తమ ఆవరణలో తగిన ప్రమాణాలతో ఇంకుడు గుంతలను నిర్మించి వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకే విధంగా చర్యలు చేపట్టవలసిందిగా కోరడమైనది.మునిసిపల్ అధికారులు నిర్వహించే తనిఖీల సమయంలో ఇంకుడు గుంతలు నిర్మించని భవన యజమానులకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయి.అందువల్ల పట్టణ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై, భూగర్భ జలాల పరిరక్షణకు సహకరించి, పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించవలసిందిగా కోరడమైనది.

# జయహో జగిత్యాల పోలీస్

జగిత్యాల మీడియా టుడే- జూలై 17





జగిత్యాల పట్టణంలో వివిధ ప్రాంతాలలో తిరుగుతున్న మానసిక వికలాంగులను దాదాపు పది నుండి 15 మంది మానసిక వికలాంగులకు జగిత్యాల పట్టణ పోలీసులు చేయూతనిచ్చారు...పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల అనుసారం డిఎస్పి సూచనల మేరకు పట్టణంలో వివిధ ప్రాంతాలలో మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న దాదాపు 14 మంది మానసిక వికలాంగులను గుర్తించి వారికి స్నానం చేయించి క్షవరము తీసేయించి ప్రాథమిక వైద్య పరీక్షల నిర్వహించి, అల్పాహారం మరియు నూతన వస్త్రాలు అందివ్వడం జరిగిందని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి నిజమైన మానసిక వికలాంగులు అని నిర్ధారించిన తర్వాత కోర్టులో హాజరు పరిచి ఆ తర్వాతవారిని చికిత్స నిమిత్తము హైదరాబాదులోని ప్రభుత్వ ఎర్రగడ్డ ప్రధాన ఆసుపత్రికి తరలిస్తున్నామనివారు తొందరగా చికిత్సకు స్పందించి త్వరగా కోలుకొని వారి కుటుంబ సభ్యులతో గడపాలని ఆయన ఆశించారుఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్, పట్టణ ఎస్సై సుప్రియ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై మల్లేశంపోలీసులు చేసిన ఈ విందుతున్న కార్యక్రమానికి చికిత్సల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# సెర్ప్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:** 229 మంది సిబ్బందికి వైద్య పరీక్షలు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ ) ముఖ్య కార్యనిర్వహణ అధికారి డి. దివ్య ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సెర్ప్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ శిబిరంలో పాల్గొన్న సిబ్బందికి కార్డియాలజీ, గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్ రక్తపోటు (బీపీ ), షుగర్, ఈసీజీ , సీబీపీ, లిపిడ్ ప్రొఫైల్, కొలెస్ట్రాల్, క్యాల్షియం, తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే దృష్టి లోపం ఉన్నవారికి నేత్ర వైద్య పరీక్షలు, మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచనల చేశారు. ఎరికాన్ టీపీఏ హెల్త్ ఇన్సూరెన్స్ అనుసంధానంతో యశోద హాస్పిటల్స్, మ్యాక్స్ విజన్, పాత్‌కైండ్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో మొత్తం 229 మంది సిబ్బంది పాల్గొని వైద్య సేవలను వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యసయ్య, డాక్టర్లు శ్వేత, సందీప్, తరిషక్, ఉమాదేవి మెడికల్ సిబ్బంది సంతు దుర్గ అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, మండల సమాఖ్య సిబ్బంది, సెర్ప్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.**

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:** పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, ఇంజనీరింగ్, పరిశుద్ధ్య విభాగంలో ఖాళీ పోస్టుల భర్తీ, త్రాగునీటి సరఫరా మెరుగుదల, యూజీడీ పనుల అనంతరం రోడ్ల పునరుద్ధరణతో పాటు శ్రీ లింగమంతుల స్వామి గుట్ట చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కే. శ్రీదేవికి విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలనే విజ్ఞప్తితో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కే. శ్రీదేవిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు వివిధ గ్రాంట్ల ద్వారా ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు. మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా టెక్నికల్ పర్సన్ (టీఓ), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), పరిశుభ్రత విభాగంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభావం పడుతోందని వివరించారు. ఈ పోస్టులనుభర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో తాగునీటి సరఫరాను మరింత మెరుగు పరిచేందుకు అదనపు పైప్‌లైన్ల ఏర్పాటు కోసం నిధులు అవసరమని, ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. అలాగే తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన శ్రీశ్రీ లింగమంతుల స్వామి గుట్ట సమీపంలోని చెరువును సుందరీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే పట్టణానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఇదే సందర్భంగా పట్టణంలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనుల కారణంగా తవ్విన రోడ్లను ఇప్పటికీ పూర్తిస్థాయిలో పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని టీ.కే. శ్రీదేవి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆమె సంబంధిత



అధికారులతో పాటు కాంట్రాక్టర్‌తో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, రోడ్ల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనే ఆశాభావాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది వ్యక్తం చేశారు. సూర్యాపేట అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షిస్తూ, పట్టణ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు.

# నిర్మల్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు మూడో విడత అక్రిడేషన్లలో ప్రాధాన్యత ఇవ్వాలి పురుషోత్తం

**- అర్హత కలిగిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, డీపీఆర్‌వోకు విజ్ఞప్తి**

**నిర్మల్ జూలై 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



నిర్మల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టులకు మూడో విడత అక్రిడేషన్ల మంజూరులో ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పురుషోత్తం డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక అంశాలపై నిరంతరం వార్తలను సేకరించి ప్రజలకు చేరవేస్తున్న పలువురు వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు కాకపోవడం బాధాకరమని అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా సమాచారశ్రీ పౌరసంబంధాల అధికారి (డీపీఆర్‌వో) ప్రత్యేక చొరవ తీసుకుని, అన్ని అర్హతలు కలిగిన జర్నలిస్టుల దరఖాస్తులను పరిశీలించి మూడో విడత అక్రిడేషన్లలో వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు ఎలాంటి వివక్ష లేకుండా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని పురుషోత్తం విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సదస్సుకు హైద్రాబాద్ కు తరలివెళ్లిన తెలంగాణ ఉద్యమకారులు

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే జూలై 17:**



వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉమ్మడి జిల్లాల తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకై కేకే ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ అధికారిక కమిటీ సమావేశానికి కొడకండ్ల మండల కేంద్రం నుండి తెలంగాణ ఉద్యమకారులు స్వచ్ఛందంగా హైదరాబాద్ లోని తెలంగాణ అమర జ్యోతికి తరలి వెళ్లిన. తెలంగాణ ఉద్యమకారులు. ఎండి నసిరుద్దీన్, జ్ఞానేశ్వర చారి, కైరోజు సత్యనారాయణ, సోమరాములు, భూక్య శ్రీను నాయక్, ఎండి షన్న, ధరావత్ రాజ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా. రాష్ట్రంలోని మన ఉద్యమ కారుల చిరకాల ఆకాంక్షలను ఆ కమిటీకి తెలిపేందుకు. కదిలి వెళ్లారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**జనగామ జిల్లా మీడియాటుడే జూలై 17:**



జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి లక్ష్మీనారాయణ,యాదాద్రి దేవాలయ బోర్డు సభ్యుడు లక్ష్మీనారాయణతో కలిసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజాస్వామ్య పరిరక్షణ,సామాజిక న్యాయం,పేద ప్రజల సంక్షేమానికి అంకితమై ఉన్నాయని,నూతన జిల్లా కార్యాలయం పార్టీ కార్యకర్తలకు మార్గదర్శక కేంద్రంగా,ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా,పార్టీ కార్యక్రమాల సమన్వయానికి కీలక కేంద్రంగా నిలవాలని,జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఈ నూతన కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని,గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి,ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజాప్ర ✓తినిధులు,వివిధ మండలాల అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు,అనుబంధ విభాగాల నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అన్నారం కలాన్‌లో రైతు అవగాహన సదస్సు

**వాతావరణ మార్పులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన**

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా**
**పిట్లం జులై 17**



పిట్లం మండలంలోని అన్నారం కలాన్ గ్రామంలో శుక్రవారం రైతులకు వ్యవసాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వినోద్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు తక్కువ కాలపరిమితి గల పంట రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వరికి ప్రత్యామ్నాయంగా సోయాబీన్, చిక్కుడు, మినుము, పెసర, కంది వంటి పప్పు ధాన్యాలు, అలాగే ఆముదం వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే రైతులు తమ సొంత వ్యవసాయ భూముల్లో 100 శాతం సబ్సిడీతో ఫామ్ పాండ్‌ల నిర్మాణానికి అవకాశం ఉందని, ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల్లో ఫామ్ పాండ్‌లలో నిల్వ చేసిన నీటిని పంటలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. బోరు బావులు ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టి అధిక లాభాలు పొందే అవకాశం ఉందని కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్నారం కలాన్ గ్రామ సర్పంచ్ రూప దస్తాగౌడ్, మండల వ్యవసాయ అధికారి వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారి లావణ్యతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# 1300 వందల సంవత్సరాల క్రితం వెలసిన శివుని కి వర్షం కోసం జలాభిషేకం

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 17):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామ ప్రజలు మరియు మహిలలందరు కలిసి ప్రతి ఇంటి నుంచి ఒక బిందె నీళ్లు తీసుకొని డప్పు వాయిద్యాలతో చెరువు దగ్గర ఉన్న శివాలయంలో వెలసిన శివుని కి జలాభిషేకం చేసి వరద పాశం వచ్చారు. వానలు కురిపించమని 1300 వందల సంవత్సరాల క్రితం ఉప్పరిపల్లి ఊరి చెరువు దగ్గర వెలసిన శివయ్య ను గ్రామ ప్రజలు మరియు మహిలలందరు కలిసి వేడుకున్నారు ఆ తరువాత రాత్రి 10 గంటలకు వర్షం కురిసింది. ఆ శివుని మహిమ ఏంటంటే రాత్రి 10 గంటలకు కురిసిన వర్షం మర్రిపల్లి మరియు ఉప్పునుంతల ప్రాంతాల్లో కుర్వలేదు. శుక్రవారం ఉదయం 9:30 తరువాత ఉప్పరిపల్లి లో పడుతున్న ముసురు కూడ మర్రిపల్లి మరియు ఉప్పునుంతల ప్రాంతాల్లో లేదుదీన్ని బట్టి ఉప్పరిపల్లి ఉరి చెరువు లో వెలసిన శివునికి వీరభద్ర స్వామి కి చాలా మహిమ శక్తి ఉంది అని అందరు గమనించగలరు.

# పిట్లం మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహణ

**- SIR కార్యక్రమంపై దిశానిర్దేశం**

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా**
**పిట్లం జులై 17**



మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు సాయి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న SIR కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలపై దీూూ–2లకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతార, జిల్లా ఉపాధ్యక్షులు రాము, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రవిచంద్ర హాజరై పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యకలాపాలు, ూ×= కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించే అంశాలపై కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు రాజు, దేవేందర్, ఉపాధ్యక్షులు గోపాల్, సాయగౌడ్ , సీనియర్ నాయకులు శివాజీ పాటిల్, అశోక్ రాజ్, అభినయ్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మహిందర్, విజయ్, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిట్లం--కల్వార్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా**
**పిట్లం, జూలై 17**



జుక్కల్ శాసనసభ్యులు శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారి ఆదేశాల మేరకు పిట్లం గ్రామ సర్పంచ్ శ్రీ కుమ్మరి చంద్రశేఖర్ శుక్రవారం పిట్లం నుండి కల్వార్ వరకు సీఆర్ఆర్ (ఙ==) నిధులతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా గ్రామాభివృద్ధికి రహదారుల నిర్మాణం ఎంతో కీలకమని, ఈ రోడ్డు నిర్మాణంతో పిట్లం--కల్వార్ ప్రాంతాల ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల అధ్యక్షులు రవి , పెద్ద కొడప్గల్ మండల అధ్యక్షులు షామప్ప , పీఏసీఎస్ చైర్మన్ శపథం రెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్ , అశోక్ , నవీన్ , ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సభ్యులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి స్వర్గీయ పుట్టపాగ మహేంద్ర నాథ్ వర్ధంతి.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 17):



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని మాజీమంత్రి మహేంద్ర నాథ్ విగ్రహం దగ్గర పుట్టపాక మహేందర్ నాథ్ 21 వర్ధంతి అచ్చంపేట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్బాయ్ ఆధ్వర్యంలో శ్రీ పి మహేందర్ నాథ్ శుక్రవారం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్ అచ్చంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుచ్చి రాములు, ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరు శేఖర్, తొమ్మిదవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాములు, బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ తిరుపతయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ గౌరీ శంకర్, ఐ ఎన్ టి వి సి మండల అధ్యక్షులు సలేశ్వరం,ఉమామహేశ్వర టెంపుల్ డైరెక్టర్ పవన్ కుమార్, 20వ వార్డు ఇంచార్జ్ లక్ష్మణ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు విష్ణు, మరియు కేంద్రీనాథ్, వీరాభిమాని కమిటీని నిర్వాహకులు పోలే రవీందర్, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# బోధన్ లో అంగరంగ వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర

**భక్తి భావం.. భజనల హోరు**

**హరినామ స్మరణతో మార్మోగిన భక్తులు**



మీడియా టుడే : నిజామాబాద్ జిల్లా: బోధన్ మండలం: (జులై 17 )
బోధన్ పట్టణంలో శ్రీ జగన్నాథ రథయాత్ర శుక్రవారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సేవకుంజ్ భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. ఈ రథయాత్రను మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి రాకాసిపేట్ వద్ద ఉన్న సేవకుంజ్ నుండి ప్రారంభించారు. వరుసగా ఆరో ఏడాది గా ఈ వేడుకను ఘనంగా నిర్వహించడంతో, పట్టణ వీధులన్నీ "హరే రామ హరే కృష్ణ" నామస్మరణతో మార్మోగిపోయాయి. స్వామి వారి రథని సుందరంగా పుష్పాలతో అలంకరించిన రథంపై శ్రీ జగన్నాథ,, బలభద్ర అమ్మవారి విగ్రహాలను కొలువుదీర్చి ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తజనం కనులారా వీక్షించి పులకించిపోయారు. రథం వెళ్లిన మార్గం అంబేద్కర్ చౌరస్తా, పెద్ద హనుమాన్ మందిరం, కొత్త బస్టాండ్ మీదుగా సాగిన రథయాత్రలో భక్తుల భజన కీర్తనలతో సందడి నెలకొంది. ఈ వేడుకలో జిహెచ్. జనివాస్ దాస్ ప్రభుజీ, ఆలపించిన 'హరికథ' గానం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తగా, జిహెచ్. గౌర్ గోపాల్ దాస్ అధికారి నేతృత్వంలో సాగిన 'హరినామ సంకీర్తనలు' మార్మోగాయి. రథం వెళ్తున్న మార్గమంతా భక్తులు స్వామివారికి నీరాజనాలు పలుకుతూ భక్తిని చాటు కున్నారు. టిటిడి కళ్యాణ మండపం వద్దకు రథయాత్ర చేరుకోవడంతో ఘనంగా వేడుకలు ముగిశాయి. అనంతరం నిర్వాహకులు భక్తులందరికీ స్వామివారి మహా అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి సేవకుంజ్ భక్త బృందం ప్రతినిధులు లివిటల్ ప్రభు, వైశాలి మాతాజీ, శ్రీరామ్ ప్రభు, రవి ప్రభు, శ్యామ్ ప్రభు, మాధవి మాతాజీ, వాణి మాతాజీ, శాంతి మాతాజీ తో పాటు భారీ సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ తహశీల్దార్ సస్పెండ్

**-ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్? ఇలా త్రిపాఠి**

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 17 :**



ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ తహశీల్దార్? సంతోష్?రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్? భూములను రిజిస్ట్రేషన్? చేశారు. దీనిపై విచారన చేపట్టిన కలెక్టర్? ఇలా త్రిపాఠి తహశీల్దార్?ను సస్పెండ్? చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ అనంతరం నందిపేట్ మండలంలోని పలు గ్రామాల్లో అసైన్డ్? భూములు ఉన్నాయి. అయితే ఆస్తి బదలాయింపు పెండింగ్?లో పలు దరఖాస్తులు ఉన్నాయి. వాటి లబ్ధిదారులతో తహశీల్దార్? మాట్లాడుకొని అక్రమంగా పట్టా చేసినట్లు సమాచారం. ఈ మేరకు కలెక్టర్?కు ఫిర్యాదులు అందాయి. దీంతో ఆమె విచారణకు ఆదేశించారు. ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ విచారణ చేసి కలెక్టర్?కు నివేదిక అందించారు. ఆ నివేదిక ఆధారంగా కలెక్టర్? ఇలా త్రిపాఠి నందిపేట తహశీల్దార్ సంతోష్ రెడ్డిని సస్పెండ్? చేశారు.

# నూతన మాస్టర్ ప్లాన్ అమరకు కలెక్టర్ చొరవ చెప్పాలి

### మామిళ్ల ఆంజనేయులు బిఆర్ఎస్ పట్టణ కౌన్సిలర్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 17




మెదక్ పట్టణ అభివృద్ధికి అత్యంత కీలకమైన నూతన మాస్టర్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. గత పాలకవర్గం సమగ్ర సర్వేలు పూర్తి చేసి ప్రతిపాదనలు పంపినా, ఎన్నికల కోడ్ కారణంగా ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా మాస్టర్ ప్లాన్‌పై నిర్ణయం తీసుకోకపోవడంతో పట్టణ అభివృద్ధి దెబ్బతింటోందని విమర్శించారు. మాస్టర్ ప్లాన్ లేకపోవడంతో కొత్త భవనాలకు నిర్మాణ అనుమతులు జారీ కాక ప్రజలు అక్రమ నిర్మాణాల వైపు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల మున్సిపాలిటీకి నిర్మాణ అనుమతి ఫీజులు, ఆస్తి పన్నుల రూపంలో రావాల్సిన ఆదాయం కోల్పోతుందని తెలిపారు. ఇప్పటికే నిర్మించిన భవనాలకు బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (బీ=ూ) ద్వారా పూర్తి స్థాయి అనుమతులు ఇవ్వడంతో పాటు, మెదక్ నూతన మాస్టర్ ప్లాన్‌ను వెంటనే ఆమోదించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సబ్ కలెక్టర్

మీడియా టుడే ప్రతినిధి
నిజామాబాద్ జిల్లా జూలై 17 :



ఆర్మూర్ పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను సబ్ కలెక్టర్ సందర్శించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించారు. ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఓటరు నమోదు, మార్పులు, సవరణలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. బూత్‌లలో అందుబాటులో ఉన్న ఎస్.ఐ.ఆర్ దరఖాస్తు ఫారాలు, వాటి వివరాలను అడిగి తెలుసుకుని, ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని 76, 63, 64 వ పోలింగ్ కేంద్రాలను సబ్ కలెక్టర్ సందర్శించి, అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలాచర్యలు తీసుకోవాలని సూచించారు.

# చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 17



ద్విచక్రవాహనాన్ని టిప్పర్ డికోనగా చికిత్స పొందుతు వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పాపన్నపేట పోలీసులు, కుటింబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.కొత్తపల్లి గ్రామనికి చెందిన బ్యాగరి దుర్గయ్య(75)వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగితున్నాడు.గత మంగళవారం ఎల్లపూర్ లో పని ఉందని ద్విచక్రవాహనం మొపేడ్ పై న్యాత వెంకటేశం ను తీసుకొని వెళ్లి ఎల్లపూర్ లో పని ముగించుకొని తిరిగి స్వగ్రమైన కొత్తపల్లి వస్తున్న క్రమంలో శానాయిపల్లి గ్రామ శివారులో వెనకనుండి అతివేగంగా వచ్చిన టిప్పర్ టిఎస్ 08యు జె 9679గల టిప్పర్ లారీ డి కొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో ఈవిషయం గమనించిన స్థానికులు వెంటనే 108వాహనం, పోలీసులకు సమాచారం అందివ్వడంతో 108సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతుడు దుర్గయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా గత రెండు రోజులుగా చికిత్స పొందుతు గురువారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.కాగా మృతుడి భార్య లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# మెదక్ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా బట్టి అజయ్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 18



మెదక్, జూలై 17: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బట్టి అజయ్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన తనపై విశ్వాసం ఉంచి మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడం తన జీవితంలో గొప్ప గౌరవంగా భావిస్తున్నానని బట్టి అజయ్ పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, అభివృద్ధి కోసం నియోజకవర్గ వ్యాప్తంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.నియామకం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బట్టి అజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# జగదేవ్‌పూర్‌లో PRTU-TS సభ్యత్వ నమోదు ప్రారంభం

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం: శశిధర్ శర్మ

జగదేవ్ పూర్ :జులై 17 ,
(మీడియా టుడే )



జగదేవ్‌పూర్: ౹ా౨ఖ-ూ 2026--27 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జగదేవ్‌పూర్ మండలంలో సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, పత్రికా సంపాదకవర్గ సభ్యులు పిన్నింటి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. పీఆర్సీ, పెండింగ్ బిల్లులు దసరాలోపు విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. 2003 ఌజ ఉపాధ్యాయులకు పాత పెన్షన్, మోడల్ స్కూల్, ఖ+దీఏ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొద్దు నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలకు గిట్టుబాటు ధర ఎక్కడ..?

### దాణా భారం.. పెరుగుతున్న ఖర్చులతో తెలంగాణలో పాడి రైతు బతుకు ప్రశ్నార్థకం..!



జగదేవ్ పూర్ :జూలై 17, (మీడియా టుడే)

జగదేవ్‌పూర్/తెలంగాణ: ఒకప్పుడు రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలిచిన పాడి పరిశ్రమ నేడు తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. వ్యవసాయానికి తోడుగా జీవనాధారంగా కొనసాగిన పాల ఉత్పత్తి నేడు నష్టాల బాట పట్టిందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు పశువులను పిల్లల్లా చూసుకుంటూ శ్రమిస్తున్న రైతుకు తన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదని వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉండగా, జగదేవ్‌పూర్ మండలంలోనూ పాడి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పాల ధరలు పాతవే... ఖర్చులు మాత్రం రెట్టింపు**

ప్రస్తుతం ఆవు పాలకు లీటరుకు రూ.30 నుంచి, గేదె పాలకు లీటరుకు రూ.40 నుంచి ఫ్యాట్ బట్టి ధర నిర్ణయిస్తున్నారు. కానీ పశువుల దాణా, పచ్చిగడ్డి, మందులు, విద్యుత్, కూలీల ఖర్చులు గత కొన్నేళ్లలో భారీగా పెరిగిపోయాయి. పశువుల పోషణకే వచ్చే ఆదాయం సరిపోక అప్పులు చేసి పాడి పరిశ్రమను కొనసాగిస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**"నీళ్లకు ఉన్న విలువ... పాలకు లేదా?"**

ఒక లీటర్ తాగునీటి బాటిల్‌కు రూ.20 ధర ఉంటే, ఎంతో శ్రమించి ఉత్పత్తి చేసే పాలకు మాత్రం గిట్టుబాటు ధర ఎందుకు లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతు చెమటతో ఉత్పత్తి అయ్యే పాలకు తగిన విలువ లేకపోవడం బాధాకరమని అంటున్నారు.

**ప్రభుత్వాలు మారినా... పాడి రైతు గోడు మారలేదు**

ప్రతి ఎన్నికల సమయంలో రైతు సంక్షేమమే లక్ష్యమని చెప్పే ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత పాడి రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. గిట్టుబాటు ధర, సబ్సిడీలు, ప్రోత్సాహకాల విషయంలో ఆశించిన చర్యలు కనిపించడం లేదని వాపోతున్నారు.

**దాణా ధరలు అదుపులో లేవు... పాడి పరిశ్రమ కుదేలు**

పశువుల దాణా, గడ్డి, మందులు, రవాణా, విద్యుత్, నిర్వహణ ఖర్చులు రోజురోజుకూ పెరుగుతుండటంతో పాడి పరిశ్రమను కొనసాగించడం భారంగా మారింది. కొంతమంది రైతులు ఇప్పటికే పశువులను విక్రయిస్తుండగా, మరికొందరు కొత్తగా పాడి పరిశ్రమలోకి రావడానికి వెనుకడుగు వేస్తున్నారని రైతులు చెబుతున్నారు.

**ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి**

పాలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర ప్రకటించాలని, పశువుల దాణాపై సబ్సిడీ అందించాలని, పశువులకు అవసరమైన మందులు, టీకాలను రాయితీపై అందించాలని, గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పాల సేకరణ వ్యవస్థలో పూర్తిస్థాయి పారదర్శకత తీసుకువచ్చి, ప్రతి రైతుకు స్పష్టమైన బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఉమామహేశ్వరం ఆలయంపై జరుగుతున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించిన చైర్మన్.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా
ప్రతినిధి (జూలై 17):

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైలం ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రం పై జరుగుతున్న అసత్య ప్రచారాలను ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి ఆలయ పాలకమండలి సభ్యులు తీవ్రంగా ఖండించారు శ్రీశైలం ఉత్తర ద్వారంగా ప్రసిద్ధి చెందిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ ఉమామహేశ్వరం దేవస్థానంపై కొందరు సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల ద్వారా చేస్తున్న అసత్య ప్రచారాలను దేవస్థానం తీవ్రంగా ఖండించారు.అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఎన్నికైన అనంతరం దేవస్థానం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.శ్రీశైలం ఉత్తర ద్వారంగా ఉన్న ఈ క్షేత్రానికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో, కొండపై పార్కింగ్ సౌకర్యం లేక భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అటవీ శాఖ అధికారులతో చర్చించి వారి సహకారంతో కొండ దిగువన పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు.దేవస్థానం చైర్మన్ బీరం మాధవరెడ్డి నాయకత్వంలో పాలక మండలి సభ్యులందరూ సమిష్టిగా పనిచేస్తూ, ప్రతి నిర్ణయాన్ని పరస్పర ఆమోదంతో తీసుకుంటూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.భోగ మహేశ్వరం, పంచలింగాలు, ఆంజనేయస్వామి ఆలయం, కోనేరు, గాలిగోపురం, 30 అడుగుల శివుడి విగ్రహం వంటి పుణ్యస్థలాల అభివృద్ధితో పాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు.కొండపై పార్కింగ్ సమస్యను దృష్టిలో ఉంచుకుని భోగ మహేశ్వరం వద్ద పార్కింగ్ స్థలం, భక్తులకు విశ్రాంతి కేంద్రం, బస్ స్టాండ్ ఏర్పాటు చేయడంతో పాటు దేవస్థానం ఆధ్వర్యంలో మూడు బస్సులను కొండపైకినడుపుతున్నామని తెలిపారు.ఈ బస్సుల కొనుగోలుకు సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ డా. అనురాధ రెండు బస్సులకు డౌన్ పేమెంట్ రూపంలో ఆర్థిక సహాయం అందించగా, బస్సుల ద్వారా వచ్చే ఆదాయంతో ఈఎంఐలు చెల్లిస్తున్నామని



వెల్లడించారు.అలాగే దేవస్థానం పాలక మండలి తీర్మానం మేరకు భక్తులకు ఉచిత దర్శనం కల్పిస్తున్నప్పటికీ, ఉచిత దర్శనం లేదంటూ కొందరు అసత్య ప్రచారం చేయడం బాధాకరమని పేర్కొన్నారు.దేవాలయాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని, అభివృద్ధికి సలహాలు, సూచనలు అందిస్తూ సహకరించాలని, అసత్య ప్రచారాలతో దేవస్థానం ప్రతిష్ఠను దెబ్బతీయొద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు పవన్, పోల శ్రీనివాసులు, మహేష్ చారి, మంత్రు నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కగా భూముల రీసర్వే

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 17



పక్కగా భూముల రీసర్వే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అల్లదుర్ మండలకేంద్రం లోనీ నిర్వహించిన భూముల రీసర్వే గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. భూ సమస్యలు తలెత్తకుండా ,ప్రతి రైతుకు భూ హక్కులు కల్పించేలా భూమి రీ సర్వే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. రైతులకు భూ వివాదాలు లేకుండా చేసి , ప్రతి భూ కమతానికి భూధార్ అందిస్తామన్నారు. భూ పటాలను ప్రక్షాళన చేయాలన్నారు. పక్కగా భూ రీసర్వే చేసి హద్దులను నిర్ణయించేందు s ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు.అనంతరం టేక్మాల్ మండలంలో విలేజ్ బౌండరీ సంబంధిత తాసిల్దార్ తో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరిహద్దు వివాదాలకు తావు లేకుండా రైతులకు మేలు చేకూ౯విధంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ఈ కార్యక్రమం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్ ,స్థానిక తహసిల్దార్, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలో సత్తా చాటిన అచ్చంపేట విద్యార్థి

మీడియా టుడే అచ్చంపేట (జులై 17):



అచ్చంపేట పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన కేతావత్ సీతా పాండు నాయక్ ల కుమారుడు ప్రణీత్ నీట్ ప్రవేశ పరీక్షల తన సత్తా చాటారు. జాతీయ స్థాయి పరీక్షలు 66 మార్కులు సాధించి, ఆల్ ఇండియాలో 617 ర్యాంకు,ఎస్టి కేటగిరీలో మూడవ ర్యాంకు సాధించారు. నీటి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రవీణ్ ను తల్లిదండ్రులతోపాటు పలువురు అభినందిస్తున్నారు.

# రైస్ మిల్స్ నుండి వెలువడే వ్యర్థపు నీటితో చేపలు మృత్యువాత



మిర్యాలగూడ, జూలై 17 (మీడియా టుడే):

మిర్యాలగూడ పట్టణ పరిధి తుంగపాడు గ్రామ శివారులో పంట పొలాల సేద్యానికి, పశువుల దాహాన్నికి ఉపయోగించే తుంగపాడు వాగు నీటిలోకి గ్రామ శివారులోని మహావిష్ణు, వంశీ సాయి రైస్ మిల్స్ నుండి వెలువడే వ్యర్థపు నీటిని పైపు లైన్ ద్వారా వాగులోకి కలపడం జరిగింది. వ్యర్థపు నీటిని కలపడం వల్ల చేపలు మృత్యువాత పడ్డాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి నీటిని పంట పొలాలకు, పశువులకు వాడతామన్నారు. ఈ వ్యర్థపు నీటి వలన చర్మవ్యాధులతో పాటు వ్యాధులు సోకుతున్నాయి అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి రైస్ మిల్స్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# పాఠశాల ఆవరణలో మహిళా సంఘం భవనం వద్దు గ్రామస్తుల ఆగ్రహం



మీడియా టుడే అచ్చంపేట (జులై 17):

అచ్చంపేట మండలం లింగోటం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల ఆట స్థలంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, దీంతో గ్రామస్తులు విద్యార్థులకు ఉన్న కొద్దిపాటి ఆటస్థలం కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో ఎలాంటి నిర్మాణాలు వద్దని గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రస్తుత, భవిష్యత్తు విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణం పనులు వెంటనే నిలిపివేయాలని అధికారులను గ్రామస్తులు కోరారు.

# రేషన్‌కార్డు లబ్ధిదరులందరూ జూలై 31, 2026 లోపు ఈ-కేవైసీ పూర్తి చేయాలి

### జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 17



పౌర సరఫరాల కమిషనర్ (CCS) ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన రేషన్ కార్డుదారులందరూ ఈ-కేవైసీ (వఖ౹జ)ను ఈ నెలాఖరు (జూలై 31)లోగా తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని భారత ప్రభుత్వానిsi (GoI) ఈ-కేవైసీ వివరాలను నవీకరించాల్సి ఉన్నందున జిల్లాలో ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టినట్లు తెలిపారు.

జిల్లాలోని అన్ని రేషన్ షాప్ డీలర్లు తమ పరిధిలోని లబ్ధిదారులతో పాటు పోర్టబిలిటీ (౹ాఅవ చీఁఙశీఅ ౹ాఅవ ౼ఙశీఅ ఖుఱీ౦) ద్వారా రేషన్ పొందుతున్న లబ్ధిదారుల ఈ-కేవైసీని కూడా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా సివిల్ సప్లై అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెదక్ జిల్లాలో అన్ని రేషన్ షాప్ డీలర్లు ప్రతిరోజూ నిరంతరాయంగా రేషన్ దుకాణాలను తెరిచి ఉంచి, అర్హులైన లబ్ధిదారులందరికీ, అలాగే పోర్టబిలిటీ ద్వారా రేషన్ పొందుతున్న లబ్ధిదారులకు కూడా ఈ-కేవైసీ నిర్వహించి, జూలై 31వ తేదీలోగా 100 శాతం ఈ-కేవైసీ పూర్తి చేయాలని ఆయన సూచించారు. త్వరలో కమిషనర్ జిల్లాల వారీగా ఈ-కేవైసీ పురోగతిని సమీక్షించనున్నందున, అర్హులైన రేషన్ కార్డుదారులు తమ సమీప రేషన్ దుకాణాన్ని సందర్శించి జూలై 31వ తేదీలోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు.

# తక్కువ పెట్టుబడి-నిలకడైన ఆదాయం

## రైతు రాజశేఖర్ గౌడ్

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 17):**



తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను పొందవచ్చునని ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న అచ్చంపేట మండలం లింగోటం గ్రామానికి చెందిన రాజశేఖర్ గౌడ్ తన అనుభవాలను రైతులకు వివరించారు. తనకు ఉన్న నాలుగు ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగును 4 సంవత్సరాల క్రితం సాగు చేశానని ప్రస్తుతం దిగుబడి వస్తుందని తెలిపారు. చీడపీడల బెడద తక్కువగా ఉండటం వల్ల కేవలం ఎరువులు అందించడంతో పాటు నీటి సౌకర్యం కల్పిస్తే మంచిది లాభాలను పొందవచ్చునని రైతు రాజశేఖర్ గౌడ్ తెలిపారు.

# రామాయంపేటలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.


**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 17**



రామాయంపేట పట్టణంలో పలు కార్యక్రమాల్లో శుక్రవారం మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా బీఆర్ఎస్ నాయకులు కృష్ణగౌడ్––పద్మ దంపతుల మనుమడి తొట్టెల వేడుకకు హాజరై నవజాత శిశువును ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బీఆర్ఎస్ కార్యకర్త కిరణ్ సాగర్ నివాసానికి వెళ్లి, కాలు ఫ్రాక్చర్‌కు గురైన ఆయన కుమార్తెను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.తదుపరి రామాయంపేటలోని బెల్లం చాయ్ టీ టైం వద్ద పార్టీ కార్యకర్తలను కలుసుకుని వారితో ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, స్థానిక రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. పార్టీ శ్రేణులు ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కష్టకాలంలో అండగా నిలవాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమాల్లో రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం, కౌన్సిలర్ రమేష్, నాయకులు హస్మొద్దీన్, ఉమామహేశ్వర్, శ్రీకాంత్ సాగర్, బబ్లు, మధుకర్, కిరణ్ సాగర్, వంశీ సాగర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోసూరి మరణం తీవ్ర విచారకరం:- శెట్టి

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



కాంగ్రెస్ పార్టీ నాయకులు..సుడా కమిటీ మాజీ డైరెక్టర్ కోసూరి రమేష్ మరణం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు.కోసూరితో తనకు గత 25 ఏళ్లుగా అనుబంధం ఉన్నదని తెలియచేశారు.ఇటీవల కాలంలో అనారోగ్యంతో హాస్పిటల్ లో వైద్య చికిత్సలో ఉంటూ మరణించిన కోసూరు రమేష్ గౌడ్ కి నివాళులు తెలియచేసిన నగర కాంగ్రెస్ నాయకులు సముద్రాల శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ లు రాపర్తి శరత్, చామకూరి వెంకట నారాయణ, నాయకులు నాళం సతీష్, గంగిశెట్టి శ్రీనివాస్, కేకేసి చైర్మన్ సి హెచ్ విప్లవ కుమార్ మరియు వెంకట్ నాయుడు..కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయిన వారి భార్య, పిల్లలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

# బీఎల్‌వోలతో కలిసి భోజనం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- హెచ్‌ఎంటీ నగర్, నాచారం డివిజన్లలో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష**

**- హెల్ప్‌డెస్క్‌ల పనితీరు పరిశీలించి బీఎల్‌వోలతో వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే**

**ఉప్పల్, జూలై 17 (మీడియా టుడే ప్రతినిధి):**



హెచ్‌ఎంటీ నగర్, నాచారం డివిజన్లలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ సజావుగా జరిగేలా ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లను శుక్రవారం పరిశీలించారు.ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా నమస్తే హెచ్‌ఎంటీ నగర్, నమస్తే నాచారం ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ల పనితీరును ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులను (బీఎల్‌వోలు) కలిసి, ఎన్ని ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేశారో, వాటిలో ఎన్ని తిరిగి స్వీకరించారో అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం బీఎల్‌వోలతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, మారయ్య, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్డినో ప్రభావంతో నీటి కొరతకు అవకాశం

**- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 17**



ఎల్డినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదై నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున, రైతులు వరికి బదులుగా తక్కువ నీటి వినియోగంతో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా సాగులో వైవిధ్యం పాటించాలని సూచించారు. మిల్లెట్స్, పప్పు దినుసులు, కూరగాయలు, పామాయిల్ వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని, ఆరుతడి పంటలు మరియు తక్కువ వ్యవధిలో దిగుబడి ఇచ్చే రకాలను సాగు చేసేలా రైతులను చైతన్యపరచాలని అధికారులను ఆదేశించారు.ప్రతి గ్రామంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు పర్యటించి ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలపై రైతులకు సూచనలు ఇవ్వాలని, బిందు, తుంపర్ల సేద్యం వంటి నీటి పొదుపు పద్ధతులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. బోరు బావులపై ఆధారపడి వరి సాగు చేయవద్దని, భూగర్భ జలాలు తగ్గి పంట నష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.కూరగాయల సాగుకు ప్రభుత్వం ఎకరాకు రూ.9,600 ప్రోత్సాహకం అందిస్తోందని తెలిపారు. జిల్లాకు ప్రత్యేక అత్యవసర వ్యవసాయ కార్యాచరణ (కంటింజెన్సీ) ప్రణాళికను సిద్ధం చేయాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, ఇన్‌చార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యాన అధికారి ప్రతాప్ సింగ్, అన్ని మండలాల ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**- ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను జూలై 20లోపు 100 శాతం పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి లక్ష్మణ్ ఆదేశం**



**భైంసా, జూలై 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** భైంసా మండలం దేగాం గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహించి, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భైంసా మండలం ప్రత్యేక అధికారి లక్ష్మణ్ సంబంధిత బూత్ లెవల్ అధికారులకు బీఎల్ఓలు ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు వివరాల నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఈ నెల 20వ తేదీలోపు 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఓటరు వివరాలు కచ్చితంగా నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు.దేగాం గ్రామంలో మొత్తం 3,120 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన వివరాలను సేకరించి వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి తమ ఓటరు వివరాలను సరిచూసుకుని, అవసరమైన మార్పులు చేర్పులు తొలగింపుల కోసం దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, గ్రామ పాలన అధికారి దేవిదాస్,బూత్ లెవల్ అధికారులు బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మౌలిక సదుపాయా లకు నిధులు మంజూరు - పనితీరుపై ప్రత్యేక దృష్టి**

**మీడియా టుడే : నిజామాబాద్ జిల్లా జూలై 17. బోధన్ మండలం:**

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. కలెక్టర్ వెంట ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి కూడా ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ భాగాలను సందర్శించారు ఆసుపత్రిలోని ఓపి, బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, ఆసుపత్రి ఆవరణ, శిథిలావస్థకు చేరిన ఐసోలేషన్ వార్డు భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ, పరిసరాలు లిఅపరిశుభ్రంగా ఉండడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య బాధ్యతలు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. పరిస్థితిలో మార్పు రాకపోతే కాంట్రాక్టును రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తదితర వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి రికార్డులు, ఆర్థిక లావాదేవీల బ్యాంకు స్టేట్‌మెంట్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మెరుగైన సేవల ద్వారా ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు కల్పిస్తామన్నారు. ప్రతి నెల సగటున 200 కాన్పులు జరుగుతున్న నేపథ్యంలో, బాన్సువాడతో పాటు సరిహద్దు ప్రాంతాల నుండి వస్తున్న గర్భిణీల కోసం బర్త్ వెయిటింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. మెడికో లీగల్ కేసులు ఎక్కువగా వస్తున్నందున, భద్రత కోసం ఆసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటుకు జిల్లా పోలీసు శాఖకు ప్రతిపాదిస్తామని తెలిపారు. ప్రతి పక్షం రోజులకు ఒకసారిలి స్థానిక ఆర్డీఓ నేతృత్వంలో సమీక్షా సమావేశం నిర్వహించి నివేదిక సమర్పించాలని



ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలు అందించాలని, నిర్లక్ష్యం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తానని హెచ్చరించారు. ఈ సమావేశంలో లిబోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్ స్థానిక వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద వెంకటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను వరిష్కరించాలి

**ఎం ఇ ఓ కు పిడిఎస్యు ఖమ్మం జిల్లా నాయకులు వినతి**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లో ఉన్న పెద్ద వెంకటగిరి ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని ఎంఈఓ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసిన పిడిఎస్యు జిల్లా నాయకులు.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులుటి. లక్ష్మణ్ వారితో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పాలేరు నియోజకవర్గం లో ఉన్న పెద్ద వెంకటగిరి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అనేక సమస్యలతోటి సతమవుతమవుతున్నారని, ఎటువంటి వసతులు లేని విద్యను కొనసాగిస్తున్నారని వారు తెలియజేశారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ లేకపోవడం వల్ల అక్కడ చదువుతున్న విద్యార్థులకు అనేక ఇబ్బందులు అవుతున్నాయని పాములు రావడం, అక్కడ ఉన్న పశువులు విద్యాసంస్థలకు లోపలికి వచ్చి విద్యార్థులకు ఇబ్బందులు కలగజేయడం. ఆ ఉన్నత పాఠశాలలో ఉన్న బాయ్స్ టాయిలెట్స్ లేకపోవడం. అదేవిధంగా అక్కడ చదువుకుంటున్న సుమారుగా 250 మంది విద్యార్థులకు తాగునీరు లేకపోవడం ప్రధాన సమస్యలుగా మారాయి. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా నాయకులు అక్కడ ఉన్న పెద్ద వెంకటగిరి ఉన్నత పాఠశాలను పరామర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. తక్షణమే ఎంఈఓ కు వినతి పత్రం అందజేసి ఆ సమస్యని పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా ఆయన విద్యారంగ ప్రభుత్వ అధికారులు ఆ పాఠశాలను పరిశీలించి తక్షణమే అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పిడిఎసు యు విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సాదిక్, జిల్లా నాయకులు సందీప్, ప్రదీప్, మనోజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా సందర్శించిన డిఎంహెచ్ఓ

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 17**

వెల్దుర్తి లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు.వర్షాకాలంలో ఆడపిల్లలు ఆరోగ్యంగా వుండాలని , వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , ఈ సీజన్ లో ముఖ్యంగా జలుబు, జ్వరం, దగ్గు, ఫ్లూ, న్యుమోనియా,మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, వాంతులు విరేచనాలు మొదలైన వ్యాధులు వచ్చే అవకాశం వుందని, కాబట్టి కలుషిత ఆహారం, నీరు తాగవద్దని, వేడి వేడి ఆహారాన్ని తినాలని, శుభ్రమైన మంచి నీటినే తాగాలని, ఆహార పదార్థాలపై మూతలు తప్పక పెట్టాలని, ఈగలు, దోమలు లేకుండా చూడాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని, చేతుల పరిశుభ్రత తప్పక పాటించాలని, జలుబు, జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవాలని, తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు మోచేతిని అడ్డం పెట్టుకోవాలని, 14 – 15 సంవత్సరాల మధ్య వున్న అమ్మాయిలు హెచ్.పి.వి. వ్యాక్సిన్ తప్పక తీసుకోవాలని , జిల్లాలో ఇప్పటివరకు 70 % హెచ్.పి.వి. ఇమ్యునైజేషన్ పూర్తిచేశామని, మిగిలిన వారికి కూడా టీచర్లు, తలితండ్రుల భాగస్వామ్యంతో పూర్తి చేస్తామని, దీనివల్ల భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్, మరియు ఇతర క్యాన్సర్ ఇన్ఫెక్షన్లు రాకుండా ముందస్తుగానే నివారించవచ్చని, మొన్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నాడు అల్బెండజోల్ టాబ్లెట్ వేసుకోని వారు 20 వ తేది నాడు నిర్వహించే మాపప్ కార్యక్రమం రోజున తప్పక తీసుకోవాలని, చదువు కుంటున్న పిల్లలు చదువులు పూర్తి అయ్యేంతవరకు , తమ కాళ్ల మీద సొంతంగా నిలబడే వరకు , కనీసం 21 సంవత్సరాల వయసు దాటిన తర్వాతే పెళ్లి గురించి ఆలోచించాలని, మానసికంగా , శారీరకంగా పూర్తిగా ఎదగని యుక్త వయసులో తొందరపడి పెళ్లి చేసుకోవడం వల్ల శారీరక , మానసిక సమస్యలు చాలా వస్తాయని, రక్తహీనతతో బాధపడుతారని, అలాంటి చిన్న వయసులో గర్భం ధరించడం వల్ల గర్భస్రావాలు జరుగుతాయని, పుట్టబోయే శిశువు కూడా సరైన బరువు లేక అనారోగ్యంతో పుడుతారని, కావున పెళ్లి విషయంలో



తొందరపాటు నిర్ణయాలు తీసుకొని శారీరక మానసిక సమస్యలు కొని తెచ్చుకోవద్దని తెలిపారు.హాస్టల్ రూంలను, వంటలు చేసే సామాగ్రిని, కిచెన్ ను, తాగునీటిని , వాష్ రూంలను, నీరు బయటికి పోయే నాళాలను , పాఠశాల ఆవరణను పరిశీలించి పరిశుభ్రత, ఫుడ్ పాయిజనింగ్ కాకుండా, దోమలు పుట్టకుండా , కుట్టకుండా , వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ హెడ్ మాస్టర్ , పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు తెలియజేశారు.

# సమస్యలకు కేరాఫ్ అడ్రస్ సంక్షేమ వసతి గృహాలు

**-కనీస సౌకర్యాలకు ఎదురు చూపులు.పట్టించుకోని సంక్షేమ అధికారులు.**

**-కెవిపిఎస్ సర్వేలో విద్యార్థుల ఆవేదన - హాస్టల్స్ సమస్యలపై కెవిపిఎస్ దశలవారీ పోరాటం.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



సమస్యలకు కేరాఫ్ అడ్డాగా సంక్షేమ వసతి గృహాలు నిలిచాయని, కనీస సౌకర్యాలకు విద్యార్థులు ఎదురు చూపులు చూస్తూ కాలాన్ని వెళ్లదీస్తుంటే అధికారులు మాత్రం ఏమీ పట్టనట్టుగా చోద్యంగా చూడటం సరైనదికాదని, సమస్యల సాధనకై దశల వారీ పోరాటాలకు శ్రీకారం చుట్టనున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ క్యాంపులోని ఎస్సీ బాలుర వసతి గృహాలు బి, సి మరియు ఆనంద నిలయం హాస్టళ్లను కెవిపిఎస్ జిల్లా బృందం సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ బి హాస్టల్ లో 130 మంది, సి హాస్టల్ లో 110 మంది, ఆనంద నిలయంలో 78 మంది విద్యార్థులు ఉంటున్నారని, ప్రహరీ గోడ లేకపోవడంతో కుక్కలు, పందులు రావడం, బాత్ రూమ్స్ లకు డోర్లు లేకపోవడం, శానిటేషన్ సిబ్బంది లేక దుర్గంధంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, దోమ జాలీలు లేక దోమలు కుట్టి అనారోగ్యం పాలవుతున్నారని, ఆనందనిలయం బిల్డింగ్ పెచ్చులు పెచ్చులుగా కూలి కిందపడి రూములలో వానలకు కురవడం జరుగుతుందని, ట్రాన్స్ ఫార్మర్ లేకపోవడంతో 3 హాస్టల్స్ ల్లో కరెంట్ అప్ అండ్ డౌన్స్ తో ఫ్యాన్స్, లైట్స్ రెండు రోజుల కొకసారి కాలిపోతున్నాయని సర్వేలో విద్యార్థులు వాపోయారని వారు తెలిపారు. చాలీచాలని మెస్ చార్జీలతో నాణ్యమైన పౌష్టిక ఆహారానికి విద్యార్థులు నోచుకోవడం లేదని ఆయన విమర్శించారు. హాస్టళ్లను పర్యవేక్షణ చేసే దానికోసం పర్మినెంట్ జిల్లా డిడి, ఏ ఎస్ డబ్ల్యూఓ లు లేకపోవడంతో తమ ఇష్టారాజ్యంగా సంక్షేమ అధికారులు విద్యార్థులకు సరైన న్యాయం చేయలేకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారని వారు విమర్శించారు. సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు చేపట్టనున్నట్లు వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి చిరంజీవి పాల్గొన్నారు.

# శ్రీ మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో అర్చకుడిగా నియమితులైన నరగిరినాధుని నవీన్

చిలుకూరు :-జూలై 17(మీడియా టుడే )



తెలంగాణ రాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన అర్చక పరీక్షలో చిలుకూరు మండల లోని బేతవోలు గ్రామం అర్చకుడు అయినా నరగిరినాధుని నవీన్ ఎంపిక అయినాడు ఇట్టి సందర్భంగా దేవాదాయ శాఖ అధికారుల చేతులమీదుగా ఎంపిక పత్రాన్ని స్వీకరించి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నిత్యం దేవుని సేవలో అందుబాటులో ఉంటానని భక్తులకు మరియు దేవస్థాన కమిటీకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొనడం జరిగింది

# ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎన్నికలు

చిలుకూరు :-జూలై 17(మీడియా టుడే )



చిలుకూరు మండలంలో గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థి నాయకుల ఎన్నికలు ఘనంగా జూలై 17న పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యతను పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాల స్థాయిలో స్కూల్ లీడర్ (హెడ్ బాయ్ & హెడ్ గర్ల్ ), డిప్యూటీ స్కూల్ లీడర్ ఎన్నికలను దేశ, రాష్ట్ర ఎన్నికల విధానాన్ని అనుసరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేసి, ఎన్నికల కమిషన్ విధానాలను ప్రతిబింబించేలా ఓటరు జాబితాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ అధికారులు మరియు ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. విద్యార్థులు తమ పేరు, రోల్ నంబర్ ఆధారంగా క్రమశిక్షణతో వరుసలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ నాయకులను తామే ఎన్నుకునే అవకాశం లభించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ పత్రాలను ఉపాధ్యాయులు, విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో లెక్కించి ఫలితాలను ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ, "విద్యార్థులకు చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు విలువ, నిజాయితీ గల నాయకులను ఎన్నుకునే బాధ్యతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరం. ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయి" అని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలలో:ఎస్. యోగేశ్వంత్ (9వ తరగతి) -- హెడ్ బాయ్‌గాసబీహా (8వ తరగతి) -- హెడ్ గర్ల్‌గాకె. రేవంత్ కుమార్ (8వ తరగతి) -- డిప్యూటీ హెడ్ బాయ్‌గాకె. నమ్రత (8వ తరగతి) -- డిప్యూటీ హెడ్ గర్ల్‌గాఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ పట్టేటి రాజశేఖర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడంలో ఈ ఎన్నికలు ఆదర్శప్రాయంగా నిలిచాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# టీడీపీకార్యకర్తనుపరామర్శించిన తెలుగుదేశంపార్టీ జాతీయ మహిళా నేత -ప్రొఫెసర్ జ్యోత్స్న

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



ఇల్లందు నియోజకవర్గ 1వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాసాని నాగేశ్వరరావు, ఇటీవల ముదిగొండ దగ్గర ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో ఖమ్మంలోని మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం విధితమే ఆ విషయం తెలుసుకొని తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న శుక్రవారం వారిని పరామర్శించారు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ అండగా ఉంటుందని అన్నారు, అలాగే ఖమ్మం నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు బైరు అప్పారావు, ప్రమాదవశాత్తు కాలు విరిగింది, వారిని కూడా పరామర్శించారు. మనోధైర్యం నింపారు, అనంతరం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం భక్తిశ్రద్ధలతో ఖమ్మంలోని నరసింహ స్వామి ఆలయం వద్ద పూజ కార్యక్రమాలు చేయించి హైదరాబాద్ కు కారులో వెనుతిరిగారు, తెలంగాణ ఆదిబిడ్డ మహిళా నేత కు ఖమ్మం జిల్లా నాయకులు ఘనస్వాగతం పలికారు, వీరిలో కేతినేని హరీష్, వడ్డే విజయ్,గుత్తా సీతయ్య, ఆర్ ఎం వరలక్ష్మి, రామయ్య, ఇల్లందు నేతలు ముద్రగడ వంశీ, రమేష్ బాబు, నవీన్, చలసాని రూప్సీ, పోటు సరస్వతి, రాటకొండ పావని, చుండూరు రాజరాజేశ్వరి, కోనేరు రాణి, మందపల్లి రజని, మేకల సత్యవతి, కామ అనిత తాడిశెట్టి స్వాతి రంగిశెట్టి మంగమ్మ, పెనుగొండ ఉపేందర్, వక్కంతుల వంశీ, కూచిపూడి జై, నాగండ్ల లక్ష్మణ్, గుండెపిన్ని నాగేశ్వరరావు, బోయిన వెంకన్న, కాసాని బ్రహ్మం, తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- సరూర్‌నగర్ సభ సన్నాహక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

- ఉప్పల్ నియోజకవర్గం నుంచి భారీగా యువత, విద్యార్థులు పాల్గొనాలని పిలుపు

ఉప్పల్, జూలై 17 (మీడియా టుడే ప్రతినిధి):



రేపు సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు డాక్టర్ ఏఎస్‌రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "యూత్ డిక్లరేషన్" పేరుతో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, తమ హక్కుల సాధన కోసం యువ సంగ్రామ సదస్సుకు యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువత ఒక్కటై తమ గొంతును వినిపించే వేదికగా ఈ సభ నిలుస్తుందని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, యువత, విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ కొండపోచమ్మ
# సాగర్ రిజర్వాయర్లలో వెంటనే నీళ్లు నింపాలి

-సాగునీరు మా హక్కు సాధించేదాకా పోరాటం చేస్తాం - కాళేశ్వరం జలాలు సముద్రం,పాలవుతున్నాయి రైతులను ఆదుకోండి

గోదావరి జలాలతో రిజర్వాయర్లు నింపని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం- కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం

కాళేశ్వరం సజీవంగా ఉంది. రేవంత్ తప్పుడు ప్రచారం మానుకోవాలి - కేసీఆర్ హయాంలో కలకలాడిన రిజర్వాయర్లు ఇప్పుడు బోసిపోయాయి

నీళ్లు లేక అల్లాడుతున్న రైతులు - కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్ర - సముద్రం పాలు చేస్తున్న గోదావరి జలాలు

-గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



మర్కూక్ జూలై 17(మీడియా టు డే )

మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో వెంటనే నీళ్లు నింపాలని,కాళేశ్వరం కన్నేపల్లి వద్ద బాహుబలి పంపులను వెంటనే స్టార్ట్ చేసి మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ రంగనాయక సాగర్ లాంటి రిజర్వాయర్లలో ప్రాజెక్టులలో గోదావరి జలాలను నింపి రిజర్వాయర్ల కింద ఉన్న కెనాల్స్,హల్దీ వాగు కుడవెల్లివాగు,సంగారెడ్డి కెనాల్,కామారెడ్డి కెనాల్ బస్వాపూర్ కెనాల్ లోకి సాగునీరును విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కొండపోచమ్మ సాగర్ వద్ద శుక్రవారం రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో నిరసన కార్యక్రమం,మహా ధర్నా నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాళేశ్వరం ,రంగనాయక సాగర్,మల్లన్న సాగం ,కొండపోచమ్మ సాగర్ లాంటి అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేసి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మండుటెండలో సైతం రైతుల పొలాలకు గోదావరి జలాలను పారించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అని,గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రశంసించారు. కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించి ఇదిగో కాళేశ్వరం,ఇదిగో కొండపోచమ్మ సాగర్ లో కాళేశ్వరం జలాలు అని కాళేశ్వరం ప్రాజెక్టు సజీవంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి మీడియా ముఖంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రభుత్వ హయాంలో ఎవరిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కోటి 50 లక్షల ఎకరాల మాగాణిగా చేసి రైతును రారాజుగా చేయడానికి అహర్నిశలు కష్టపడ్డారని కొనియాడారు. రాష్ట్రంలో కాళేశ్వరం రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లాంటి అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేసి రాష్ట్ర రైతాంగానికి మండుటలో సైతం సాగునీరు అందించిన ఘనత గత ప్రభుత్వానిదని గత ప్రభుత్వం మీద బురద జల్లడం మానేసి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి సాధించాలని హితవు ఇచ్చారు. ప్రతిరోజు లక్షల క్యూసెక్కుల గోదావరి జలాలు సముద్రం పాలవుతున్న రైతులకు సాగునీరు అందించకుండా నిర్లక్ష్యం చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ,సుండిళ్ల,అన్నారం బ్యారేజ్ లోంచి ఎల్లంపల్లి,మిడ్ మానేరు,రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ వరకు నీటిని తరలించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వంలో జలకలతో కలకలాడిన రిజర్వాయర్లు నేడు నీటి కొరతతో ఎడారులుగా మారి వెలవెల బోతున్నాయని,దీంతో యాసంగి వానకాలం పంటలకు సాగునీరు అందక రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సాగునీరు మా హక్కు అని సాధించేవరకు పోరాటం ఆగదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త,గజ్వేల్ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ శ్రీనివాస్,కొండపాక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్,మర్కూక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్మకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య,మర్కూక్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య,మండల సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శి కవిత రామ్మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్,సర్పంచులు బుల్లె రాణి మల్లేశం, నరిగె సత్తెమ్మ రమేష్,భవాని బాలకృష్ణ,బాల్ నర్సయ్య, ఉపసర్పంచ్లు రామ్ రెడ్డి,శ్రీకాంత్,జుట్టు సుధాకర్,మాజీ సర్పంచ్ లు వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వివిధ గ్రామాల అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి 10 సం. జైలు శిక్ష

-పదివేల జరిమానా, పోలీస్ కమీషనర్ వెల్లడి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 17 :** మెండోరా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. పదివేల జరిమానా విధిస్తూ నిజామాబాద్ 1వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది. కేసు వివరాల ప్రకారం మెండోరా మండలం దూదగాన్ గ్రామానికి చెందిన ఫిర్యాదిదారు భాగ్యవతి నివాసానికి ఎదురుగా నిందితుడు బుచ్చన్న ఇంటి ముందు ఉన్న వేపచెట్టు విషయంలో గత నాలుగు సంవత్సరాలుగా వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో 2 జూన్ 2022 న ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఫిర్యాదిదారి కుమారుడు వసంత్‌తో నిందితుడు గొడవకు దిగాడు చంపాలనే ఉద్దేశంతో అతని తలను పట్టుకుని గోడకు మూడుసార్లు బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆ గాయాలకు చికిత్స పొందుతూ బాధితుడు మరణించాడు అంత్యక్రియల అనంతరం బంధువులు జరిగిన విషయాన్ని తెలుసుకొని అదే రోజు మెండోరా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ గోవర్ధన్ రెడ్డి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి, సమగ్ర ఆధారాలను సేకరించి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా నేరం రుజువైంది. 1వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు, నిజామాబాద్ హరీష్ సమర్థవంతంగా వాదనలు విని వాటిని పరిగణనలోకి తీసుకొని నేరము రుజువయినందున నిందితుడు బుచ్చన్నకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. పదివేల జరిమానా, చెల్లించాలని చెల్లించని పక్షంలో మరో మూడు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసులో నేరస్తుడికి శిక్ష పడడానికి కృషి చేసినటువంటి బి. గోవర్ధన్ రెడ్డి, సిఐ ఆర్మూర్ రూరల్ అప్పటి జాన్ రెడ్డి,



ఆర్మూర్ రూరల్ సి.ఐ ఇప్పటి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. నర్సింహా రెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ గోవింద్ ఎస్సై, సిహెచ్ మురళి ధర్ రాజు ఏఎస్ఐ, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ఎం. విషన్ గౌడ్ కానిస్టేబుల్ 858, ఎన్. లక్ష్మణ్ కానిస్టేబుల్ 2065, ఎస్. రాజు కానిస్టేబుల్ 1825 లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందిస్తూ ప్రశంసించడం జరిగింది.

# పూడూరు మండల గ్రామాల్లో రోడ్ల ఆక్రమణలు తొలగించాలి

- గ్రామస్థుల విజ్ఞప్తి



వికారాబాద్ మీడియా టుడే జూలై 17:-

వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ రహదారులు, గ్రామపంచాయతీ రోడ్లు అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయని గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వ్యక్తులు రోడ్ల సరిహద్దులను దాటి ఇళ్ల నిర్మాణాలు, ప్రహరీ గోడలు, మెట్లు, ర్యాంపులు, షెడ్లు, పశువుల కొట్టాలు, ప్రహరీ గోడలు నిర్మించడం వల్ల గ్రామాల్లోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు క్రమంగా ఇరుకుగా మారుతున్నాయని స్థానికులు తెలిపారు. దీంతో ప్రజలు నిత్యం రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో రహదారులు ఇరుకుగా మారడంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు, వ్యవసాయ వాహనాలు సైతం సులభంగా వెళ్లలేని పరిస్థితి నెలకొంటోందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. రెండు వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు ఒకదానికి ఒకటి దారి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, దీంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, పోలీసు వాహనాలు, విద్యుత్ శాఖ, తాగునీటి శాఖ వాహనాలు గ్రామాల్లోకి వెళ్లేందుకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే ఈ ఆక్రమణలు ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు, గ్రామపంచాయతీ రోడ్లు ప్రజలందరి వినియోగం కోసం ఉన్నాయని, వాటిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించడం వల్ల గ్రామాభివృద్ధి పనులు కూడా దెబ్బతింటున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. రోడ్ల వెడల్పు తగ్గిపోవడం వల్ల భవిష్యత్తులో డ్రైనేజీ, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులకు కూడా ఆటంకం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ శాఖ, గ్రామపంచాయతీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సంయుక్తంగా పూడూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రభుత్వ రోడ్లపై జరిగిన అక్రమ ఆక్రమణలను గుర్తించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ప్రహరీ గోడలు, మెట్లు, షెడ్లు తదితర నిర్మాణాలను తొలగించి రహదారులను ప్రజల వినియోగానికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ప్రభుత్వ రహదారులు, గ్రామపంచాయతీ స్థలాలపై ఎలాంటి కొత్త ఆక్రమణలు జరగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా, సురక్షితమైన రవాణా సౌకర్యాలు కల్పించేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకై పోరు చేస్తాం

జూలై17 మీడియా టుడే, మిర్యాలగూడ:

బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయకపోతే పోరు చేస్తామని మిర్యాలగూడలో విద్యార్థుల సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ విద్యార్థులను చిత్ర హింసలకు గురి చేస్తున్న ప్రభుత్వం దాదాపు 8 వేల కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు బకాయిలు ఉండడం వలన 14 లక్షల మంది విద్యార్థుల చదువులు ఆగమవుతున్నాయని ఆయన అన్నారు ప్రభుత్వం పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్లను ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల



చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉన్నత చదువులకు వెళ్లేందుకు కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్ ఇవ్వడం లేదని ఆయన అన్నారు ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయని ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకునే అవకాశం ఉంటుంది .ఆనాటి ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అద్భుతంగా అమలు జరిగేలా చూస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఎత్తివేసే కుట్ర చేస్తుంది ఒకవైపు బీసీ లకు 10,000 ర్యాంకు నిబంధన అని పెట్టి ఇంజనీరింగ్ విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ ఉన్నారు మరోపక్క ఇతర కోర్సులు చదివే విద్యార్థులకు మూడు సంవత్సరాల నుంచి ఫీజు బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తుండడంతో విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో కూలి పనులు చేసుకునే పరిస్థితి మన తెలంగాణలో ఏర్పడిందని ఆయన అన్నారు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఇక పోరుబాట తప్పదని ఆయన హెచ్చరించారు వేము చేసే ఉద్యమానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కు నాగేశ్వరరావు, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ సిద్దం రాజు, బీసీ యువజన సంఘం నియోజకవర్గ నాయకులు మునగల శైలేందర్, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి పట్టేటి రమేష్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు ఉపేందర్, రమేష్, రాజు, శంకర్, నీలిమ, ఉమా, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు ధర్నా చౌక్‌లో "ఫీజు రీయింబర్స్ మెంట్" కార్యక్రమం లో విద్యార్థుల రణభేరి

### బీజేపీ నాయకులతో కలిసి బోధన్ నియోజకవర్గ మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు



**మీడియా టుడే : నిజామాబాద్ జిల్లా: బోధన్ మండలం: (జులై 17 ) :**
తెలంగాణ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇందూరు ధర్నా చౌక్‌లో విద్యార్థుల నిర్వహించిన రణభేరి కార్యక్రమం లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి మోహన్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్ రావు గార్లతో పాటు బోధన్ నియోజకవర్గ మండల అధ్యక్షులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆలస్యం వల్ల పేద విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

## ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ బీఎల్‌ఏలు కృషి చేయాలి

### జగిత్యాల డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య

**జగిత్యాల మీడియా టుడే- జూలై 17**



రాజ్యాంగం కల్పించిన విలువైన ఓటు హక్కును అర్హులైన ప్రతి పౌరుడు పొందాల్సిన అవసరం ఉందని, ఓటు హక్కు పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య అన్నారు. శుక్రవారం జగిత్యాల మండలంలోని పోలాస గ్రామములో పర్యటించిన ఆయన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఏలు, పార్టీ నాయకులతో మాట్లాడి ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు. ఓటు హక్కుకు అర్హులైన వారు జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందుబాటులో ఉండాలని, రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, బీఎల్‌ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ములుగు నూతన ఎస్ఐ వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్



**ములుగు, మల్లంపల్లి (మీడియా టుడే )జూలై 17**
ములుగు పోలీస్ స్టేషన్‌కు నూతనంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ఐ)గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ గారిని భారతీయ జనతా పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షులు శ్రీ బైకాని మహేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ గారు ములుగు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి గౌడ్, కొండ యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి ఎండిగ రాజు, రాగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారురాలికి ఎల్ఓసీ అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే

- డా. ఏఎస్‌రావు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ
- అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి
- ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వెల్లడి



**ఉప్పల్, జూలై 17 (మీడియా టుడే ప్రతినిధి):** డా. ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లబ్ధిదారురాలికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) మంజూరు పత్రాన్ని అందజేశారు. రామనాపురం కాలనీ, వీధి నంబర్--4కు చెందిన అల్లం జేత్రూతకు ఎల్ఓసీ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అవసరమైన సమయంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 17 :**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మొదట పరిశీలించారు. తర్వాత చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి , ఉల్లంపల్లి గ్రామాల్లో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం 7 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల తహసీల్దారులు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయం--2027 ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

**జూలై 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి.**

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా జులై17(మీడియా టుడే)**
ప్రతిభావంతులైన గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయాలలో 2027--28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష కు అర్హులైన విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ జూలై 31, 2026 కాగా, ప్రవేశ పరీక్ష నవంబర్ 28, 2026 శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హతలు 2026--27 విద్యా సంవత్సరంలో ములుగు జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అభ్యర్థులు 01-05-2015 నుండి 31-07-2017 మధ్య జన్మించి ఉండాలన్నారు. 3వ, 4వ తరగతులను ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో పూర్తిచేసి ఉండాలని పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాలు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రతిష్ఠాత్మక నివాస పాఠశాలలని, 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు పూర్తిగా ఉచిత విద్య అందిస్తాయని తెలిపారు. విద్యార్థులకు వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం తదితర సౌకర్యాలన్నీ ఉచితంగా కల్పించబడతాయని, సీబీఎస్ఈ విధానంలో ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన జరుగుతుందని వివరించారు. విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విద్య, పోటీ పరీక్షల దిశగా ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే నిర్వహించబడుతుందని, ఎలాంటి దరఖాస్తు రుసుము లేదని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకునే సమయంలో విద్యార్థి ఫోటో, సంతకం, ఆధార్, జనన ధ్రువీకరణ పత్రం, చదువుతున్న పాఠశాల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రం, వికలాంగుల ధ్రువీకరణ పత్రం, అలాగే అపర్ ఐడి, పెన్ ఐడి వంటి అవసరమైన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం, పట్టణ ప్రాంత విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించబడతాయని, అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, బాలికలు, దివ్యాంగులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు అమలులో ఉంటాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూలై 31లోగా అధికారిక వెబ్‌సైట్ హ్ట్టప్స్://ఉఉఉ.నవొదయ.గొవ.ఇన లేదా హ్ట్టప్స్://చ్బ్సెఇత్.కొఔ.గొవ.ఇన/ఇన ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ సమాచారాన్ని చేరవేసి, దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకుని జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రోగాలు రాకుండా ముందస్తు జాగ్రత్త

### ముళ్ళకట్టలో 'ఫ్రైడే - డ్రై డే' అవగాహన కార్యక్రమం

### ములుగు జిల్లా ఏటూరునాగారం



**ముళ్ళకట్ట జులై17(మీడియా టుడే)**
వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ, సీజనల్ వ్యాధులు మరియు దోమల విజృంభణను అరికట్టడానికి ముళ్ళకట్ట గ్రామ పంచాయితీ ఒక అద్భుతమైన ముందస్తు చర్యకు శ్రీకారం చుట్టింది. గ్రామంలో శుక్రవారం 'ఫ్రైడే – డ్రై డే' కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అవగాహన:గ్రామ పంచాయితీ సర్పంచ్ ఈసం జనార్ధన్ గారు మరియు పంచాయతీ కార్యదర్శి మండపు నారాయణ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, సిబ్బందితో కలిసి ప్రతి ఇంటినీ సందర్శించారు. ఇళ్ల పరిసరాల్లో ఉపయోగం లేకుండా పడేసిన డ్రమ్ములు, పాత గోలెంలు, టైర్లు మరియు ప్లాస్టిక్ డబ్బాలలో నిల్వ ఉన్న మురికి నీటిని (వేస్ట్ వాటర్) స్వయంగా పారబోయించారు. వర్షపు నీరు మళ్లీ చేరకుండా ఆయా పాత్రలను బోర్లించి ఉంచాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నిల్వ నీటిలోనే డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక రోగాలను వ్యాప్తి చేసే దోమలు గుడ్లు పెడతాయని, కాబట్టి పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని వారు ఈ సందర్భంగా వివరించారు. అధికారుల సమిష్టి కృషి:ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్, కార్యదర్శి గారితో పాటు ఆశా వర్కర్ సోనప సరిత గారు, అంగన్‌వాడీ టీచర్ సుమలత గారు చురుగ్గా పాల్గొన్నారు. ప్రజలకు రోగాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో క్షేత్రస్థాయిలో వివరించి చెప్పారు. గ్రామస్తుల హర్షం:వర్షాకాలం ప్రారంభంలోనే ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఈ విధమైన మంచి నిర్ణయం తీసుకున్న గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి గారిపై ముళ్ళకట్ట గ్రామ ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇలాంటి ముందస్తు జాగ్రత్తల వల్ల గ్రామం ఆరోగ్యవంతంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్ఐఆర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఏటూరునాగారం తహశీల్దార్ జగదీష్, సర్పంచ్ శ్రీలత

**ములుగు జిల్లా ఏటూరునాగారం జులై17(మీడియా టుడే)**
కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ(ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని తహశీల్దార్ జగదీష్, సర్పంచ్ కాకులమర్రి శ్రీలత పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని 4వ వార్డు పరిధిలోని పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను వారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో డెత్ (మరణించిన వారు), డబుల్ (రెండు చోట్ల ఓటు ఉన్నవారు) ఓట్లను గుర్తించి పూర్తిగా తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామాల్లో పర్యటించే బీఎల్వోలు బీఎల్‌ఏలు ఓటర్లకు వచ్చే అన్ని రకాల అనుమానాలను నివృత్తి చేస్తారని, ఫారాలను ఏ విధంగా నింపాలో వివరిస్తారని తెలిపారు. ఈ ఎస్ఐఆర్ ఫామ్‌ల స్వీకరణ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించినప్పటికీ, ఆన్‌లైన్ చేసే ప్రక్రియను వేగవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు ఈనెల 20వ తేదీ లోపే తమ ఫారాలను అందజేయాలని కోరారు. ఇప్పటివరకు ఫారాలు అందని వారు లేదా ఇతర



సమాచారం కావాల్సిన వారు వెంటనే తమ పరిధిలోని బీఎల్వోలను గానీ, స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని గానీ సంప్రదించవచ్చన్నారు. ఇప్పటికే బీఎల్వోలు దాదాపు అన్ని ప్రాంతాలను కవర్ చేశారని, ఒకవేళ ఇంకా ఎవరికైనా ఫారాలు అందకపోతే గ్రామ పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చక్రవర్తి, వార్డు సభ్యులు కొండాయి చిన్ని, రాజు, జనార్ధన్, గోపి, బీఎల్వో శ్రీలత, బీఆర్ఎస్ నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు

# ఏటూరునాగారం నూతన సీఐ సూర్య ప్రతాప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ములుగు జిల్లా ఏటూరునాగారం జులై17(మీడియా టుడే)

ఏటూరునాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జోడి సూర్య ప్రతాప్ గారిని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సీఐ గారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు మాట్లాడుతూ.. ఏటూరునాగారం ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణలో మరియు ప్రజల భద్రతను పర్యవేక్షించడంలో నూతన సీఐ గారు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. అలాగే రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రజలందరికీ అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ యంత్రాంగం నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఈ ప్రాంత ప్రశాంతతకు, సమగ్ర అభివృద్ధికి మరియు శాంతి భద్రతలను కాపాడడంలో అందరం కలిసికట్టుగా పోలీస్ శాఖకు సహకరించుకుందామని లక్ష్మణ్ బాబు గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం

## - ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

ములుగు బండారుపల్లి జులై17(మీడియా టుడే)



ములుగు:ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన సలువాల వనమాల (52) అనే మహిళ మంగళవారం ఉదయం 10:00 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె మతిస్థిమితం సరిగ్గా లేకపోవడం వల్ల దారి తప్పిపోయే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదృశ్యమైన మహిళ వివరాలు:పేరు: సలువాల వనమాలవయస్సు: 52 సంవత్సరాలుగ్రామం: బండారుపల్లి, ములుగు మండలంగుర్తుపట్టడానికి: ఫొటోలో ఉన్నట్లుగా ఆకుపచ్చ రంగు బ్లౌజ్, మెరూన్ రంగు చీర ధరించి ఉన్నారు.ఈ మహిళ ఎవరికైనా ఎక్కడైనా కనిపిస్తే లేదా ఆమెకు సంబంధించిన ఎలాంటి సమాచారం లభించినా వెంటనే కింద పేర్కొన్న ఫోన్ నంబర్లకు సంప్రదించి సమాచారం అందించాల్సిందిగా కుటుంబ సభ్యులు చేతులు జోడించి వేడుకుంటున్నారు.సంప్రదించవలసినఫోన్ నంబర్లు:9908459691 9912586668

# ఎస్ఐఆర్ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

- చర్లపల్లి డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై అవగాహన
- గడువులోగా ఓటరు వివరాలు సరిచేసుకోవాలని సూచన
- ప్రతి కుటుంబానికి చేరువగా ప్రచార రథం సేవలు




ఉప్పల్, జూలై 17 (మీడియా టుడే ప్రతినిధి):

చర్లపల్లి డివిజన్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ ప్రచార రథాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. పేరు నమోదు, మార్పులు, చిరునామా సవరణలు, తొలగింపులు వంటి సేవలను గడువులోగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటు హక్కును పరిరక్షించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రచార రథం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని చేరుకుని ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ ప్రచార రథం పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆనంద్

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: జులై 17



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఆనంద్ సఫిల్‌గూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఓపీ రిజిస్టర్, ప్రయోగశాల (ల్యాబ్) రిజిస్టర్‌లను పరిశీలించి నమోదులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసి, మందుల నిల్వలు, బఫర్ స్టాక్ పరిస్థితిని పరిశీలించారు. ముఖ్యంగా గడువు సమీపిస్తున్న మందులను గుర్తించి, వాటి వినియోగం మరియు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.మాతా–శిశు ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని, గర్భిణీల నమోదు, ప్రసవానంతర సేవలు, శిశు టీకాల కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు క్షయవ్యాధి కేసులను గుర్తించడం, చికిత్సలో ఉన్న రోగులను నిరంతరం అనుసరించడం, వారికి అందజేయాల్సిన డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షయవ్యాధి నిర్మూలన లక్ష్య సాధనకు క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు.ఈ తనిఖీలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 30వ వార్డులో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

## --ఆదిలాలాబాద్ ఏఎంసీ చైర్మన్ బోరాంచు శ్రీకాంత్ రెడ్డి



మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 17

ఆదిలాలాబాద్ పట్టణంలోని 30వ వార్డు పరిధిలో గల 184, 185, 186 పోలింగ్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన( ఎస్ ఐ ఆర్ ) ఓటరు సవరణ ప్రక్రియ కార్యక్రమంలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ వార్డు పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు, స్థానిక ప్రతినిధులకు సూచించారు. ఇంకా ఎవరైనా ఓటు హక్కు పొందకుండా మిగిలి ఉంటే, బూత్ స్థాయి అధికారులు బీఎల్ వో మరియు ఏజెంట్లు సమన్వయంతో వారి వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ప్రెసిడెంట్ ఎస్.కె. ఫహీమ్, హస్సన్ ఖాన్, మునవర్ బేగం, ఎస్ కె అలీమ్, బూత్ లెవెల్ అధికారులు బీఎల్ వో లు, బూత్ లెవెల్ ఏజెంట్లు , స్థానిక నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఎఫ్‌సీఓ ఎరువుల నాణ్యత పరీక్షా ప్రయోగశాలకు NABL గుర్తింపు

మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 17

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరో ప్రతిష్ఠాత్మక విజయాన్ని సాధించింది. రాజేంద్రనగర్‌లోని ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు (ఖీవతీఅశ్రీఅఓవతీ జశీశ్‌తీశ్రీ ూతీఎవతీ--ఖీజూ) ప్రయోగశాలకు నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ (చీూదీూ) గుర్తింపు లభించింది. ఈ గుర్తింపుతో ప్రయోగశాల అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తోందని అధికారికంగా ధృవీకరించబడింది. దీనివల్ల రైతులకు అందుతున్న ఎరువుల నాణ్యత పరీక్షలు మరింత ఖచ్చితత్వంతో, విశ్వసనీయంగా నిర్వహించబడనున్నాయి.రాజేంద్రనగర్ ఎఫ్‌సీఓ ప్రయోగశాల ×ూ/×జుజ 17025:2017 ప్రమాణాలను విజయవంతంగా అమలు చేసి, ఎరువుల రసాయన విశ్లేషణలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన సాంకేతిక సామర్థ్యాన్ని నిరూపించింది.తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న తొమ్మిది నాణ్యత నియంత్రణ ప్రయోగశాలలు (ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు)లో రాజేంద్రనగర్ ఎఫ్‌సీఓ ప్రయోగశాలే తొలిసారిగా చీూదీూ గుర్తింపు పొందిన ప్రయోగశాలగా నిలిచింది. ఈ ప్రయోగశాలలో ప్రస్తుతం మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ (వీశ్రీ), సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ూూ -- పౌడర్ మరియు గ్రాన్యులర్) ఎరువుల నాణ్యత పరీక్షలకు చీూదీూ గుర్తింపు లభించింది.ఈ గుర్తింపు తెలంగాణ ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖకు గర్వకారణం. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఇది మరింత బలాన్ని చేకూరుస్తుంది. అలాగే ఎరువుల నాణ్యతపై రైతుల్లో విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, రాష్ట్రంలో నాణ్యత నియంత్రణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడంలో ఈ గుర్తింపు కీలక పాత్ర పోషించనుంది.రాజేంద్రనగర్ ఎఫ్‌సీఓ ప్రయోగశాలకు లభించిన చీూదీూ గుర్తింపు రాష్ట్రంలోని ఇతర వ్యవసాయ నాణ్యత నియంత్రణ ప్రయోగశాలలకు కూడా దశలవారీగా చీూదీూ గుర్తింపు కల్పించే ప్రక్రియకు నాంది పలికింది. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ ప్రయోగశాలలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం ద్వారా నాణ్యమైన వ్యవసాయ సేవలను రైతులకు అందించడం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయాన్ని ఈ ఘనత మరోసారి చాటిచెబుతోంది.ఈ సందర్భంగా చీూదీూ గుర్తింపు పత్రం గురించి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వివరించారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా చీూదీూ గుర్తింపు పత్రాన్ని వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సురేంద్ర మోహన్, ఐఏఎస్, వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి, ఐఏఎస్,



మరియు వ్యవసాయ శాఖ అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాజేంద్రనగర్ ఎఫ్‌సీఓ ప్రయోగశాలకు చీూదీూ గుర్తింపు లభించడం రాష్ట్ర వ్యవసాయ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందేలా నాణ్యత నియంత్రణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, రాష్ట్రంలోని ఇతర వ్యవసాయ నాణ్యత నియంత్రణ ప్రయోగశాలలకు కూడా దశలవారీగా చీూదీూ గుర్తింపు పొందేలా అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు.డా. బి. గోపి, ఐ.ఏ.ఎస్‌సంచాలకులు, వ్యవసాయ శాఖతెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్

# అనుసూయ పవార్ నగర్ పాఠశాలకు అదనపు స్థలం కేటాయించాలని వినతి

## - తరగతి గదుల కొరతతో ఇబ్బందులు మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వినతిపత్రం అందచేసిన ఉపాధ్యాయులు.



భైంసా జూలై 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి భైంసా పట్టణంలోని అనుసూయ పవార్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సుమారు 400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తగినంత తరగతి గదులు లేకపోవడంతో బోధన నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒకే గదిలో రెండు తరగతులను నిర్వహించాల్సిన పరిస్థితులు ఏర్పడటంతో విద్యార్థుల అభ్యాసంపై ప్రభావం పడుతోందని పాఠశాల యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేసింది.పాఠశాలకు ఆనుకుని ఉన్న మున్సిపల్ పార్క్‌లో కొంత ఖాళీ స్థలం అందుబాటులో ఉందని, ఆ స్థలాన్ని పాఠశాలకు కేటాయిస్తే అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రభుత్వాన్ని కోరే అవకాశం ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. దీంతో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు భవిష్యత్తులో అవసరమైన మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయవచ్చని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత వార్డు కౌన్సలర్ సోన్కాంబ్లే అమోల్ కలిసి భైంసా మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి, మున్సిపల్ కమిషనర్ లింగన్నను కలిసి వినతిపత్రం సమర్పించారు. పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పార్క్‌లోని కొంత స్థలాన్ని విద్యాసంస్థకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించాలని స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు కూడా కోరుతున్నారు. పాఠశాలకు అదనపు స్థలం కేటాయిస్తే ప్రభుత్వం నుంచి నిధులు సాధించి కొత్త భవనం నిర్మించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే అవకాశాలు మెరుగుపడతాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# జులై 18న ప్రత్యేక లోక్ అదాలత్

## జిల్లా న్యాయ సేవా సంస్థ ఖమ్మం

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

మిషన్ బాల సురక్ష -- శిక్షా ప్లాన్--2026 మరియు నాల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ టూ చిల్డ్రన్ అండ్ థెయర్ ప్రొటెక్షన్ స్కీం , 2015 అమలులో భాగంగా జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ), ఖమ్మం కార్యదర్శి పి. దేవి మనసా దానవాయిగూడెంలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా "విద్య హక్కు -- విద్యార్థుల బాధ్యతలు" అంశంపై మాట్లాడుతూ, పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, 2009 గురించి వివరించారు. విద్య ప్రతి చిన్నారి హక్కు అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవచ్చని తెలిపారు.విద్య యొక్క ప్రాముఖ్యత, నిర్బంధ విద్య, మొదటి తరం విద్యార్థులకు ప్రేరణ, తల్లిదండ్రుల పాత్ర, రెసిడెన్షియల్ పాఠశాలల్లో యోగా, విద్యార్థుల బాధ్యతలు మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.అలాగే, నాల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ టూ చిల్డ్రన్ అండ్ థెయర్ ప్రొటెక్షన్ స్కీం , 2015 ద్వారా పిల్లలకు ఉచిత న్యాయ సహాయం, రక్షణ మరియు వారి హక్కుల పరిరక్షణకు జిల్లా న్యాయ సేవా సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వివరించారు.




# తుఫాన్ డి.ఎస్.పి ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 17



మెదక్ జిల్లా నార్సింగి మండలం జప్తి శివనూర్ సరోజినీ నగర్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారంతో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం తెల్లవారుజాము నుంచే కార్డన్ సెర్చ్ నిర్వహించారు.ఈ తనిఖీల్లో బయట ప్రాంతాల నుంచి వచ్చిన 15 మంది మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అనంతరం వారిని సంబంధిత నిబంధనల ప్రకారం తదుపరి చర్యల కోసం తరలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, వ్యభిచారం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. అలాంటి కార్యకలాపాల్లో ఉన్నవారు వాటి నుంచి బయటకు వచ్చి గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. పునరావాసం కోసం అవసరమైన సహాయం, సదుపాయాలు కల్పించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉన్న ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ హామీ ఇచ్చారు. పోలీసులు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు.

# ఈనెల 26న తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టి సి ఏ) -- అండర్-16 డ అండర్-19) జిల్లా జట్ల ఎంపికలు.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 17):

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టి సి ఏ) ఆధ్వర్యంలో అండర్–16 బాలురు, అండర్–19 బాలురు మరియు అండర్–19 బాలికల నాగర్ కర్నూల్ జిల్లా జట్ల ఎంపికలు క్రింది వివరాల ప్రకారం నిర్వహించబడనున్నాయి.నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన అర్హత కలిగిన అండర్–16 బాలురు, అండర్–19 బాలురు మరియు అండర్–19 బాలికలు ఈ ఎంపికల్లో పాల్గొనవలసిందిగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆహ్వానిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 20న అచ్చంపేట, మైదానం, ఏ ఆర్ ఎం క్రికెట్ అకాడమీ,జిల్లా, నాగర్ కర్నూల్ఆటగాళ్లు ఉదయం ా7:00ూవీ గంటలకు ఏ ఆర్ ఎం.క్రికెట్ అకాడమీ,మైదానంలో హాజరై, ఎం ఎన్ గౌడ్ జావీద్నిఫోన్:9640360361,99859 11236 సంప్రదించాలని,అండర్–16 మరియు అండర్–19బాలుర అంతర్–జిల్లా టోర్నమెంట్ వచ్చే నెలల్లోనే ప్రారంభమవుతుందని. అండర్–19 బాలికల జిల్లా జట్టు ఎంపికలు కూడా ఇదే తేదీన, ఇదే వేదికలో నిర్వహించబడతాయని. కాబట్టి సంబంధిత వయోపరిమితికి చెందిన అర్హత కలిగిన బాలికలు కూడా నిర్ణీత తేదీ, సమయానికి


అదే వేదికలో హాజరై జిల్లా జట్టు ఎంపికల్లో పాల్గొనవలసిందిగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా వారు కోరారు.

## వాల్మీకి ఆవాసంలో ఉచిత ఆరోగ్య శిబిరం..





జగిత్యాల మీడియా టుడే- జూలై 17.. సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగిత్యాల ధరూర్ క్యాంపు లోని వాల్మీకి ఆవాసంలో శుక్రవారం విద్యార్థులకు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గుండేటి అర్జున్, చర్మవ్యాధుల నిపుణులు డా. ఎనగందుల నరేష్ ఆవాసం పూర్వ విద్యార్థి డా. నరేంద్ర (అనస్తీసియా ) దంత వైద్య నిపుణులుడా. బాశెట్టి హర్షవర్ధన్ ఆర్.ఎం.పి, పిఎంపీల సంఘం బాధ్యులు డాక్టర్ ధనుంజయ, డాక్టర్ గోపాల చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో విద్యార్థుల ఎత్తు బరువు కొలిచి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, మంచి ఆహార అలవాట్లు, ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎలా జాగ్రత్త పడాలో విద్యార్థులకు వివరించారు. ఆవాస విద్యార్థుల కోసం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేసిన వైద్యులకు ఆవాస నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాస కార్యదర్శి మదన్ మోహన్ రావు, సభ్యులు డాక్టర్ ధనుంజయ, అశోక్ రావు, వెంకటేశ్వరరావు ఆవాస ప్రముఖ మల్లేశం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కావాలనే కలకు తొలి అడుగు.
## నీట్‌లో సాయి తేజ విజయం



కుంటాల జులై 17 మీడియా టుడే జిల్లా ప్రతినిధి: మండలం లోని లింబా(బీ) గ్రామానికి చెందిన మచ్చుల మచ్చేందర్, పద్మ దంపతుల కుమారుడు మచ్చుల సాయి తేజ ఇటీవల విడుదలైన నీట్-2026 పరీక్ష ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచాడు. మొత్తం 720 మార్కులకు గాను 420 మార్కులు సాధించి తన ప్రతిభను నిరూపించాడు.పేద కుటుంబంలో జన్మించిన సాయి తేజ చిన్నప్పటి నుంచే డాక్టర్ కావాలనే లక్ష్యంతో కష్టపడి చదువుతూ ముందుకు సాగాడు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి నీట్‌లో మంచి మార్కులు సాధించడం ద్వారా గ్రామానికి, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచాడు.ఈ సందర్భంగా మచ్చుల సాయి తేజ మాట్లాడుతూ, "చదవాలనే పట్టుదల, లక్ష్యంపై నమ్మకం ఉంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయం సాధించవచ్చు. నా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి నన్ను చదివించారు. వారి త్యాగం, ప్రోత్సాహమే నాకు ఈ విజయాన్ని అందించింది. భవిష్యత్తులో మంచి వైద్యుడిగా సేవలందించడమే నా లక్ష్యం" అని తెలిపాడు.సాయి తేజ సాధించిన విజయంపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ అతడిని అభినందించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థి కష్టపడి సాధించిన ఈ విజయం మరెందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారంలను గడువులోగా ఆన్లైన్ చేయాలి.
## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్.



మహబూబ్‌నగర్. జూలై17(మీడియా టుడే ప్రతినిధి ):- ఎన్యూమరేషన్ ఫారంలను గడువులోగా ఆన్లైన్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి స్థానికఅదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బిఎల్ఓ లు, సూపర్వైజర్లు తహసిల్దార్ల తో ఎస్ఐఆర్ ప్రక్రియ ఆన్లైన్ పై విడియో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇట్టి సమీక్ష సమావేశంలో శనివారం అందరూ పోలింగ్ స్టేషన్ వారిగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ఇట్టి సమావేశానికి బిఎల్ఏ లు అందరూ తప్పకుండా హాజరు కావాలని సూచించారు.ఈనెల 22వ తేదీ లోపు ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ ఓటర్ల తుది లిస్టులను తయారుచేసి బిఎల్ఓ సూపర్వైజర్లకు సమర్పించాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారంలను గడువు తేదీలోగా 100% ఆన్లైన్ చేయాలని ఆదేశించారు.

## ఖాందేశ్ సత్యం ను సన్మానించిన రోటరీ సభ్యులు




మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 17 : ఆర్మూర్ పట్టణంలోని రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు వన్నెల్ దేవి రాము, సెక్రటరీ పివిఆర్ శ్రీకాంత్, కోశాధికారి రాస ఆనంద్ ఆధ్వర్యంలో నూతనంగా పట్టు చేనేత సహకార సంఘం డైరెక్టర్ గా గెలుపొందిన రొటేరియన్ ఖాందేశ్ సత్యం ను పూలమాల, శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఖాందేశ్ సత్యం మాట్లాడుతు ప్రభుత్వం నుండి చేనేత కార్మికులకు రావాల్సిన పథకాల గురించి వివరించి చేనేత కార్మికులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ 3150 మాజీ గవర్నర్ హన్మంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగాగౌడ్, రోటరియన్స్ దాసరి సునీల్ కుమార్, చరణ్ రెడ్డి, వంగ వివేకానంద, రాధాకిషన్, సురేష్ , చోటి లింబాద్రి, చెలిమేల రాజేందర్, కత్రాజీ రాజేందర్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## సేవా భావంతో మాధవ్ రావు పల్లి సర్పంచి రోడ్డ కృష్ణయ్య



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 17
వనపర్తి జిల్లా పానగల్ మండలం మాధవ్ రావు పల్లి గ్రామ సర్పంచ్ రోడ్డ.కృష్ణయ్య గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు తన వంతుగా ఈ రోజు బ్లౌజులు, సబ్బులు,బూట్లు, పారిసిద్దానికి సంబంధించిన ఇతర వసూలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వాతి కార్యదర్శి కవిత అంగన్వాడి టీచర్ రాధా ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు పాల్గొని సంతోషం వ్యక్తం చేసినారు గ్రామ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటారని గ్రామ సర్పంచ్ దొడ్డ కృష్ణయ్య తెలిపారు

# ములుగు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీకి
# మల్లంపల్లి గట్టమ్మ వారియర్స్‌కు క్రికెట్ కిట్ అందజేత



ములుగు,మల్లంపల్లి జూలై 17: ( మీడియా టుడే )

ములుగు జిల్లా కేంద్రంలోని జాకారం స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న మల్లంపల్లి గట్టమ్మ వారియర్స్ జట్టుకు జిల్లా హెల్త్ & మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డాక్టర్ రవిబాబు, మల్లంపల్లి మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు, ఉపసర్పంచ్ అంకం సురేష్, వార్డు సభ్యుడు జింక వేణు హనుమంత్ కలిసి క్రికెట్ కిట్‌ను అందజేసి జట్టుకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు మాట్లాడుతూ, జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటున్న మల్లంపల్లి గట్టమ్మ వారియర్స్ జట్టుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మల్లంపల్లి జట్టులో బిగ్ బాస్ కంటెస్టెంట్, ప్రముఖ యూట్యూబర్ నబీల్ అఫ్రిది ఆడటం గర్వకారణమని పేర్కొంటూ, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.యువత తమ క్రీడా ప్రతిభను నిరూపించుకునేందుకు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు చక్కటి వేదికగా నిలుస్తాయని, ఇటువంటి టోర్నమెంట్ల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు జట్టు భావన, క్రమశిక్షణ పెంపొందుతాయని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి జట్లకు ఎంపికయ్యే అవకాశాలు కూడా ఇలాంటి వేదికల ద్వారానే లభిస్తాయని పేర్కొన్నారు. మల్లంపల్లి గట్టమ్మ వారియర్స్ జట్టు కెప్టెన్ జోష్తో పాటు జట్టులోని ప్రతి క్రీడాకారుడికి ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ & మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డాక్టర్ రవిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ చారి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు చిట్టిరెడ్డి రాంరెడ్డి, కక్కర్ల సాంబయ్య, భవాని స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జింక వేణు, కా. కుమారస్వామి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిర్ధారణ చికిత్స రంగంలో సరికొత్త సాంకేతికత విప్లవం

**- రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీతో క్యాన్సర్‌కు చెక్**

**- రొమ్ము క్యాన్సర్లో ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ - యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సర్జికల్ ఆంకాలజీ ఆంకాలజీ రోబోటిక్ సైన్సెస్ డాక్టర్ చిన బాబు**




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : క్యాన్సర్ నిర్ధారణ చికిత్స రంగంలో సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తెచ్చిందని ,క్యాన్సర్‌ను నయం చేయడమే కాదు రోగి జీవితాన్ని మరింత మెరుగ్గా మార్చడం కూడా ఆధ ్నిక శస్త్రచికిత్సల లక్ష్యమని హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సర్జికల్ ఆంకాలజీ ,ఆంకాలజీ రోబోటిక్ సైన్సెస్ డాక్టర్ చిన బాబు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారంజరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్యూమర్ బయాలజీపై మెరుగైనఅవగాహన పెరగడంతో నేటి క్యాన్సర్ శస్త్రచికిత్సల లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాకుండా రోగికి మంచి జీవన నాణ్యతను అందిస్తూ పూర్తిగా నయం చేస్తుందన్నారు. అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలలో రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్‌గైడెడ్ సర్జరీ ఒకటి అని, ఈ ఆధునిక టెక్నాలజీలు అత్యంత ఖచ్చితత్వం, తక్కువ టిష్యూడ్యామేజ్, తక్కువ రక్తనష్టం, వేగవంతమైన కోలుకునే అవకాశాలను అందిస్తున్నాయని అన్నారు. హై-డెఫినిషన్ 3డి విజన్, ట్రెమర్ - ఫ్రీ ఇన్స్ట్రుమెంట్స్, మనిషి చేతి కదలికలనుఅనుకరించే రైస్టెడ్ ఇన్స్ట్రుమెంట్స్ ద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతోనిర్వహించవచ్చునని తెలిపారు. సాధారణంగా చెప్పాలంటే పెద్ద కోతలు లేకుండా కేవలం 8 ఎంఎం చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స నిపుణుడు తన చేతులు శరీరం లోపల పనిచేస్తున్నట్లుగా ఆపరేషన్ చేయగలుగుతారని, దీని వలన రోగికి తక్కువ నొప్పి, చిన్న మచ్చలు , తక్కువ రక్తనష్టం కలుగుతుందని, ఇంకా స్మార్ట్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కలయికతోశస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, సురక్షితంగా మారుతున్నాయని అన్నారు. మహిళల క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ ముఖ్యంగా గర్భాశయ, అండాశయ క్యాన్సర్లలో రోబోటిక్ శస్త్రచికిత్స గొప్ప ఫలితాలను ఇస్తోందని, రడీకల్ హైస్టెరెక్టమీ, లింఫ్ నోడ్ డిసెక్షన్ వంటి క్లిష్టమైన ఆపరేషన్లు సురక్షితంగా చేయవచ్చునని తెలిపారు. గతంలో 4-5 రోజుల ఆసుపత్రి ఉండాల్సి వచ్చేదని, ఇప్పుడు చాలామంది రోగులను 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేయవచ్చునని తెలిపారు.

**రొమ్ము క్యాన్సర్లో ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ**

రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కూడా ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీ కొత్త దిశను చూపుతోందని, ప్రత్యేకమైన డై ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత, క్యాన్సర్ నుండి మొదట ప్రభావితమయ్యే సెంటినెల్ లింఫ్ నోడ్స్ ప్రత్యేక కెమెరా ద్వారా స్పష్టంగా కనిపిస్తాయని, దీని వలన అవసరమైన లింఫ్ నోడ్స్‌ను మాత్రమే ఖచ్చితంగా తొలగించవచ్చునని, గతంలో లాగే అన్ని లింఫ్ నోడ్స్ తొలగించాల్సిన అవసరం తగ్గి, చేతి వాపు(లైఎంఫిహెడేమా), నొప్పి, ఇతర సమస్యలు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. ఇది రోగి జీవన నాణ్యతను మరింత మెరుగుపరుస్తుందన్నారు.

**యూరాలజీ క్యాన్సర్లలో సరికొత్త మార్పులు**

ప్రోస్టేట్, బ్లాడర్, కిడ్నీ, అడ్రినల్ ట్యూమర్ల చికిత్సలో రోబోటిక్ టెక్నాలజీ పెద్దమార్పు తీసుకొచ్చిందని, ప్రోస్టేట్, బ్లాడర్ క్యాన్సర్లలో పెల్విక్ ప్రాంతం చాలా ఇరుక్కుగా ఉండటం వల్ల ఓపెన్ సర్జరీ క్లిష్టంగా ఉండేదని, ఇప్పుడు రోబోటిక్ సర్జరీ ద్వారా మెరుగైననేర్వ్ ప్రెజర్వేషన్ సాధ్యమై, ఉరినరీ కంటినయన్స్, సెక్సువల్ ఫంక్షన్ మెరుగ్గా కాపాడవచ్చునని తెలిపారు. కిడ్నీ క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ వలన పార్టీయల్ నీఫరెక్టమీ ఎక్కువగా చేయగలుగుతున్నామని, అంటే కేవలం ట్యూమర్ ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించి , మిగిలిన ఆరోగ్యకరమైన కిడ్నీని కాపాడటం సాధ్యమవుతోందని, దీని వలన పూర్తి కిడ్నీ తొలగించాల్సిన అవసరం తగ్గి, క్యాన్సర్ నియంత్రణలో ఎలాంటి రాజీ లేకుండా మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. అడ్రినల్ ట్యూమర్లలో కూడా తక్కువ రక్తనష్టం, చిన్న గాయాలు, వేగవంతమైన కోలుకోవడం వంటి ప్రయోజనాలతో సురక్షితంగా శస్త్రచికిత్సలు చేయవచ్చునని తెలిపారు.

**కోలోరెక్టల్ క్యాన్సర్లలో ఖచ్చితత్వం**

క్యాన్సర్లలో ఈ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చింది . ట్యూమర్ను ఖచ్చితంగా గుర్తించి తొలగించడం వల్ల చాలాసార్లు పెర్మనెంట్ కలస్టమీ అవసరం లేకుండా చేయగలుగుతున్నామని డాక్టర్ చిన్నబాబు తెలిపారు. స్మార్ట్ స్టాప్లర్ ఫైర్ టెక్నాలజీ ద్వారా బావెల్ ఇండ్స్ ను మరింత సురక్షితంగా కలపవచ్చునని, లీకేజీ ప్రమాదం తగ్గి, మెరుగైన నేర్వ్ ప్రెజర్వేషన్ వలన ఉరినరీ, సెక్సువల్ క్వాలిటీ అఫ్ లైఫ్ కూడా బాగుంటుందని అన్నారు.

**ఛాతి క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో కొత్త యుగం**

ఛాతి శస్త్రచికిత్సలలో కూడా ఇప్పుడు పెద్ద కోతలు వేసే రోజులు పోయాయి. గతంలోలాంగ్ సర్జరీస్ కోసం చెస్ట్ ఓపెన్ చేసి 7-10 రోజుల హాస్పిటల్ స్టే ఉండేది. ఇప్పుడు 8ఎంఎం చిన్న పోర్ట్స్ ద్వారానే సురక్షితంగా లాంగ్ సర్జరీస్ చేయవచ్చు. ఫ్లఫ్ టెక్నాలజీ -క్యాన్సర్ను వెలుగులో చూపించే సాంకేతికత ఫ్లఫ్ ఫ్లూరెసెన్స్ ఇమగెంగ్ అనేది మరో అద్భుతమైన టెక్నాలజీ అన్ని డాక్టర్ చినబాబు తెలిపారు. ప్రత్యేక డై ఇంజెక్షన్ తర్వాత క్యాన్సర్ టిష్యూలు లేదా లింఫాటిక్ మార్గాలు గ్లో అవ్వడం ద్వారా వాటిని మరింత స్పష్టంగా గుర్తించవచ్చు. సెంటినెల్ లింఫ్ నోడ్ మాపింగ్ కూడా మరింత ఖచ్చితంగా చేయగలుగుతున్నామన్నారు.

**రోగులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు**

తక్కువ నొప్పి, తక్కువ రక్తనష్టం , తక్కువ ఆసుపత్రి రోజులు, త్వరగా పనికి తిరిగి వెళ్లే అవకాశం, మెరుగైన జీవన నాణ్యత, తక్కువ మచ్చలు, కుటుంబ, భావోద్వేగ ఆర్థిక ఒత్తిడి తగ్గడం తదితర ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఈ విధంగా రోబోటిక్, ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీలు క్యాన్సర్ శస్త్రచికిత్సలను కేవలం వ్యాధి నివారణకే పరిమితం చేయకుండా, రోగి జీవన నాణ్యతను కాపాడే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్ దూడ, ఖమ్మం మార్కెటింగ్ మేనేజర్ బాలరాజు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు 'పులి మధు'

**బాల్ బ్యాడ్మింటన్‌లో 'డాక్టరేట్' పట్టా**

**అంకితభావంతో పరిశోధన.. కఠోర శ్రమకు దక్కిన పీహెచ్.డి గౌరవం**




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : కృషి, పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని నిరూపించారు ఖమ్మం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సహాయ ఆచార్యులు పులి మధు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, అంకితభావంతో ఆయన చేసిన సుదీర్ఘ పరిశోధనకు అత్యున్నత గుర్తింపు లభించింది. తమిళనాడులోని ప్రసిద్ధ అన్నామలై విశ్వవిద్యాలయం శారీరక విద్య విభాగం నుంచి ఆయన పీహెచ్.డి (డాక్టరేట్) పట్టా అందుకున్నారు.?ప్రముఖ మార్గదర్శకులు డాక్టర్ బి. భారతి రాజ్ పర్యవేక్షణలో.. "విశ్వవిద్యాలయ పురుషుల బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులలో ప్రధానంగా ప్రభావం చూపే అంశాలపై విమర్శనాత్మక విశ్లేషణ" అనే క్లిష్టమైన అంశంపై మధు పరిశోధన సాగించారు. ఒక క్రీడాకారుడి ప్రతిభను, వారిపై ప్రభావం చూపే మానసిక, శారీరక అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించడం వెనుక ఆయన పడ్డ కష్టం, అంకితభావం ఈ రోజు డాక్టరేట్ రూపంలో ప్రతిఫలించింది. ఖమ్మం నగరానికి చెందిన 'పులి మధు' ఆయన సాధించిన ఈ ఘనత పట్ల సహచర అధ్యాపకులు, క్రీడా ప్రముఖులు, మిత్రులు, ఖమ్మం నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనల జల్లు కురిపిస్తున్నారు.

**తండ్రి జ్ఞాపకాలే స్ఫూర్తిగా.. క్రీడారంగానికి అనన్య సేవ**

?పులి మధు సాధించిన ఈ విజయం వెనుక ఒక భావోద్వేగభరితమైన మానవీయ కోణం దాగి ఉంది. ఆయన తండ్రి, స్వర్గీయ పులి రామస్వామి ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) గా పనిచేసి, క్రీడారంగానికి ఎనలేని సేవలు అందించారు. నిరుపేద విద్యార్థులు ఫీజులు కట్టలేని స్థితిలో ఉంటే, తన సొంత డబ్బిచ్చి చదివించిన దయా హృదయుడాయన. ఎంతోమంది పేద విద్యార్థులను జాతీయ, విశ్వవిద్యాలయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి. 2024 అక్టోబర్ 21న రామస్వామి పరమపదించడం క్రీడాలోకానికి తీరని లోటు మిగిల్చింది. ?తండ్రి స్వయంగా రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కావడంతో, తండ్రికి ఇష్టమైన అదే బాల్ బ్యాడ్మింటన్ క్రీడనే పులి మధు తన పరిశోధనాంశంగా ఎంచుకున్నారు. తండ్రి ఆశయాలను గుండెల్లో నింపుకుని, ఆయన చూపిన బాటలోనే నడుస్తూ ఈ డాక్టరేట్ సాధించి 'తండ్రికి తగ్గ తనయుడు'అనిపించుకున్నారు. అంతేకాదు, తండ్రిపై ఉన్న గౌరవంతో, ఆయన శిష్యులందరినీ ఏకం చేసి, రామస్వామి జ్ఞాపకార్థం ఒక అద్భుతమైన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను కూడా నిర్వహించి పితృభక్తిని చాటుకున్నారు. తండ్రి ఆశయాలకు వారసుడిగా నిలిచి, ఆయన కీర్తిని మరింత పెంచిన 'పులి మధు'ను ఖమ్మం క్రీడాలోకం ప్రశంసలతో ముంచెత్తుతోంది.

# నాగర్‌కర్నూల్ సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయాన్ని వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 17): నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ వార్షిక నిర్వహించారు.బాధితుల ఫిర్యాదులపై వేగంగా స్పందించి సత్వర న్యాయం అందించాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు.రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని,పెండింగ్ కేసులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.కార్యాలయ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది క్రమశిక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు జిల్లా ఎస్పీ.నాగర్‌కర్నూల్ పాత పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నూతన డాగ్ స్క్వాడ్ భవనాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.అత్యాధునిక వసతులతో పోలీస్ జాగిలాల కోసం నిర్మించిన నూతన భవనం ఉపయోగపడుతుంది అన్నారు.నేరాల ఛేదన, విస్ఫోటక పదార్థాల గుర్తింపు, వీఐపీ భద్రతలో జాగిలాల పాత్ర కీలకమని ఎస్పీ వ్యాఖ్య చేశారు.జిల్లాలో బ్రూనో, బోల్ట్, ధ్రువ, టీనా, జాస్మిన్, రాడో, రాణా పేర్లతో 7 పోలీస్ జాగిలాలు సేవలు,పోలీస్ జాగిలాలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ఎస్పీ స్పష్టం చేశారు.

# బహిరంగంగా మద్యం సేవించిన వ్యక్తికి కోర్టు వినూత్న శిక్ష

**ఉప్పల్, జూలై 17 (మీడియా టుడే ప్రతినిధి):**



రాఘవేంద్ర నగర్‌కు చెందిన నాగరాజు (35), తండ్రి సాంబశివ, వృత్తిరీత్యా కార్పెంటర్, స్వస్థలం కర్ణాటక. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ ఉండగా పోలీసులు అతనిపై పెటీ కేసు నమోదు చేశారు. అనంతరం అతడిని ఎల్‌బీ నగర్ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రెండు రోజుల పాటు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో కమ్యూనిటీ సర్వీస్ నిర్వహించాలని శిక్ష విధించారు. కోర్టు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు తదుపరి చర్యలు చేపట్టారు.

# ఉరి వేసుకుని మహిళా మృతి

**మీడియా టుడే ప్రతినిధి**

**నిజామాబాద్ జిల్లా జూలై 17 :**



ఆర్మూర్ పట్టణంలో కెనాల్ కట్ట టీచర్స్ కాలనీకి చెందిన వేముల లక్ష్మి వయసు 39 సం. తేదీ 16 జూలై నాడు రాత్రి అందాజ 10 గంటలకు తన రూమ్ లోపల నుండి గడియ పెట్టుకొని చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె కుటుంబ సభ్యులు తలుపులు పగలగొట్టి ప్రాణం ఉందనుకొని 108 అంబులెన్స్ లో ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ లు పరీక్షించి చనిపోయిందని చెప్పారు. ఈయన భర్త రవి గత 20 సంవత్సరాల క్రితం మానసిక స్థితి సరిగా లేక ఎటో వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు మరియు ఒక్కగానొక కుమారుడు బతుకుదెరువు గురించి దుబాయ్ దేశం వెళ్లినాడు మృతురాలి కి కూడా ఆరోగ్యం సరిగా ఉండక అప్పుడప్పుడు పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ ఉంటుందని తన కుటుంబ సభ్యులైన ఇంటి ఎదురుగా ఉండే చెల్లెలు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి - డీఎంహెచ్ఓ శ్రీనివాస్.

**మహబూబ్‌నగర్. ప్రతినిధి జూలై 17:-**



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బస్తీ దవఖానాలు వీరన్నపేట, టీ డి గుట్ట మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి శుక్రవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రభలక ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా, ఆహార పరిశుభ్రతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరాలు, నీళ్ల వీరేచనాల వ్యాధులను నియంత్రించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సరైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. సిబ్బంది అందరు సమయం పాలన పాటించాలని ఆదేశించారు. అసంక్రామిక వ్యాధులైన రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ మొదలైన వ్యాధి గ్రస్తులను గుర్తించి సరిపడా మందులను సరఫరా చెయ్యాలని ఆదేశించారు. కార్యక్రమములో ఇమ్యూనైజేషన్ అధికారి డా. ఎన్. శైలజ, డా. శంకర్,డా. రాజు,డా ప్రియాంక, డా. సాయి దుర్గ ప్రసాద్, సుభాష్ చంద్ర,శ్రీనివాసులు,రమేష్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్సీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కవ్వంపల్లి కీలక సమావేశం -హాజరైన ఎంపీ మల్లు రవి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 17 :**



హైదరాబాద్‌లోని దిల్ ఖుషా గెస్ట్ హౌస్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ సామాజికవర్గ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కీలక సమావేశం నిర్వహించారు.తాజాగా మాదిగ ఎమ్మెల్యేల బృందం ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ నేతలను కలిసిన నేపథ్యంలో, రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో మాదిగ సామాజికవర్గానికి తప్పనిసరిగా అవకాశం కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ప్రభుత్వ పథకాల అమలు, నియోజకవర్గ సమస్యలు, పార్టీ బలోపేతం వంటి తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా ఎస్సీ సామాజికవర్గాలకు చెందిన వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి పాటుపడాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని అన్నారు. ఎస్సీ సామాజికవర్గ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. ఎస్సీ వర్గాలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. పార్టీ బలోపేతంతో పాటు ఎస్సీ వర్గాల సాధికారత కోసం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మేడిపల్లి సత్యం, వేముల వీరేశం, కాలె యాదయ్య, నాగరాజు, శ్రీగణేష్, ఆర్.సంపత్ కుమార్, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ళు రాకపోవడంతో మహిళల బాధ వర్ణనాతీతం



**మీడియా టుడే, జూలై17/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్నేపువాడ కాలనీకి గత నెల రోజులుగా నీళ్లు రాకపోవడంతో మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని గత 15 రోజుల క్రితం బోర్ రిపేర్ అని మోటార్ తీసి 15 రోజులు గడుస్తున్న రిపేర్ చేయకపోవడంతో నీటి ఎద్దడితో ప్రజలు,మహిళలు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి మోటార్ రిపేర్ చేసి ప్రజలకు నీళ్లు అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## నొప్పి నివారణ టాబ్లెట్లను మత్తు పదార్థంగా మార్చి

# సిరంజీల ద్వారా వినియోగిస్తున్న ముఠాపై కేసు నమోదు

**-ఐదుగురిపై కేసు నమోదు ముగ్గురు అరెస్ట్ - ఇద్దరు పరారీ**

**మూడు స్ట్రిప్స్ టాపెంటాడాల్ టాబ్లెట్లు, రెండు సిరంజీలు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**ఉట్నూర్ ఏఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్**




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 17**

ఆదిలాలాబాద్ ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత టాపెంటాడాల్ నొప్పి నివారణ మాత్రలను మత్తు పదార్థంగా వినియోగిస్తూ, అక్రమంగా విక్రయిస్తున్న ముఠాపై కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఐపీఎస్ తెలిపారు.జూలై 16న సాయంత్రం ఉట్నూర్ పట్టణంలోని ఈద్గా కేబీ కాంప్లెక్స్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో నిందితులు టాపెంటాడాల్ మాత్రలను సిరంజీల ద్వారా మత్తు కోసం వినియోగిస్తున్నట్లు గుర్తించారు.దర్యాప్తులో ఎలాంటి సరైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఫార్మసిస్ట్ ఆ-5 కదం ఏ కదం శేఖర్ అక్రమంగా టాపెంటాడాల్ మాత్రలను విక్రయిస్తున్నట్లు, ఆ-1 చవాన్ ,చౌహాన్ నిఖిల్ రాజ్, నిఖిల్, ఆ-2 పొడేటి వంశీ కృష్ణ,, ఆ-3, ఆ-4లు వాటిని తెలిసి కొనుగోలు చేసి మత్తు కోసం వినియోగిస్తున్నట్లు వెల్లడైంది.ఈ కేసులో ఆ-1 చౌహాన్ నిఖిల్ రాజ్, నిఖిల్, ఆ-2 పొడేటి,పొడేటి వంశీ కృష్ణ, ఆ-5 కదం ,కదం శేఖర్లను అరెస్ట్ చేయగా, ఆ-3, ఆ-4 పరారీలో ఉన్నారు.నిందితుల వద్ద నుంచి మూడు స్ట్రిప్స్ నిషేధిత టాపెంటాడాల్ టాబ్లెట్లు, రెండు సిరంజీలు, ఒక అపిల్ మొబైల్ ఫోన్, ఒక వివో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరు పరచడం జరిగింది. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.ఈ దాడులు ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఐపీఎస్ పర్యవేక్షణలో, ఉట్నూర్ సీఐ ఎం. ప్రసాద్ ఆధ్వర్యంలో, ఎస్ఐ విజయ్ మరియు ఉట్నూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు.

# ఎమ్మెల్యే సొంత గణపురం మండలానికి ఇందిరమ్మ ఇండ్లు కు ఎదురు చూపులు

**ఎమ్మెల్యే సొంత ఊరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే గణపురం మండల కేంద్రానికి ఇచ్చినట్టేనా**

**ఎమ్మెల్యే సొంత మండలానికి ఇందిరమ్మ ఇండ్లు ఇంతవరకు నోచుకోలేదు**

**తల్లి లాంటి మండలాన్ని మరిచిన కొడుకు ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల జాడ లేదు**



**భూపాలపల్లి /గణపురం మీడియా టుడే జూలై 17**

గణపురం మండల కేంద్రంలో ఉన్న షేర్ వాల్ టెక్నాలజీతొ నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కండే రవి మాట్లాడుతూ ప్రతీ ఇల్లు నాణ్యత లోపంతో కట్టారు వాటిని మొత్తం కూల్చివేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన, నిరుపేదలైన గుంట భూమి లేని వారికి అదే స్థలంలో ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం. ఎమ్మెల్యే సొంత మండల కేంద్రంలొ ఇందిరమ్మ ఇల్లకు ఎదురు చూపులు మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలేదు. రెండవ దఫా ఆచూకీ ఇంతవరకు లేదు. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ ,ఎస్టీ అగ్రకులాల్లో ఉండే నిరుపేద వారికి ఇండ్లు కేటాయించాలి వారు ఇంటికి అద్దె చెల్లించలేక ఇంటి చుట్టూ చీరలు ఇంటిపైన పరదాలు కట్టుకుంటే కోతులు చింపివేస్తున్నాయి ఈ అరకొర వర్షాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అందుకు గణపురం మండల కేంద్రానికి 500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి ఈ జిల్లాలో ఉన్న అధికార యంత్రాంగం ఎన్ని సార్లు ఈ మండలానికి వచ్చి పోయిన ఈ మండల ప్రజల కన్నీళ్లు తీర్చే దిశగా ఆలోచించటం లేదు. గత టి.ఆర్.ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో పూర్తిగా విఫలమైంది. అదే దారిలో అధిక మెజార్టీతో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఇల్లు వస్తాయి. అని కలలు కన్నా పేదవారి కలలు కన్నీళ్లుగానే మారాయి. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిజాయితీగా జరిగి ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక త్వరలో చేయకపోతే వచ్చే ఎలక్షన్లలో సత్య నారాయణ రావు చిత్తుచిత్తుగా ఓటమికి గురికాక తప్పదు. దీన్ని ఉదాసీనంగా ఇలాగే వదిలి వేస్తే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకోలు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే. కలెక్టర్ ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్, ఇంజపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓకి వినతి పత్రం ఇచ్చిన మధ్యాహ్న భోజన పథక కార్మికులు

**ఇల్లందు, మీడియా టుడే.**

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం ఎంఈఓ కార్యాలయ సిబ్బంది ఆనంద్ కి వినతి పత్రం సాధించారు సమర్పించారు .జూలై 23 వ తారీకు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం ఉన్నందున ఆ రోజు మధ్యాహ్న భోజన కార్మికులు వంట చేయడం లేదని ఆరోజు పిల్లలు ఇళ్ల నుండి టిఫిన్ బాక్సులు తెచ్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం కుమారి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ వైనబీ పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వ ఇస్తానన్న పదివేల రూపాయలు ఇవ్వాలని పెరిగిన ధరలు కనుగుణంగా జీతాలు పెంచాలని అక్రమ తొలగింపులు ఆపాలని బలవంతంగా కార్మికులు తొలగించరాదనే సర్క్యులర్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని, అంగన్వాడీ కేంద్రం లలాగా గ్యాస్ సిలిండర్లు కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి పది లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని గుర్తింపు కార్డులు, కాటన్ 2జతల బట్టలు యూనిఫామ్ గా ఇవ్వాలని అధికారుల వేధింపులు ఆపాలని సెంట్రలైజ్ కిచెన్ పెట్టే ప్రయత్నాలను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఈసం రాణి మండల కార్యదర్శి కుమారి,మీరా, కనకమ్మ,రాములమ్మ, సుజాత,పుష్ప,సుభద్ర కౌసల్య, చంద్రకళ, సైదమ్మ,లీల తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులకు భూమిపూజ చెసిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 17**

అదిలాబాద్ పట్టణంలోని తిరుపల్లి రామాలయంలో భక్తుల సౌకర్యార్థం 15వ ఆర్థిక సంఘం మున్సిపల్ నిధుల ద్వారా మొత్తం రూ. 8 లక్షల వ్యయంతో నిర్మించనున్న మరుగు దొడ్లు, స్థానపు గదిల నిర్మాణం కోసం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్ శుక్రవారం భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,పాయల శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్ మాట్లాడుతూ, అదిలాబాద్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే తిరుపల్లి ప్రాంతంలో కోర్టు పరిధిలో ఉన్న సమస్యలను త్వరలో పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అవసరమైన వారికి ప్లాట్లు కేటాయించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని, దీనిపై త్వరలో స్థానికులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.అదేవిధంగా, గౌరవ ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గారి సహకారంతో రాబోయే రోజుల్లో రూ. 100 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో సుమారు రూ. 40 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా, ఆర్టికల్ 275 నిధుల ద్వారా రూ. 4 కోట్ల వ్యయంతో అదిలాబాద్ పట్టణంలోని (ఔజీజ) కళాశాల ప్రాంగణంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి గౌరవ ఎంపీ గోడం నగేష్ గారితో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్ భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆధునిక మౌలిక వసతులతో కూడిన తరగతి గదుల నిర్మాణం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్ గౌడ్, వార్డు కౌన్సిలర్, టౌన్ ప్లానింగ్ అధికారి సుమలత, టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, శానిటేషన్ ఎస్ఐ, శానిటేషన్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు అన్యాయం జరిగితే సహించం.. మద్దాల

**కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై ఎంపిఓ కు వినతి పత్రం**

**మీడియా టుడే ఎర్రుపాలెం:**

మిషన్ భగీరథ పథకం ద్వారా పనిచేస్తున్న కార్మికులు మండలంలో 31 పంచాయతీలకు గాను 41 మంది కార్మికులు ఎల్ అండ్ టి ఏజెన్సీ ద్వారా గత 30 సంవత్సరాల నుండి పనిచేస్తుండగా ఆధార్ కార్డు వెరిఫికేషన్ సమయంలో నూతనంగా 14 మంది కార్మికులను లిస్టులో యాడ్ చేయడంతో వారు ఎక్కడ పని చేస్తున్నారు చెప్పాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు అధికారులను నిలదీశారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో 40 మంది కార్మికులు శుక్రవారం ఆందోళనకు దిగారు అనంతరం ఎంపీ ఓ కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ వెరిఫికేషన్ లిస్టులో ఇక్కడ పనిచేస్తున్న 14 మంది కొత్త కార్మికుల పేర్లు ముందు వరుసలో ఎలా చేర్చారు, అసలు వాళ్ళు ఎక్కడ పని చేస్తున్నారని చెప్పాలని డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాలు నుండి పనిచేస్తున్న కార్మికులను నిర్లక్ష్య పరుస్తూ అన్యాయం చేస్తున్నారని ఆవేదన చెందారు.14 మంది కార్మికులు ఎక్కడ పనిచేస్తున్నారు, ఆ మండలంలోని వారి పేర్లు వెరిఫికేషన్ లిస్టులో చేర్చాలన్నారు. ఏజెన్సీల ద్వారా నెల నెల వేతనాలు సమయానికి అందటం లేదని ప్రభుత్వం కార్మికులకు ఇస్తున్న వేతనాలు ఏజెన్సీ కోత విధిస్తుందని, అరకోర వేతనాలు మాత్రమే అందిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.ఏజెన్సీని తొలగించి ప్రభుత్వమే నేరుగా



కార్మికులకు వేతనాలు అందించాలని కోరారు.ఏజెన్సీ ద్వారా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని వేతనాలు తక్కువగా ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై వెరిఫికేషన్కు వచ్చిన అధికారుల ప్రశ్నించగా తమకు లిస్టు పంపించారు దాని ప్రకారం చేస్తున్నమని వివరించారు. కార్మికులకు అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో కొండూరు నాగేశ్వరావు, రామారావు, భాస్కరరావు,మోహన్ రావు,అబ్రహం ,సాంబయ్య, నాగేశ్వరరావు,సురేష్, లక్ష్మయ్య, మిషను భగీరథ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి భూముల సర్వే

## గ్రామీణ సమస్యలు త్వరితగతిన పరిష్కార- జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 17**
జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి, వ్యవసాయ రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం బజార్‌హత్నూర్ మండలం గంగాపూర్ గ్రామంలో భూభారతి భూముల సర్వే పై నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం డెద్రా, మాన్కపూర్ గ్రామాల్లో పర్యటించారు.ముందుగా గంగాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో కలెక్టర్ పూజలు నిర్వహించి, ఈ సందర్భంగా గ్రామసభలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గతంలో 1934లో జరిగిన సర్వే తర్వాత, మళ్లీ ఇప్పుడు అత్యాధునిక సాంకేతికతతో కూడిన మెషీన్ల ద్వారా భూభారతి రీ-సర్వే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలోని మొత్తం 509 గ్రామాలకు గాను, ప్రస్తుతం మొదటి విడతగా 70 గ్రామాలలో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో నక్ష, రికార్డులు లేని నాన్-కాడస్ట్రల్ గ్రామాలలో మూడు నాలుగు నెలల క్రితమే ఈ సర్వేను ప్రారంభించామని వెల్లడించారు. ఈ రీ-సర్వే ద్వారా గ్రామ సరిహద్దులను నిర్ణయించిన అనంతరం, అగ్రికల్చర్, నాన్-అగ్రికల్చర్ భూములను సర్వే చేసి డిజిటలైజ్ చేస్తామని, దీని ఆధారంగా ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు తరహాలోనే భూములకు 'భూదార్ కార్డ్' అందజేస్తామని స్పష్టం చేశారు. దీనివల్ల భవిష్యత్తులో భూముల రిజిస్ట్రేషన్లు, కొనుగోళ్లు, అమ్మకాలు పారదర్శకంగా జరుగుతాయని, కుటుంబ సభ్యుల మధ్య గానీ, ఇతరుల మధ్య గానీ వచ్చే భూ పంచాయితీలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. మరోవైపు జిల్లాలో, ముఖ్యంగా బజార్‌హత్నూర్ మండలంలో వర్షపాతం చాలా తక్కువగా నమోదవుతోందని, సూపర్ ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారుల సూచనలను తప్పక పాటించాలని కోరారు. భూమిలో తేమను నిలిపి ఉంచడానికి మల్చింగ్ పద్ధతిని ఉపయోగించాలని, పంటతో పాటు పెరిగే కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, 2% ఫోలియర్ స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. ఒకవేళ వర్షాలు పూర్తిగా లేని పక్షంలో ప్రత్యామ్నాయంగా కందులు, పెసర్లు, మినుములు వంటి ఇతర తక్కువ నీటితో పండే పంటల వైపు వెళ్లాలని, సాగునీటి సదుపాయం లేని రైతులు పంట మార్పిడి చేసుకోవాలని ఉద్ఘాటించారు గ్రామాభివృద్ధిలో భాగంగా వి.బి.జి.రాంజీ స్కీమ్ కింద గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి అవసరమైన శాంక్షన్లు ఇచ్చి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. భూ సర్వే సమయంలో రికార్డుల నమోదు కోసం అధికారులు నోటీసులు ఇచ్చినప్పుడు, రైతులు తమ క్లెయిమ్స్, అభ్యంతరాలను సమర్పించి ఈ ప్రక్రియను విజయవంతం చేయడానికి అధికారులకు సహకరించాలని కోరారు.మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సౌద్ ఎల్నినో ప్రభావం వలన వర్షపాతం తక్కువ ఉన్నందున పంటల సాగు లో పాటించాల్సిన పద్ధతులను, యూరియా బుకింగ్ విధానంపై రైతులకు వివరించారు.డెద్రా, మాన్కాపూర్ మండల పరిధిలోని డెద్రా, మంకపూర్ గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి, స్థానిక సమస్యలపై సమీక్షించారు. అటవీ శాఖ అనుమతులు వచ్చినందున ఐటీడీఏ ద్వారా నిలిచిపోయిన రోడ్డు పనులను వెంటనే పునఃప్రారంభిస్తామని, 'వీబీజీ రాంజీ' పథకం కింద సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల విడుతలలో మంకపూర్ గ్రామంలోని గుడిసె నివాసితులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.రైతుల సాగునీటి అవసరాల కోసం బోరు, బావి సౌకర్యం ఉన్న వారికి అటవీ శాఖ అనుమతులతో త్రీ-ఫేజ్ విద్యుత్ అందిస్తామన్నారు. రైతులు గ్రూప్‌గా ఏర్పడి రూ. 9,150 చెల్లిస్తే, కిలోమీటర్ పరిధి వరకు 20 స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ను ఉచితంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించి, గురుకుల ప్రవేశ పరీక్షలు రాసేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.అనంతరం మాన్కాపూర్ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల బోధన కొరకు స్మార్ట్ టివిని ఎడి ప్రభాకర్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. విద్యా పట్ల తన అంకితభావాన్ని చాటుకున్న ఎడి నీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ గ్రామసభ, పర్యటనలలో భూ సర్వే శాఖ ఏడి ప్రభాకర్, తహసీల్దార్ శ్యామ్ సుందర్, డెప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్, సర్పంచ్లు సుభాష్, విజయ, అనిల్, ఏవో సౌద్, ఏఈఓ ప్రవీణ్, ఉపాధ్యాయుడు దేవ్ రావ్, స్థానిక రైతులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్యాలీ ఆధారిత అకౌంటింగ్ నైపుణ్యాలతో ఉపాధి పెరుగుతుంది

**-రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్**

**-శాతవాహన వాణిజ్య కళాశాలలో మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి కార్యశాల ముగింపు.**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 17 :**
శాతవాహన విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కోసం నిర్వహిస్తున్న "అకాడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ -- 100 రోజుల కార్యాచరణ"లో భాగంగా ఏర్పాటు చేసిన "కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ యూజింగ్ ట్యాలీ ఈ ఆర్పీ 9 -- ఏ స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్" మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక వ్యాపార,ఆర్థిక వ్యవస్థలో కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్‌కు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. విద్యార్థులు పాఠ్యాంశ పరిజ్ఞానంతో పాటు ట్యాలీ, జీఎస్టీ, పేరోల్, ఇన్వెంటరీ తదితర ఆర్థిక నివేదికల తయారీ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఇలాంటి శిక్షణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కార్యక్రమ కన్వీనర్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ డి. హరికాంత్ మాట్లాడుతూ, మూడు రోజుల కార్యశాలలో కంపెనీ క్రియేషన్, లెడ్జర్ నిర్వహణ, వౌచర్ ఎంట్రీ, ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్, జీఎస్టీ అకౌంటింగ్, పేరోల్, బ్యాంకింగ్, ఆర్థిక నివేదికలు, ఎంఐఎస్ రిపోర్టులు, డేటా భద్రత, బ్యాకప్ వంటి అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు.గౌరవ అతిథిగా పాల్గొన్న ఎన్ఐటీ వరంగల్ మేనేజ్‌మెంట్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ బి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ నైపుణ్యాలు, సామర్థ్యాలను కలిపి అభివృద్ధి చేసుకున్నప్పుడే విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందంజలో నిలుస్తారని అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ కె. సాయిశరణ్ మాట్లాడుతూ, డిజిటల్ అకౌంటింగ్ పద్ధతులు వాణిజ్య విద్యార్థులకు అత్యవసరమని, ట్యాలీ ఈ ఆర్ పి 9పై అవగాహన వల్ల వ్యాపార సంస్థలు, అకౌంట్స్ విభాగాలు, స్వయం ఉపాధి రంగాల్లో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రమాకాంత్ మాట్లాడుతూ, అన్ని విద్యా విభాగాల విద్యార్థులు తమ విషయ పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలను కూడా పెంచుకోవాలని, శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల్లో మంచి దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఆర్ట్స్, లా కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మావతి మాట్లాడుతూ, అకాడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు విశ్వవిద్యాలయ స్థాయి నిపుణుల నుంచి శిక్షణ పొందే అవకాశం లభిస్తోందని విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.ఈ సందర్భంగా కార్యశాలలో పాల్గొన్న 60 మంది విద్యార్థులకు ముఖ్య అతిథులు ప్రశంసపత్రాలను అందజేశారు.కార్యక్రమంలో కో-కన్వీనర్లు డా. కె. తిరుపతి, డా. బి. నరేష్, డా. బి. పరశురాములు, మేనేజ్‌మెంట్ విభాగ అధ్యాపకులు,డా. క్రిష్ణ కుమార్, డా.మనోజ్ కుమార్, సావిత్రి వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థి వాలంటీర్లకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్


## -చిన్నచింతకుంట మండలంలో పర్యటించిన- - జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, మీడియా టుడే ప్రతినిధి, జులై 17:-**
మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలో ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం దమగ్నాపూర్ లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుక్రవారం తనిఖీ చేశారు.ముందుగా చిన్నచింతకుంట మండలంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఆర్.బి.ఎస్. కె కార్యక్రమం నందు వైద్యబృందం నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంతమంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు, ఎంతమంది రక్త నమూనాలు సేకరించారు, పరీక్షల్లో గుర్తించిన ఆరోగ్య సమస్యలు ఏమిటి, రక్తహీనత ఉన్న విద్యార్థులకు ఎలాంటి చికిత్స అందిస్తున్నారనే అంశాలపై ఆర్‌బీఎస్‌కే వైద్య బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యత, వసతి, తాగునీరు, పరిశుభ్రత, విద్యాబోధన తదితర అంశాలపై విద్యార్థినులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా, వసతి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .తదనంతరం దమగ్నాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులో అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామచందర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,మండల,గ్రామ అధికారులు ఉన్నారు.

# ప్రీమియర్ కార్మికులను నమ్మించి మోసం చేసిన గొంగిడి మహేందర్ రెడ్డి

## ప్రతిపక్ష కార్మిక సంఘాల సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం విమర్శ



**మీడియా టుడే, జూలై17/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామం ప్రీమియర్ ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులకు 18 వేల వేతన ఒప్పందం చేస్తానని,డెత్ కేసుల సమస్య పరిష్కరిస్తానని,పిఎఫ్ సీలింగ్ ఎత్తివేస్తాని ఎన్నికల మేనిపేస్టోలో కార్మికులకు హామీ ఇచ్చి దేవుళ్ళపై ప్రమాణాలు చేపించి గెలిచిన టిఆర్ఎస్కెవి నాయకులు మహేందర్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఒప్పందం చేయకుండా కార్మికులను నమ్మించి , ఆశ చూపి గొంతు కోశాడని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,ప్రతి పక్ష కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. గురువారం రోజున ప్రీమియర్ ఇండస్ట్రీ పెద్దకందుకూరు ,పరిశ్రమ వద్ద సిఐటియు, హెచ్ఎంఎస్, టిఆర్కేవీ, టీఎన్టీయుసి, ఐఎన్టీయుసీ యూనియన్ నాయకుల సమావేశం చెక్క రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి ,యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లూరి మల్లేశం,టీఎన్టీయుసి నాయకులు రేగు బాల్ నరసింహ,హెచ్ఎంఎస్ నాయకులు గొల్లపల్లి శ్రీను,టిఆర్కేవీ జనరల్ సెక్రెటరీ పల్లెర్ల స్వామిలు మాట్లాడుతూ ప్రీమియర్ పరిశ్రమలో కార్మికులకు 18 వేల వేతన ఒప్పందం చేస్తామని,డెత్ కేసుల సమస్యలు పరిష్కరిస్తానని,పిఎఫ్ పై సీలింగ్ ఎత్తివేస్తాని గుర్తింపు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి మాయ మాటలు చెప్పి 16 నెలల కాలయాపన చేసి ఆరువేల ఏడువందల రూపాయలు చేశాడని విమర్శించారు. అగ్రిమెంట్ లో పాల్గొన్న నాయకుల ట్రాక్టర్ కాంట్రాక్ట్ పై ఉన్న శ్రద్ధ,కార్మికులకు పెంచడంలో మహేందర్ రెడ్డికి లేదని విమర్శించారు. డెత్ కేసుల సమస్య పరిష్కరించడంలో బియంఎస్ విఫలమైందని,దాన్ని విమర్శిస్తూ ఏర్పడిన టిఆర్ఎస్కెవి నేడు అదే సంఘంతో కలిసి మళ్ళీ డెత్ కేసుల సమస్యను సమాది చేసిందని విమర్శించారు. అగ్రిమెంట్ చేయడంలో వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడం కోసం 22 మంది మహిళా కార్మికులకు లేఆఫ్ ఇప్పించి పరిశ్రమలో కార్మికులను భయభ్రాంతులకు గురిచేసిన ఘనత మహేందర్ రెడ్డికే దక్కుతుందని ఆ మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రత విషయంలో ఎలాంటి స్పష్టత నేటికి ఇవ్వలేదని విమర్శించారు. కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పించడంలో పూర్తిగా విఫలమైనారని ఇచ్చిన ఎన్నికల మేనిపేస్టో ఒకసారి నాయకులు చదువుకోవాలని సూచించారు. అగ్రిమెంట్ విషయంలో జరిగిన వైఫల్యాన్ని పత్రికా ముఖంగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్య కార్యక్రమంలో సిఐటియు నాయకులు దేవేందర్ రెడ్డి, ప్రణీత్, గంగయ్య, భాస్కర్, సంజీవ, హెచ్ఎంఎస్ నాయకులు సంద సంపత్,కరె సత్యనారాయణ, రాజు,టిఆర్కేవీ నాయకులు పల్లెర్ల స్వామి,గంధ మల్ల రవి,దుషెట్టి వెంకటస్వామి,మహిళా నాయకురాలు అన్నపూర్ణ, లలిత,సత్తమ్మ,విజయ, సులోచన,పద్మజ,కవిత, తదితరులు పాల్గొన్నారు.

# బాబానగర్‌లో హెచ్ఎంటీ చెరువు పూడిక మట్టి డంపింగ్ నిలిపివేయాలి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు జనసేన నాయకుడు కలగ సర్వేష్ వినతిపత్రం
- జనావాసాల మధ్య పూడిక మట్టి డంపింగ్‌తో వేలాది మందికి ఆరోగ్య ముప్పు
- డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించాలని కాలనీవాసుల విజ్ఞప్తి



**ఉప్పల్, జూలై 17(మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం బాబానగర్‌లో హెచ్ఎంటీ చెరువు పూడిక మట్టిని జనావాసాల మధ్య డంపింగ్ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని జనసేన నాయకుడు కలగ సర్వేష్ ఆధ్వర్యంలో దుర్గానగర్, బాబానగర్, హనుమాన్‌నగర్, సావర్కర్‌నగర్, రామ్‌రెడ్డినగర్ కాలనీల ప్రతినిధులు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం అందజేశారు.కాలనీల మధ్య భారీగా పూడిక మట్టి డంపింగ్ చేయడం వల్ల సుమారు ఎనిమిది వేల నుంచి పది వేల మంది వరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. దుమ్ము, దుర్వాసనతో పాటు పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.డంపింగ్ ప్రాంతానికి సమీపంలో రెండు విద్యాసంస్థలు ఉండటంతో అక్కడ చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యానికి కూడా ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. హైడ్రా కమిషనర్ స్వయంగా నాచారం ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించి, డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా ఉన్న అనువైన ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

# అనుబంధం

**మీడియా టుడే, జూలై17/ఆలేరు ఆర్సీ:**
వారానికి ఒకసారి పెరిగిన గోళ్లను కత్తిరిస్తాం. కానీ మనలో నిశ్శబ్దంగా పెరుగుతున్న అహంకారాన్ని ఎందుకు కత్తిరించుకోము? నెలకు ఒకసారి జుట్టుకు రంగు వేస్తాం.కానీ ప్రేమ కోసం ఎదురుచూస్తున్న అమ్మానాన్నల హృదయాలకు ప్రేమ రంగుని ఎందుకు అద్దము? ఇంట్లో దుమ్ము పడితే వెంటనే శుభ్రం చేస్తాం.కానీ బంధాల మధ్య పేరుకుపోయిన అపార్థాలనే దుమ్మును ఎందుకు తుడిచివేయము? చిరిగిన బట్టలను జాగ్రత్తగా కుట్టుకుంటాం. కానీ మన మాటలతో చిరిగిపోయిన మనసులను ఎందుకు మళ్లీ కుట్టి కలుపుకోము?గడియారం సమయం తప్పితే వెంటనే సరిచేస్తాం. కానీ మన వల్ల దూరమైన బంధాలను సరిచేయడానికి ఎందుకు ఒక్క అడుగు ముందుకు వేయము? రోజూ మొక్కలకు నీళ్లు పోస్తాం. కానీ ప్రేమ కోసం ఎదురుచూస్తున్న మనుషులకు రెండు ఆప్యాయమైన మాటలు చెప్పడానికి ఎందుకు వెనుకాడతాము?నేస్తమా ఒకటి బాగా గుర్తుపెట్టుకో ఈ జీవితంలో మనం వదిలి వెళ్లేది డబ్బు కాదు.ఇళ్లు కాదు. ఆస్తులు కాదు.మన గురించి ఎదుటి వారి హృదయంలో మనం మిగిల్చిన ప్రేమ మాత్రమే మన అంత్యక్రియల రోజు మన బ్యాంకు బ్యాలెన్స్ ఏడవదు.మన ఇల్లు ఏడవదు.మన కారు ఏడవదు.మన కోసం నిజంగా కన్నీరు పెట్టేది.మనం ప్రేమించిన మనుషులే.మనల్ని ప్రేమించిన హృదయాలే.! అందుకే అహంకారాన్ని తగ్గించుకుందాం.అపార్థాలను తొలగిద్దాం.క్షమించడాన్ని నేర్చుకుందాం.ప్రేమను పంచుదాం.ఎందుకంటే ఒకరోజు మనం ఉండకపోవచ్చు కానీ మన ప్రేమ,మన మంచితనం,మన జ్ఞాపకాలు మాత్రం ఎవరో ఒకరి హృదయంలో శాశ్వతంగా జీవిస్తాయి.!"మనిషి చనిపోయిన తర్వాత శ్మశానానికి వెళ్తాడు.కానీ ప్రేమతో బ్రతికిన మనిషి మాత్రం ఎన్నో హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతాడు." అలాంటి జీవితాన్ని ఆ భగవంతుడు ప్రతి ఒక్కరికి ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.అంటున్న వలిశెట్టి లక్ష్మీ శేఖర్.

# బీసీ మహిళను అవమానించడం అంటే యావత్ బీసీ సమాజాన్ని అవమానించినట్టే

**శివచరణ్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించాలి**




**మీడియా టుడే, జూలై17/ఆలేరు ఆర్సీ:**
బీసీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్ పట్ల యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. రాజకీయాల్లో విభేదాలు సహజం. కానీ వ్యక్తిత్వాన్ని కించపరచడం, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం, బీసీ సమాజాన్ని అవమానించేలా మాట్లాడటం ఏ ప్రజాస్వామ్యంలోనూ ఆమోదయోగ్యం కాదు. బీసీ మహిళను లక్ష్యంగా చేసుకుని అవమానకరంగా మాట్లాడడం కేవలం ఒక వ్యక్తిని కాదు, యావత్ బీసీ సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య.మహిళల గౌరవం గురించి వేదికలపై గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు, తమ సొంత పార్టీ నాయకుడు బీసీ మహిళపై చేసిన వ్యాఖ్యల విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారు? ఇదేనా వారి మహిళలకు ఇచ్చే గౌరవం? ఇదేనా వారి సామాజిక న్యాయం? శివచరణ్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని ఈశ్వరమ్మ యాదవ్‌కు బహిరంగంగా, బేషరతుగా క్షమాపణ చెప్పాలి. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుని, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి వెంటనే తప్పించాలి. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తమ వైఖరిని స్పష్టం చేయాలి. బీసీ సమాజాన్ని అవమానించే వ్యాఖ్యలను సమర్థిస్తారా? లేక ఖండిస్తారా? అనే విషయాన్ని రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉంది.బీసీలను కేవలం ఓట్ల కోసం మాత్రమే గుర్తు చేసుకుని, గౌరవించే విషయంలో మాత్రం వివక్ష చూపితే బీసీ సమాజం చూస్తూ ఊరుకోదు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రతి ప్రయత్నాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టబద్ధంగా తీవ్రంగా ప్రతిఘటిస్తాం అంటున్న శ్రీకృష్ణ యాదవ సేవాసమితి మెంబర్ గుదే మధుసుదన్ యాదవ్.

# కోరటికల్ పల్లెపహాడు పారుపల్లి గ్రామాల్లో చట్టాలపై అవగాహన

**కలిపించిన ప్యారా లీగల్ అడ్వకేట్లు**

**మీడియా టుడే, జూలై17/ఆలేరు ఆర్సీ:**




యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశానుసారం మండల్ లీగల్ సర్వీస్ సౌజన్యంతో ఆత్మకూరు(ఎం)మండలంలోని కొరటికల్,పల్లెపహాడ్,పారుపల్లి గ్రామాలలో ప్యారా లీగల్ అడ్వకేట్లు ఐదుగురు ఆయాగ్రామాల సర్పంచుల అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు చట్టాలపైన అవగాహన కల్పించినారు.ఈ అవగాహన కార్యక్రమంలో కొరటికల్ సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంత్ గౌడ్,పల్లెపాడు సర్పంచ్ సుంకరి మంజుల పరుశు రాములు,పారుపల్లి సర్పంచ్ దయ్యాల మాధవి శ్రీనివాస్,ఆయాగ్రామాల ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, పారా లీగల్ వాలంటరు ఎండి మౌలానా,తదితరులు,పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం10లక్షల నజరానా ప్రకటించాలి

### ఆత్మకూరు(ఎం)పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు నేత

**మీడియా టుడే, జూలై17/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త , ఆత్మకూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏకగ్రీవంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు నజరానా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు . ఏకగ్రీవ సంఘాలకు నజరానా ప్రకటిస్తే చేనేత సహకార సంఘం పాలక మండలి సభ్యులు చేనేత సంఘం అభివృద్ధికి వినియోగిస్తారని అన్నారు . ఏకగ్రీవ చేనేత సంఘాలకు ప్రభుత్వం తరుపున నజరానా ఇప్పించే బాధ్యత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

## కౌకుంట్ల మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్



పుట్టపల్లి, పేరూరు గ్రామాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జడ్.పి.పాఠశాల అంగన్వాడీ కేంద్రం లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,పశు వైద్య శాల తనిఖీ.

పేరూరు అంగన్వాడీ 3 కేంద్రంలో మెనూపాటించకపోవడం,పరిశుభ్రత లేకపోవడం తో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ టీచర్,ఆయాలకు షోకాజ్ నోటీస్ జారీ.

మహబూబ్‌నగర్, జూలై17. మీడియా టుడే ప్రతినిధి:-మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండలంలోని పుట్టపల్లి, పేరూరు గ్రామాలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువైద్య కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీ చేశారు.ముందుగా పుట్టపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస సామర్థ్యాన్ని పరిశీలించారు. బోర్డుపై రాసిన అక్షరాలను విద్యార్థులతో చదివించి వారి విద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల హాజరు, గైర్హాజరు వివరాలు తెలుసుకోవడంతో పాటు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు.తదుపరి పుట్టపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి హాజరవుతున్న గర్భిణుల సంఖ్య, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం పేరూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ల్యాబ్ సిబ్బంది వివరాలు, రోజువారీ పరీక్షల సంఖ్య, సిబ్బంది ఎంతమంది ఉన్నారు అనే విషయాలను వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ గర్భిణితో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు.అనంతరం పేరూరులోని పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి పశువులకు అవసరమైన మందులు, టీకాలు అందిస్తున్నారా లేదా పరిశీలించారు. పశు వైద్య కేంద్రం కేంద్రం సమీపంలోని మురుగు కాలువ అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే కాలువను శుభ్రం చేసి ఫొటోలు పంపించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.పేరూరు అంగన్‌వాడీ 3 కేంద్రంలో తనిఖీ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం ఆహారం అందించకుండా కేవలం అన్నం, నీళ్ల చారు మాత్రమే ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే కేంద్రంలో పరిశుభ్రత లోపాలను గుర్తించి సంబంధిత అంగన్‌వాడీ టీచర్, ఆయాపై విధుల పట్ల నిర్లక్ష్య వైఖరికి షోకాజ్ నోటీసులు జారీ కి ఆదేశించడంతో జిల్లా సంక్షేమ అధికారి షోకాజ్ నోటీస్ లు జారీ చేశారు.చివరిగా పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సమీపంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,మండల అధికారులు ఉన్నారు.

## నర్సరీ యజమానులు నాణ్యమైన మిరుప నారు విక్రయుంచాలి

### ప్రాంతీయ ఉద్యాన అధికారిణి ప్రదీప్తి

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:**



మిరప నారు విక్రయించే నర్సరీ యజమానులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి రైతులకు నాణ్యమైన నారు అందజేయాలనీ హుజూర్నగర్ డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిని ఎల్ ప్రదీప్తి కోరారు శుక్రవారం సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు, చింతలపాలెం మండలం లలో నెట్ హౌస్ లలో మిర్చి నారు పెంచుతున్న నర్సరీలను ఆమే సందర్శించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మిరుప నారు నర్సరీ అమ్మే యజమానులు ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందాలని అన్నారు. నాణ్యతలేని విత్తనాలతో నారు పెంచి విక్రయించవద్దని అలా చేసినట్లయితే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. నాణ్యతలేని నారు విక్రయించి రైతులను ఆర్థికంగా నష్టపరిచే నర్సరీ యజమానుల పైన ప్రభుత్వ వరంగా కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.ఈ కార్యక్రమం లో ఉద్యాన విస్తరణ అధికారి ఏ లింగారెడ్డి, పలువురు నర్సరీ యజమానులు పాల్గొన్నారు.

## పుష్కరాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా సోన్ మండలం:జూలై 17, 2026 మీడియా టుడే**



పుష్కరాల నిర్వహణ పటిష్ట ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సోన్ మండలంలోని పుష్కర ఘాట్లను పరిశీలించారు. పుష్కరాల నాటికి భక్తుల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను తీర్చిదిద్దాలన్నారు. భక్తుల రద్దీ అంచనా ప్రకారం, తగిన విధంగా పనులు చేపట్టాలన్నారు. చేపట్టబోయే పనులన్నీ మన్నికగా ఉండాలని అన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. పుష్కర ఘాట్ల సమాచారం తెలిసేలా తగిన సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తగిన పార్కింగ్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో భక్తుల రద్దీకి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఈఈ ఇరిగేషన్ అనిల్, తహసిల్దార్ సంతోష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### దారుణంగా సంక్షేమ గురుకుల హాస్టళ్ల పరిస్థితి

### పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఆర్. ఉదయ్



**మీడియా టుడే, జూలై17/ఆలేరు ఆర్సీ:**

విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేసి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా కార్యదర్శి ఆర్.ఉదయ్ డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన పీడీఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అనేక సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చాలా హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు హాస్టల్ ఆవరణ బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది విద్యార్థుల భద్రతకు, ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టళ్లలో తాగునీరు, పరిశుభ్రత, విద్యుత్, భోజనం, భద్రత వంటి కనీస సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే కల్పించాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకునే పరిస్థితులను ప్రభుత్వం కల్పించాల్సిన బాధ్యత ఉందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను ఫీజుల పేరుతో దోచుకుంటున్నాయని, ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి అందుబాటు ధరలో నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను వెంటనే గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు యాజమాన్యాలతో కుమ్మక్కై నిబంధనల ఉల్లంఘనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులపై కూడా ప్రభుత్వం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్.ఉదయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు విద్యను ప్రోత్సహించే విధానాలను విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లను బలోపేతం చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్, నాయకులు ప్రణయ్, దార చందు, భాను, తమ్మడి చరణ్, బన్నీ, లవన్, కిరణ్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# లప్ప నాయక్ తండా వాసుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

### లప్ప నాయక్ తండా, రాళ్ల జనగాం గ్రామాల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్

### ఆకట్టుకున్న సంప్రదాయ ఆహారం జొన్న రొట్టె సోలాయ్ తో అల్పాహారం చేసిన బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, జూలై17/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని లప్పనాయక్ తండా,రాళ్ల జనగాం గ్రామాల్లో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ ప్రజలతో కలిసి నడుస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మార్నింగ్ వాక్ అనంతరం తాండ వాసులతో కలసి సంప్రదాయ ఆహారం జొన్న రొట్టె సోలాయ్ తో సామూహికంగా అల్పాహారం చేశారు.ముందుగా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల భూ నిర్వాసితులుగా మారిన లప్ప నాయక్ తండా వాసులకు దాతర్‌పల్లి సమీపంలో కేటాయించిన పునరావాస స్థలాన్ని ప్రభుత్వ విప్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తండా ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.భూ నిర్వాసితులకు అన్ని సౌకర్యాలతో కూడిన నివాస ప్రాంతాన్ని ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ఈ నెలలోనే ప్లాట్లను తండా వాసులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం వారిని నీళ్లలో ముంచగ ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తూ అవసరమైన అన్ని పనులను వేగంగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాళ్ల జనగాం, లప్ప నాయక్ తండా గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో స్వచ్ఛమైన తాగునీరు కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా లప్ప నాయక్ తండా వాసులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు ఘన స్వాగతం పలికి, గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు



తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలి

### సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య - ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు



**మీడియా టుడే,జూలై 17/ఆలేరు ఆర్సీ:**

విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సుకి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ఏజిపి సుక్క శ్రావణ్ లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాల మీద అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు తప్పని సరిగా విద్యాహక్కు చట్టం, బాల కార్మిక చట్టాలు, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, మన చుట్టుపక్కల మన దృష్టికి వచ్చే బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాలు, తదితర విషయాలపై అందరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఎవరు కూడా చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దని సూచించారు. ప్రతి పాఠశాలలో చట్టాలకి సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని అందులో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. విద్యార్థులకి ఎలాంటి అసౌకర్యాలు, సమస్యలు వచ్చిన స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని, మండల న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గానీ తీసుకువచ్చి పరిష్కారం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేందర్ రెడ్డి, లీగల్ సర్వీసెస్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, అధ్యాపకులు శేషా చారి, చైకె.శ్రీలక్ష్మి,బి నాగమణి, ఎండి. అజీజ్,ఎండి.రహిమున్నీసా, ఓఎస్ లు ఆర్.రవి, చక్రపాణి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాలిమార్ హెచరీస్ వారి సహకారంతో పనకబండ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

### సీసీ కెమెరాలను ప్రారంభించిన మోత్కూర్ పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్

**మీడియా టుడే, జూలై17/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పనకబండ గ్రామంలో సీసీ కెమెరాలు శుక్రవారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ మధ్య కాలంలో దొంగతానలు జరుతుండడం చూసి గ్రామ సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ కుమార్ పనకబండ గ్రామంలో ఉన్నటువంటి శాలిమార్ హెచరీస్(శాలిమార్ ఫౌండేషన్) వారిని సంప్రదించి సీసీ కెమెరాలు కావాలి అని లెటర్ ద్వారా తెలియజేయడం జరిగింది. వారు వెంటనే స్పందించి 8కెమెరాలు ఇప్పించి ఫిట్టింగ్ చేపియడం జరిగింది. వాటిని ఓపెన్ చేయడానికి మండలంలోని పోలీస్ డిపార్ట్మెంట్ వారిని ఆహ్వానించడం జరిగింది.ఆహ్వానాన్ని మన్నించి హాజరైన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మరియు సబ్ఇన్స్పెక్టర్ సతీష్ ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ సీసీ కెమెరాల ఫిట్టింగ్ యొక్క ప్రాముఖ్యతను వాటి వలన జరిగే లాభాలు గురించి తెలియజేసినారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలనీ సర్పంచ్ ని కోరారు. సర్పంచికీ శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మరియు సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ ,సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ కుమార్,ఉపసర్పంచ్ రాధారావు మల్లేశం,వార్డు సభ్యులు బోటిక ధనంజయ, కార్యదర్శి అలివేలు,గ్రామస్తులు బత్తిని మహేష్,నల్లపోగుల వెంకన్న,వడ్డేపల్లి పరశు రాములు, పొన్నెబోయిన నరసయ్య,కారిపోతుల చంద్రయ్య, వల్లందాస్ భాష, ఎండి అక్బర్, పంగ ఏకసామి, ఓర్సు వెంకటేష్, బుష్వాక సైదులు,నల్ల లింగయ్య,గట్టు స్వామి, రాంపాక నరసయ్య, మహేశ్వరం



నికిత,బత్తిని మల్లేష్, ఓర్సు నరసింహ, జెసిబి పైళ్ల మచ్చగిరి, ముక్కామల నరసింహ, ముక్కామల రాజమల్లు,గ్రామ పంచాయతీ సిబ్బంది యాదగిరి,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ శ్రీధర్ ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్ష సమావేశం

**మీడియా టుడే జూలై 17**

తానూర్ లో మండల అభివృద్ధి పనులు పై ఎంపిడిఓ సమీక్ష మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో శుక్రవారం ఎంపిడిఓ శ్రీధర్ ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విబిజీ రామ్ జీ పనులు, ఐ. హెచ్. హెచ్. ఎల్ మంజూరు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 90 రోజుల వేతనాలు చెల్లింపులపై కీలక చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వర్షాకాలం సంసిద్ధత, పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి పంచాయతీలో తప్పని సరిగా 5 వ్యవసాయ నిర్మాణం పూర్తి చేయాలని, సూచించారు. గ్రామాల్లో నీటి సంరక్షణ చేపట్టడంతో పాటు, మొక్కలు పేపకం పెద్ద సంఖ్యలో ప్రోచహించాలని కోరారు. ఇటివల మరణించిన బోరెగాం సర్పంచ్ మృతి సంతాపంగా సమావేశం చివరిలో సభ్యులంతా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు. పంచాయతీ కార్యదర్శులు తదితరు పాల్గొన్నారు.



మీడియా టుడే
శనివారం, జూలై 18, 2026

# అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్ రాథోడ్ దిలీప్

**హాజరు నమోదు, మౌలిక సదుపాయాలను పరిశీలన**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 17**
తడిహత్నూర్ గ్రామ పంచాయతీ పరిదిలోని ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ రాథోడ్ దిలీప్ ఆకస్మికంగా తనిఖీ చేసి, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, పరిశుభ్రత, హాజరు నమోదు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులైన చిన్నారికి, గర్భిణీ మరియు బాలింత మహిళలకు సక్రమంగా అందేలా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయితి పరిదిలోని సమస్యలు తమ ధృష్టికి తేవలాని సుచించారు.అయాన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ రాథోడ్ మొతిరామ్ మెస్రం లక్ష్మణ్,ఉన్నారు.

# రాచకొండ శివకుమార్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్‌కు మహోత్సవ ఆహ్వానం

**బుడుగు జంగం కాలనీలో నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు**

**ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు**

**- ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని ఎంపీని కోరిన నిర్వాహకులు**






**ఉప్పల్, జూలై 17 (మీడియా టుడే ప్రతినిధి):**
బుడుగు జంగం కాలనీ, బీరప్పగడ్డలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌ను బీజేపీ యువ నాయకుడు రాచకొండ శివకుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా మహోత్సవ వేడుకలకు విచ్చేసి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులను ఆశీర్వదించాలని బుడుగు జంగం కాలనీ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు ఎంపీని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎంపీ ఈటల రాజేందర్ మహోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఎస్బిఐ వారి ఆధ్వర్యంలో బైక్ మెకానిక్, ఫోటో ,వీడియో గ్రాఫర్ డిజైన్లపై ఉచిత శిక్షణ

## -డైరెక్టర్ శ్రీనివాస్.

**మహబూబ్‌నగర్. జూలై17(మీడియా టుడే):-**



కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి పై ఉచిత శిక్షణ దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఎస్బిఐ డైరెక్టర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు ఉమ్మడి జిల్లాలోని ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువతకు చక్కటి అవకాశాలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఉచిత బైక్ మెకానిక్, ఫోటోగ్రఫీ, వీడియో డిజైన్ పైన యువతకు శిక్షణ ఇస్తూ ఉపాధి కల్పించే అవకాశం కల్పిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు పదవ తరగతి పూర్తి చేసిన యువకులు 18 నుంచి 25 సంవత్సరాల గల నిరుద్యోగులు ఉచిత వసతి కల్పిస్తున్నట్టు వారు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకొని ఎంపికైన వారికి వారు తెలిపారు. ఈ అవకాశంలో సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.

# రైతుల పేరు మీద పట్టా చేయాలి



**రాయికల్-మీడియా టుడే-జూలై 17:**
రాయికల్ మండలం ఆల్యానాయక్ తండ రైతులు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసి తమ భూములకు పట్టా ఇప్పించాలని కోరారు. ఎమ్మెల్యే రైతులతో కలిసి ఆర్డిఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డిఓ మధుసూదన్ లను కలిసి ఆల్యానాయక్ తండలో సర్వేనెంబర్ 26,156లో 108 మంది రైతులు తమ పేరు మీద పట్టాలు లేక ఇబ్బంది పడుతున్నారని.... వ్యవసాయానికి కావలసిన ఎరువులు కూడా పొందలేక, పండించిన పంట అమ్ముకోలేకపోతున్నారని గత ఐదు దశాబ్దాల నుండి కబ్జాలో ఉంటూ సాగు చేసుకుంటున్నారని వివరించగా... రెవెన్యూ యంత్రాంగంతో సర్వే చేపించి న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్, ఆకుల మల్లేశం, సంతోష్ నాయక్, రాగి శ్రీనివాస్, మహేష్ నాయక్, గంగాధర్ నాయక్, సురేష్ నాయక్, కిషన్ నాయక్, ప్రవీణ్, బక్క్య నాయక్, రమేష్ నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలన

**రాయికల్-మీడియా టుడే-జూలై 17:**



రాయికల్ పట్టణంలోని ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఎల్వోలు ఓటరు జాబితాను పూర్తిగా పరిశీలించి సరిచేస్తారని, కొత్త ఓటర్లను నమోదతో పాటు మరణించిన, చిరునామా మార్చుకున్న లేదా అనర్హులైన వారి పేర్లను తొలగిస్తారని ఓటరు వివరాల్లోని తప్పులను సవరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, పట్టణ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, బర్కం మల్లేష్, కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్, నాయకులు కొయ్యాడి మహిపాల్ రెడ్డి, బత్తిని నాగరాజు, కట్కం సాయి, జిల్లాల సుధాకర్, సతీష్ రెడ్డి, బిఎల్వోలు పుష్పలత, రాజేశ్వరి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# పక్షం రోజులకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించాలి కలెక్టర్

**బోధన్ లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ - మౌలిక సదుపాయాలను పెంపొందించేందుకు నిధులు మంజూరు**

**మెరుగైన సేవల ద్వారా ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు కల్పిస్తామని వెల్లడి - హాస్పిటల్ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష - ఆసుపత్రిలో అపరిశుభ్రతపై కలెక్టర్ అసంతృప్తి**

**పారిశుధ్య కాంట్రాక్టు ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం**





**నిజామాబాదు జులై 17 (మీడియా టుడే ప్రతినిధి):**
బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ తదితర విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను, శిథిలావస్థకు చేరిన ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలన జరిపారు. ఆసుపత్రి ఆవరణ, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య కాంట్రాక్టు ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. పరిస్థితిలో మార్పు రాకపోతే కాంట్రాక్టు రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డితో కలిసి బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి రికార్డులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు స్టేట్ మెంట్లను నిశితంగా పరిశీలించారు.ఆసుపత్రిలో నెలకొని ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. బాన్సువాడ తో పాటు సరిహద్దు ప్రాంతాల నుండి గర్భిణీలు ఈ ఆసుపత్రిని సందర్శిస్తున్నారని, ప్రతి నెల సగటున 200 వరకు కాన్పులు జరుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో బర్త్ వెయిటింగ్ రూం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మెడికో లీగల్ కేసులు కూడా ఎక్కువగానే వస్తున్నందున, భద్రతాపరమైన అంశాల రీత్యా బోధన్ ఆసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా పోలీసు శాఖకు ప్రతిపాదిస్తామని తెలిపారు. వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మౌలిక సదుపాయాలను, వైద్యులను, సిబ్బందిని సమకూరుస్తామని, అయినా కూడా వైద్య సేవలలో లోపాలు ఉంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. స్థానిక ఆర్డీఓ నేతృత్వంలో ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించి, ఆసుపత్రి నిర్వహణ తీరుతెన్నులపై తనకు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, స్థానిక వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన



**రాయికల్-మీడియా టుడే-జూలై 17:**
రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో శుక్రవారం రైతులకు ఆపత్కాల పంటల ప్రణాళికపై అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా వరికి ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జలు, రాగి వేసుకోవచ్చని, కూరగాయల పంటలైన ఉల్లి, బీర, కాకరసాగులో పాటించవలసిన మెలకువల గురించి..పంట సాగులో వాడవాల్సిన ఎరువుల గురించి, పురుగుల తెగుళ్ల సమస్యల గురించి వాటి నివారణ పద్ధతుల గురించి వివరించారు. రైతు రాంరెడ్డి మొక్కజొన్న, టమాటో పంట పొలాలను సందర్శించి పురుగుల నివారణ గురించి, యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్రవేత్తలు రవి, రాజేష్, కే.స్వాతి, రామక్రిష్ణ, వై. స్వాతి, అగ్రి హబ్ రూరల్ కోఆర్డినేటర్ దివ్యశ్రీ, సర్పంచ్ స్వామి, పిఎసిఎస్ చైర్మన్ రాజారెడ్డి, రైతులు రాజు లక్ష్మినారాయణ, తిరుపతి, గంగారెడ్డి, శేఖర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మీ పండగ

రాయికల్-మీడియా టుడే-జూలై 17:
రాయికల్ మండలం ఇటిక్యాలలో గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మి పండుగ ఘనంగా నిర్వహించారు. కుల సంఘ పెద్ద మనుషులు డప్పు చప్పుళ్లతో, మహిళలు మంగళ హారతులతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారికి ఓడి బియ్యం, పసుపు, కుంకుమ, కుడుకలు గాజులు, పూలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు ఓరగంటి శేఖర్, కోశాధికారి నాగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, వార్డుసభ్యులు నరేష్, ధనంజయ్, దాయతి సుదర్శన్, విష్ణు బృందం, ఆలయ నిర్వాహకులు చందనగిరి నరేందర్, రమేష్, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నీట్ 2026 లో ర్యాంకు సాధించిన మలియా తైనియత్

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**



గురువారం రోజు ప్రకటించిన నీటి 2026 పరీక్ష ఫలితాలలో మలియా తైనియత్ 511 మార్కులు సాధించి తన ప్రతిభను చాటింది. రెండు సంవత్సరాలు ఇంటర్మీడియట్ విద్యను స్థానిక రిషికళాశాలలో కొనసాగించి, మొదటి ప్రయత్నంలో నీట్ లో మంచి ర్యాంకు సాధించలేకపోయినా, నిరాశ చెందకుండా తాను చదివిన రిషి కళాశాలలో మరొక సారీ లాంగ్ టర్మ్ కోచింగ్ పొంది పట్టుదలతో చదివి, డాక్టర్ కావాలని లక్ష్యంతో, నీట్ 2026 లో మంచి మార్కులు తో పాటు ర్యాంకు సాధించి యాజమాన్య ప్రశంసలే కాకుండా కుటుంబ సభ్యుల మెప్పు పొందింది. ఇలాంటి నీట్ అత్యుత్తమ మార్కులు సాధించిన సందర్భంగా కుటుంబ సభ్యుల ఆనందానికి అంతులేదు. భవిష్యత్తులో డాక్టర్ గా స్థిరపడి సమాజ సేవ చేయడం తన లక్ష్యమని తెలిపింది.

# భూముల సర్వే ద్వారా భూ వివాదాలకు చెక్: కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే)**
**జూలై 17, 2026**



భూముల సర్వే, రీ సర్వే నిర్వహణ ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న భూముల సర్వే, రీ సర్వే ప్రక్రియపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ మ్యాపులు లేని గ్రామాలకు మ్యాపులు తయారు చేయడానికి, భూముల హద్దులు శాస్త్రీయంగా గుర్తించడానికి అధునాతన పరికరాల ద్వారా సర్వే, రీ సర్వే ప్రక్రియను చేపట్టడానికి ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు బాధ్యతగా పనిచేసి సమయానికి ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో భూముల సమస్యలు, వివాదాల పరిష్కారానికి ఈ సర్వే ప్రక్రియ కీలకమని వివరించారు. ఒక గుంట భూమి మొదలుకొని, ఎకరాల భూముల సర్వేను పకడ్బందీగా, పారదర్శకంగా సర్వే చేపట్టాలని తెలిపారు. ఇప్పటివరకు పూర్తిచేసిన సర్వే, రీ సర్వే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను వేగవంతంగా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులకు, సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయేమో అని తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎడి ల్యాండ్ సర్వే రికార్డ్ నరసింహ మూర్తి, సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ సస్పెన్షన్,

## కల్వకుర్తి ఎంఈవో శంకర్ నాయక్‌కు షోకాజ్ నోటీసు

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఉత్తర్వులు జారీ,

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 17**
కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ విధులకు గైర్హాజరైన విషయం తీవ్రంగా పరిగణించారు. ఈ నేపథ్యంలో గాంధీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్‌ను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్ తెలిపారు.అదేవిధంగా పాఠశాలల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించినందుకు కల్వకుర్తి మండల విద్యాధికారి ఎంఈవో శంకర్ నాయక్‌కు షోకాజ్ నోటీసు జారీ చేస్తూ వివరణ కోరినట్లు డీఈవో వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం, విధులకు క్రమం తప్పకుండా హాజరుకావడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసినట్లు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిపారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, పాఠశాలల్లో తనిఖీలు మరింత విస్తృతంగా కొనసాగనున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయని ప్రభుత్వం

**బలి అవుతున్న విద్యార్థుల భవిష్యత్ - ప్రభుత్వ బకాయిల పేరుతో టీ.సీ. నిరాకరణ..?**

**ఇంటర్మీడియట్ విద్యాధికారిని ఆశ్రయించిన విద్యార్థిని**



**కొత్తగూడెం, జూలై 17 వినోద్ మీడియా టుడే**
ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయక పోవడంతో దాని ప్రభావం నేరుగా విద్యార్థుల భవిష్యత్తుపై పడుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ బకాయిలను సాకుగా చూపుతూ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీ.సీ.) ఇవ్వడం లేదని ఆరోపిస్తూ కొత్తగూడెంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలపై విద్యార్థిని జంపాల తేజస్విని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ప్రకారం 2024--26 విద్యా సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తేజస్విని, ఉన్నత విద్యలో చేరేందుకు అవసరమైన టీ.సీ. కోసం పలుమార్లు కళాశాలను సంప్రదించినా, ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇంకా చెల్లించలేదనే కారణంతో టీ.సీ. ఇవ్వబోమని చెప్పినట్లు ఆరోపించింది.ఒకవైపు పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేస్తుంటే, మరోవైపు నిధుల విడుదలలో జాప్యం కారణంగా విద్యార్థులు కళాశాలల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రవేశాల గడువులు సమీపిస్తున్న వేళ విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోందని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల భారం విద్యార్థులపై పడటం ఎంతవరకు సమంజసం? విద్యను హక్కుగా చెప్పే ప్రభుత్వం, అదే విద్యకు అవసరమైన ధ్రువపత్రాలు విద్యార్థులకు అందకుండా పరిస్థితులు ఎందుకు కల్పిస్తోంది? ఈ వ్యవహారంపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎలాంటి చర్యలు తీసుకుంటారు? కళాశాల యాజమాన్యం ఎలాంటి వివరణ ఇస్తుంది ? ప్రభుత్వం పెండింగ్ నిధులపై ఎప్పుడు స్పందిస్తుంది? అన్నది ఇప్పుడు చర్చ నీయంగా మారింది

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103